సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ వారపత్రిక

RNI No. APTEL 2015/ 66622

# రాజధాని వార్తలు

www.rajadhanivartalu.com  facebook.com/rajadhaniv

అమరావతి సోమవారం 15 - ఆదివారం 21 ఆగస్టు, 2016 సంపుటి : 1 సంచిక 47 | ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు పత్రిక | Whatsapp No: 9440662699 | పేజీలు 8 వెల : రూ. 5.00

వివరాలు 2లో...



కొండను ఢీ కొట్టిన ధీశాలి మృణాలిని

వివరాలు 3లో...




గెలిచినా.. ఓడినా .. చరిత్రే

వివరాలు 4లో...



ఆహారాన్ని వండితే ఏమౌతుంది?

వివరాలు 7లో...



తెలుగు భాషకు ప్రాచీన హోదా : మద్రాస్ హైకోర్టు

వివరాలు 8లో...



మానవత్వాన్ని మంటగలుపుతున్న గోరక్షక దళాలు

# విజయవాడ జిగేల్

ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం




తెలుగు తల్లి విగ్రహం వద్దనున్న పూర్ణకుంభం

ఇంద్రకీలాద్రిపై విద్యుద్ దీపాలంకరణలో కనకదుర్గ ఆలయం, హరివిల్లు రంగులతో మనోహరంగా కలిపిస్తున్న ప్రకాశం బ్యారేజీ

రంగుల దీపాలతో బందరు రోడ్డు సోయగం

**రాజధాని ప్రతినిధి, విజయవాడ :**

కృష్ణా పుష్కరాలకోసం విజయవాడ నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. అందులో భాగంగా పట్టణంలోని ప్రధాన కూడళ్లను, కార్యాలయాలను విద్యుత్ దీపాలంకరణ చేశారు. బ్యారేజీకి ఏర్పాటు చేసిన రంగురంగుల ఫ్లడ్‌లైట్లు ప్రకాశం బ్యారేజీకి కొత్త అందం తెచ్చింది. గురువారం రాత్రి విజయవాడ సమీపంలోని కృష్ణా, గోదావరి సంగమ ప్రాంతంలో హారతుల అనంతరం బాణాసంచా వెలుగులు సింగపూర్‌ను గుర్తుతెచ్చేలా భారీగా ఏర్పాటు చేశారు. రైల్వేస్టేషన్, బస్టాండ్‌లో వెలుగుతోరణాలు ప్రయాణీకులకు ఆనందం కలిగిస్తున్నాయి. స్వరాజ్ మైదానంలో ఏర్పాటు చేసిన తిరుమల తిరుపతి దేవస్థానం భక్తులను అలరిస్తోంది. ఈ నెల 8 నుంచి పూజాకార్యక్రమాలు ప్రారంభమైనప్పటి నుంచి వందల సంఖ్యలో స్వామివారి దర్శనం చేసుకుంటుండగా, పుష్కర భక్తులతో ఇప్పుడు ఆ ప్రాంతమంతా నిండిపోయింది. బందరు రోడ్డులోని బెంజ్‌సర్కిల్, మున్సిపల్‌స్టేడియం, ఇండోర్ స్టేడియంలతో పాటు రోడ్డురవాణాశాఖ కార్యాలయానికి కూడా వెలుగుల తోరణాలు వేలాడుతున్నాయి. బందరు రోడ్డులోని సబ్‌కలెక్టర్ ఆఫీసు, ఆర్‌అండ్‌బీ గెస్ట్ హౌస్‌లకు మెరుగులు దిద్దారు. బస్టాండు, కృష్ణవేణి,కనకదుర్గ, సీతానగరం ఘాట్లకు విద్యుద్ అలంకరణ చేశారు. కనకదుర్గమ్మ వారధి పొడవునా రంగురంగుల దీపాలంకరణలు చేయడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. అమ్మవారి గుడి దేదీప్యమానంగా వెలుగులు విరజిమ్ముతోంది. ప్రకాశంబ్యారేజీ, తెలుగు తల్లి విగ్రహాలు, గుడివద్ద జనాలు సెల్ఫీలు తీసుకోవడంలో పోటీలు పడుతున్నారు. రాష్ట్రం విడిపోయిన తర్వాత కరెంటు మిగులు ఉండటంతో విద్యుత్ అంతరాయం లేకుండా దీపాలంకరణ చేపట్టారు. దీంతో నగరవాసులు సంబర పడుతున్నారు.

**ట్రాఫిక్ దిగ్బంధంలో విజయవాడ**

కృష్ణాపుష్కరాలతో నగరవాసులకు ట్రాఫిక్ కష్టాలు మొదలయ్యాయి. కాలుతీసి కాలు వేయడానికి వీలులేనంతగా ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.ద్వి,నాలుగుచక్రాల వాహనదారులు మొదటి రోజు ఇబ్బందులు పడ్డారు. దీన్ని గమనించిన ప్రభుత్వం రెండోరోజు ట్రాఫిక్ ఆంక్షలు సడలించారు. మొదటి రోజు ఘాట్లవద్ద రద్దీలేదు. సెలవు రోజుల్లో భక్తుల తాకిడి ఎక్కువవుతుందని అధికారులు భావిస్తున్నారు. పోలీసు ఆంక్షల నేపథ్యంలో సీతానగరం ఘాట్లకు భక్తులు చేరుకోలేకపోయారు. బ్యారేజీ దిగువ ఘాట్లలో తగినంత నీరు రాక యాత్రీకులు ఇబ్బంది పడ్డారు.

## జనవిజ్ఞాన వేదిక హెచ్చరికలు

భూగోళంపై మూడొంతులు నీరు ఉంటుందనీ, దానిలో పశుపక్ష్యాదులకు, తాగునీటికి ,పంటలకు నదీజలాలే ముఖ్యమైనవనీ జనవిజ్ఞాన నగరకమిటీ సభ్యులు తెలిపారు. మానవ వికాసం నదీజలలపైనే ఆధారపడి , నాగరికత విలసిల్లిందన్నారు. అంతకుముందు జనాభా తక్కువ ఉండటంతో నీటిప్రవాహ వేగానికి అపరిశుభ్రత పోయేదని, అయితేఇప్పుడు ఇమ్మడిముబ్బడిగా జనాభా పెరిగి పోవడం, నగరంలోని సరైన డ్రైనేజ్ వ్యవస్థ లేకపోవడంతో కృష్ణా జలాలు పూర్తిగా కాలుష్యమయ్యాయన్నారు. అంతేకాకుండా అనేక పరిశ్రమల వ్యర్థాలతో కలసిన గోదావరి నీటిని పట్టిసీమద్వారా ఇక్కడికి తెప్పించడంతో ఈ -కోలై అభివృద్ధి చెందిందన్నారు. ఈ నీటితో ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతినడమే కాకుండా చిన్నపిల్లలు తీవ్ర వ్యాదులకు గురవుతారని జనవిజ్ఞాన సమితి డాక్టర్లు హెచ్చరిస్తున్నారు. బావుల్లోనూ, బోరు పంపుల్లోనూ, మున్సిపాలిటీ శుభ్రపరచిన ట్యాంకులోనూ ఉన్నది కృష్ణమ్మ జలాలేనని ఎవరి ఇళ్ల దగ్గర వాళ్లు పుష్కర స్నానాలు ఆచరించవచ్చన్నారు. ప్రజలందరూ గుంపులుగా ఒకే చోట స్నానం చేసి రోగాలు చేసుకోవద్దని జనవిజ్ఞాన వేదిక ప్రజలను హెచ్చరిస్తోంది.

## మంత్రి మాణిక్యాలరావు ఎక్కడ ?



**రాజధాని వార్తలు డెస్క్ :** మూడు జిల్లాల్లో పుష్కర సంభరాలు జరుగుతున్నా సింహభాగం మాత్రం విజయవాడదే... ఈ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని కనీవినీ రీతిలో జరపాలని చంద్రబాబు నాయుడు గత రెండు నెలల నుంచి అహరహం కష్టపడుతూ, అధికారులకు ఆదేశాలు జారీ చేస్తు, పనులను పర్యవేక్షిస్తున్నారు. తెలుగుదేశం నాయకులు, మంత్రుల ఫ్లెక్సీలు నగరం మొత్తం కనిపిస్తున్నాయి. అయితే ఎక్కడా రాష్ట్ర దేవాదాయ శాఖా మంత్రి పైడికొండల మాణిక్యాల రావు పేరు మాత్రం లేదు... ఇంతవరకు చంద్రబాబు నాయుడు జరిపిన సమీక్షా సమావేశాల్లో, బ్యానర్లలో ఎక్కడా మంత్రి పేరు ప్రస్తావించకపోవడం గమనార్హం. మాణిక్యాలరావు తాడేపల్లి గూడెం నుంచి బీజేపీ అభ్యర్థిగా గెలిచి, మిత్రపార్టీ సభ్యుడుగా మంత్రి పదవిని పొందారు. అయితే ఆయన పేరుకు మంత్రేకాని ఎక్కడా ఆయన పేరు ప్రస్తావనే ఉండదు. కృష్ణాపుష్కరాల్లోనే కాదు, గోదావరి పుష్కరాల్లోనూ అదే పరిస్థితి... అప్పట్లో ఆయన మనస్తాపానికి గురయ్యారన్న వార్తలు కూడా వచ్చాయి. అయితే కృష్ణా పుష్కరాల్లో మాత్రం ఆయన కూడా అంత ఆసక్తి చూపినట్లు అనిపించడం లేదు. ఎందుకంటే ఇప్పటికే సదావర్తి భూములు కుంభకోణంలో ప్రభుత్వం ఇరుక్కుపోవడంతో మాణిక్యాలరావు దూరంగా ఉండటమే మంచిదనుకుంటున్నారని సన్నిహితుల భోగట్టా... బీజేపీ నుంచి మరో మంత్రి కామినేని శ్రీనివాసరావు మంత్రిగా ఎన్నికై పలు ప్రభుత్వ కార్యక్రమాల్లో కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. కామినేనికి తెలుగుదేశం పార్టీ నేతల వర్గానికి చెందిన వారు కావడంతో ఆయను ముందుకు దూసుకుపోతున్నారని, మంత్రి మాణిక్యాలరావుకు ఆ పరిస్థితి లేదని ఆయన వర్గీయులు భావిస్తున్నారు.

## ఈవారం రాజధాని

- ప్రత్యేకహోదా కోసం ఏపీడబ్ల్యూజే ఆధ్వర్యంలో సంతకాల సేకరణ
- పోలవరం ప్రాజెక్ట్ నిదులను అనుబంధ బడ్జెట్‌లో చేర్చండి: సుబ్బరామిరెడ్డి
- విద్యుత్ లైన్ల కారిడార్‌కు డబ్బులు ఇవ్వాల్సిందే: కేంద్ర కమిటీ సిఫార్స్
- క్విట్ ఇండియా ఉద్యమం జరిగి 75 ఏళ్ళ పూర్తి అయిన సందర్భంగా తిరంగా యాత్ర
- ఉద్ధండంరాయుని పాలెంలో అమరావతి త్రీడీ సిటీ గ్యాలరీ
- ఉండవల్లి నివాసంలో పిండ ప్రదానం చేసిన సీఎం దంపతులు
- బుల్లెట్ రైలు టికెట్ ధర ఏసీ ఛార్జి కన్నా 1.5 రెట్లు అధికం: రైల్వే సహాయ మంత్రి రాజేష్ గోహైన్
- హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై వినియోగంలోకి వచ్చిన 'రోడ్‌ఎయిడ్' యాప్
- రూ.50 వేల కోట్ల పెట్టుబడితో నదీముఖ ప్రాంతాల అభివృద్ధి: గడ్కరీ
- పండగలతో రాజకీయాలు చేస్తున్నారు : సీపీఐ నారాయణ

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలతో
అఫ్రఫ్ మెటర్నిటీ, ఇ.ఎన్.టి. & మల్టీ స్పెషాలిటీ హాస్పటల్
మొహిద్దీన్ ఎస్టేట్, సెయింట్ జోన్స్ పబ్లిక్ స్కూల్ ప్రక్కన, అధికార్ హోటల్ దగ్గర, విజయవాడ - 520010



లాపరోస్కోపిక్ ఆపరేషన్లు చేయబడును.
సంతానం లేనివారికి ఆధునిక పద్ధతులలో చికిత్స కలదు.
Ph: 0866 - 2475087
స్కానింగ్ సౌకర్యం కలదు.
చెవి, ముక్కు, గొంతు ఆపరేషన్లు చేయబడును.
డా॥ ఎం.ఎ.రహమాన్
(M.S. ENT)
Regd. No. 15645
చెవి, ముక్కు గొంతు వ్యాధుల నిపుణుల
డా॥ అఫ్రఫిన్ సయ్యద్
M.D. (OB&GY)
Gynacologist & Obstetrecian
Infertilify Specialist, Regd. No. 15977
ప్రసూతి & సంతాన సాఫల్య వైద్య నిపుణులు






# రాజధాని వార్తలు కలం

## అక్షర దాస్యం

అజ్ఞాన తిమిరాన్ని పారద్రోలి విజ్ఞాన వెలుగురేఖల్ని ప్రసరింప చేసే అక్షరం దాస్యంలోకి వెళ్లిపోయింది. కోట్ల మెదళ్లకు పదునుపెట్టి, సమ సమాజం కోసం పరిశ్రమించి, మానవత్వపు బాటలు పరిచే 'అక్షరం' లక్ష్మీపుత్రుల గుప్పట్లో బందీ అయ్యింది. సమానత్వం, సౌభ్రాతృత్వం, స్వేచ్ఛను ప్రకటించే అక్షరాన్ని గూట్లో పెట్టి బందించారు. ఇప్పుడు ఏ గూటి చిలక ఆ గూటి మాటలే చెబుతోంది. ప్రజలకు దిక్సూచీగా నిలిచి ప్రజాస్వామ్యానికి నాలుగో స్థంభంగా నిలవవలసిన పత్రికల్లోని అక్షరాలన్నీ కార్పొరేట్ చట్రంలో ఇరుక్కుపోయాయి. స్వాతంత్ర్యానికి ముందు పత్రికలంటేనే దేశ దాస్యాన్ని విముక్తి చేసేవిగా ఉండేవి, తెల్లదొరల దాష్టికాలను ఎండగట్టి, ప్రజల్ని జాతీయ వాదులుగా చేసి, సాంఘిక దురాచారాలపై ఎక్కుపెట్టిన బాణంలా సాగేవి. అప్పుడు పత్రికలంటే ప్రజావాణి, ప్రజలకోసం వారి అభ్యున్నతికోసం, విలువల కోసం సంపాదకులు అహరహం శ్రమించేవారు.

ఇప్పుడు అక్షరాలతో వ్యాపారాలు చేస్తున్నారు. జర్నలిజం అంటే 'నందిని పందిచేయడం' 'పందిని నంది చేయడం అయిపోయింది.. రాత్రికి రాత్రే సమీకరణాలు మారిపోతాయి. ఇదో రంగుల ప్రపంచం డబ్బున్నవాడిని మొదటి పేజీల్లో వేస్తారు.... రాజకీయ నాయకుల అడుగులకు మడుగులొత్తుతారు. అంతా మాయ.... ఇక్కడ ఒక్కటే సమాజం ...రాజకీయాలు, సెలబ్రటీస్, సినిప్రపంచం వీటిమీదే దృష్టంతా ...వారి చుట్టూనే అక్షరం పరిభ్రమిస్తూ ఉంటుంది. ఆకలిచావులు, రైతు, కార్మిక, ఉద్యోగ,విద్యా, మహిళా సమస్యలకు ఎక్కడా చోటులేదు... టీఆర్పీ రేటింగ్‌లకే ప్రాధాన్యత, వెకిలిపాటలు, ద్వంద్వార్థపు డైలాగులతో జబర్‌దస్తులు, యువతను పెడదోవ పట్టించే పాటలు, డ్యాన్సులతో ఎలక్ట్రానిక్ మీడియా, దానికి మేమేం తక్కువ తినలేదంటూ ప్రింట్‌మీడియా వీకెండ్ పార్టీలు, ఫొటోలు, అన్నీ స్వలాభం కోసమే పనిచేసుకుంటున్నాయి. ఎవరి వార్తాలు వారివే , వార్తల కంటే వ్యాఖ్యానాలు ఎక్కువ ... అవునని ఒక పత్రిక, కాదంటూ మరో పత్రిక ప్రజల్ని అయోమయం చేస్తున్నాయి. వారి సిద్ధాంతాలను ప్రజలపై రుద్దేవారే కాని,ప్రజల మనోభావాలను పట్టించుకునే పత్రికలే కరువయ్యాయి. అవసరమైన వారిని అందలానికి ఎత్తడం, కాదంటే పాతాళానికి పడవేయడం ఇప్పటి పత్రికలకు చాలా సులభమైన పని...ఆకాశంలో సగం ఉన్న మహిళలను, రేపటి భవితకు ఆధారమైన విద్యార్థుల సమస్యలను, ప్రజలకు పిడికెడు మెతుకులు పెట్టే రైతును పట్టించుకున్న పాపానలేవు నేటి పత్రికలు...వార్త వేస్తే ఎంత ? వార్త వేయకపోతే ఎంతంటూ విలేకరులు...ఏ పరిశ్రమకు ఎంత పర్సెంటి అంటూ పత్రికాధిపతులు... వీరి మధ్యలో ప్రజలే సమిధులు... ఎప్పుడైనా ఎవరైనా ఎక్కడైనా ఒక మంచి పత్రిక ప్రారంభించినా తుంచేసే తుచ్ఛులు సాటి పత్రికా యజమానులు...ఇదీ నేటి ప్రపంచం...అప్పడాల నుంచి ఆసియాలో అతిపెద్ద స్టుడియోలవరకు, పరిశ్రమల నుంచి మంత్రుల వరకు, అన్నీ నేటి పత్రికలవే... వారు వండి వార్చిన వార్తలే మనం చదివేవి...

విలేకరి వార్తల పేరిట వాస్తవాలను రాయకూడదు... పత్రికాధిపతుల సూచనల మేరకే అవి ప్రచురించాలి... అంటే వారి మెదళ్లను తొలచి గరాటపెట్టి వారి భావాలను అందులో పోస్తారు...వాటి ప్రకారమే నడుచుకోవాలి...లేదంటేపనిపోతుంది...భార్యాపిల్లలు పస్తు పడుకోవల్సి వస్తుంది....

పురాణాల ప్రకారం జర్నలిజానికి ఆది పురుషుడు నారద మహర్షి...ముల్లోకాలు తిరుగుతూ ఉండేవాడు... ఎవరు దేని గురించి అడిగినా విడమర్చి చెబుతుండేవారు... పనిలో పని ఒకోసారి ఆయన వార్తలతో వ్యవహారాలు చెడి వైరాలుగా మారేవి... అందుకే కలహ భోజనుడిగా ముల్లోక వాసులు పిలుచుకునేవారు. అదే పాత్ర ప్రస్తుత విలేకర్లు పాటించినా... అన్నీ దాపరికాలే ... కుతంత్రాలే...ఏ వార్త ఏవరి చేతుల్లో పడి ఎలా అయిపోతుందో ఎవరికి తెలీదు...

ఈ పరిస్థితి మారాలి... నిజాన్ని నిర్భయంగా రాసే పత్రికలు పుట్టాలి... ప్రజల్ని చైతన్యవంతులుగా చేసే కరదీపికలుగా ఎదగాలి.

# కొండను ఢీ కొట్టిన ధీశాలి మృణాలిని



| డా॥ కిమిడి మృణాలిని | |
|---|---|
| మెజారిటీ | : 27,039 |
| నియోజకవర్గం | : చీపురపల్లి |
| జిల్లా | : విజయనగరం |
| పుట్టినతేది | : 1953 మార్చి 5 |
| జన్మస్థలం | : రేగిడి, శ్రీకాకుళం జిల్లా |
| విద్యార్హత | : యం.బి.బి. యస్. |
| తల్లి దండ్రులు | : లక్ష్మీ కాంతమ్మ, సుగుణాకరరావు |
| భర్త | : గణపతిరావు |
| సంతానం: మాళవిక, నాగార్జున | |

చీపురపల్లి నియోజకవర్గానికి 2014లో జరిగిన ఎన్నికలు బలవంతుల మధ్య జరిగిన పోటీలుగా అభివర్ణించవచ్చు. విజయం సాధించిన తెలుగుదేశం అభ్యర్థిని మాత్రమే కాదు, ఓటమి పాలైన కాంగ్రెస్ అభ్యర్థి కూడా రాజకీయ రంగంలో కాకలు తీరిన వారే. కొన్ని దశాబ్దాలుగా ప్రజలతో మమేకమై రాజకీయాలు కొనసాగిస్తున్నావారే! ఇద్దరు రాజకీయ కుటుంబ నేపథ్యం ఉంది. తలనెరిసిన, అంచనాల్లో రాటుదేలిన మేధావివర్గం కూడా విజయంపై నోరు విప్పటానికి సంశయించారు, సందేహించారు. చివరకు విజయకేతనం ఎగరేసిన కిమిడి మృణాలిని కూడా ఒకానొకదశలో విజయంపై సందేహం వ్యక్తం చేసినట్లు అనుచరులు చెపుతారు. తెలుగుదేశం అభ్యర్థిని పార్టీ ఆదేశాల మేరకు నామినేషన్‌దాఖలు చేసిందే కాని, విజయంపై పెద్దగా నమ్మకం పెంచుకోలేదు."కొండను ఢీకొంటున్నాం" అనే మాట అనుయాయుల వద్ద ఆమె పదేపదే అనటం పోటీ ఎంతటి ఉత్కంఠభరితంగా ఉంటుందో అనటానికి తాజా తార్కాణం. ఆమె భర్త గణపతిరావుకు ఉణుకూరు నుంచి శాసనసభకు ఎన్నికైన చరిత్ర ఉంది. బావ కళావెంకటరావు 1983 నుంచి ఉణుకూరులో హ్యాట్రిక్ విజయాలు సాధించారు. ఎన్.టి.ఆర్. మంత్రివర్గంలో మంత్రిగా కొనసాగారు.2004లో అదే నియోజకవర్గం నుంచి మళ్లీ ఎన్నికయ్యారు. ఆమె సోదరుడు కెంబూరి రామ్మోహనరావు చీపురపల్లి నుంచి శాసనసభకు ఎన్నిక కావటమేకాక, 1989లో బొబ్బిలి నియోజకవర్గం నుంచి విజయం సాధించి పార్లమెంటు సభ్యులుగా కొనసాగారు. ఆమె కుటుంబ రాజకీయ నేపథ్యంకు తోడు, మృణాలిని కూడా స్వయంగా రాజకీయంగా ఎదిగి,రాణించిన నాయకురాలు. యన్.టి.ఆర్. ఆశీస్సులతో రాజకీయరంగంలో కాలు మోపారు. సాధారణ కార్యకర్తగా పార్టీలో ప్రవేశించి, మంత్రిస్థాయికి ఎదిగారు. 1985లో తెలుగుదేశం సభ్యత్వం తీసుకొన్న ఆమె 1987 శ్రీకాకుళం జిల్లా పరిషత్ అధ్యక్షురాలిగా విజయం సాధించారు.జిల్లాపరిషత్ చైర్మన్‌గా వరుస విజయాలు సాధించినవారు, చరిత్రలో మనకు అతి కొద్దిమందే కనిపిస్తారు. అలాంటి అతి కొద్ది మందిలో మృణాలిని ఒకరు.1995లో కూడా శ్రీకాకుళం జిల్లా పరిషత్ అధ్యక్షురాలు మృణాలినే. హ్యాట్రిక్ విజయాలకు రిజర్వేషన్లు అడ్డు తగిలాయి.అందువల్ల 2001లో మళ్ళా జిల్లా పరిషత్ అధ్యక్షులుగా ఎన్నిక కావటానికి అవసరమైన సంఖ్యాబలం ఉండి కూడా గద్దె నెక్కలేకపోయారు.2001 తర్వాత వైద్యవృత్తికే అంకితమై, ప్రజాసేవ చేస్తూ 2014లో మళ్ళీ రాజకీయ తెరపైకి వచ్చారు.భారీ మెజారిటీతో విజయం సాధించి, మంత్రిపదవి అందుకొన్నారు.

ఈమె ప్రధాన ప్రత్యర్థి బొత్స సత్యనారాయణ కాకలు తీరిన కాంగ్రెస్ యోధుడు,చతురుడు. రాజకీయ కుటుంబ నేపథ్యం దండిగాగల వ్యక్తి పైగా చీపురపల్లి నియోజకవర్గం నుంచి 2004,2009లో విజయం సాధించారు. వారి విజయపరంపర అక్కడికే పరిమితం కాదు. నాలుగు మంత్రి వర్గాల్లో మంత్రిగా కొనసాగారు. అంతకు ముందు 1999లో బొబ్బిలి నియోజకవర్గం నుంచి పార్టమెంటు సభ్యునిగా విజయం సాధించారు. వారి భార్య బొత్స ఝాన్సీ కూడా పార్లమెంటు సభ్యులుగా కొనసాగిన చరిత్ర ఉంది. వారి బంధువులు, శాసనసభ్యులుగాను, జిల్లా పరిషత్ అధ్యక్షులుగాను కొనసాగారు.2014 ఎన్నికల నాటికి కాంగ్రెస్ పార్టీలో ఉన్నత హోదాలో ఆయన కొనసాగుతున్నారు.ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహించిన కాంగ్రెస్ యోధుడు. ప్రత్యర్థులిద్దరూ బలమైనవారే కావటం వల్ల జయాపజాయలను అంచనా వేయటం కష్టమైంది. అయినా మృణాలిని 27 వేలకు పైగా మెజారిటీతో విజయం సాధించారు.

**వైద్య వృత్తి నుంచి రాజకీయరంగంలోకి**

మృణాలిని ఆంధ్ర విశ్వ విద్యాలయం నుంచి యం.బి.బి.యస్. పట్టా అందుకొన్నారు. విజయనగరం జిల్లా తెర్లాం మండలం, పెరుమాళ్ల ప్రాథమిక అరోగ్య కేంద్రంలో వైద్యాధికారిగా బాధ్యతలు చేపట్టారు."అరోగ్యమే మహాభాగ్యం" అన్న అర్యోక్తిని అక్షరాలా నమ్మే మనస్తత్వం డా॥ మృణాలినిది. " ఈసురోమని మనుషులుంటే – దేశమే గతి బాగుపడునోయ్" అనే కవి వాక్కులను పదేపదే మననం చేసుకొంటూ రోగులకు సేవ చేయటానికే పూర్తికాలం వెచ్చించేవారు. సమాజంలో సగభాగమైన మహిళలు ఎక్కువగా అనారోగ్యాలపాలు కావటం ఆమెను కలచివేసేవి. అందుకు కారణాలు కూడా ఆమె ఏకరువుపెడతారు.సాధారణ కుటుంబాలలోని స్త్రీలు రాత్రింబవళ్ళు శ్రమించాల్సిందే.వంట వార్పు నుంచి పిల్లల్ని సాకటం, భర్తకు చేదోడు వాదోడుగా మెలగటంతో తరచు అలసటకు గురై అనారోగ్యాల పాలవుతుంటారు.చాలా మందికి పుష్టికరమైన ఆహారం అందక పోవటం కూడా ఆ అలసటకు కారణమే. మహిళలు తరచు అనారోగ్యాల బారిన పడటానికి రక్తహీనత ప్రధాన కారణం. పుష్టికరమైన ఆహారం చాలామందికి అందకపోవటంతో తరచు అనారోగ్యాలకు మహిళలు గురవుతున్నారని డా॥ మృణాలిని ఆవేదన వ్యక్తం చేస్తారు.రోగుల పట్ల ఆమెకున్న మమకారానికి ఈ ఒక్క సంఘటన ఉదాహరణ. ఎన్నికల ముందు చాలా రోజులు ఆమె శ్రమించింది. నియోజక వర్గంలోని గ్రామాలన్నింటిని సందర్శించి, ఓటు వేయమని ఓటర్లను అర్థించింది. రోజుకు రెండు మూడు గంటలు మినహాయించితే, విశ్రమించే అవకాశం ఏర్పడేది కాదు. ఎన్నికలు పూర్తయిన మరసటిరోజే చీపురపల్లిలోని ప్రభుత్వఆస్పత్రిని సందర్శించింది. గర్భిణులను, బాలింతలను పరీక్షించింది. పౌష్ఠికాహారం అవసరం మేర తీసుకోకుంటే రక్తహీనత ఏర్పడి, అనారోగ్యం పాలవుతారని వారికి నచ్చజెప్పింది.సన్మానాలకు, సత్కారాలకు ఆమె ఆమడదూరంగా ఉంటారు." సేవ మినహా మరోకటి వద్దు" అనేది ఆమె నినాదం. శాసనసభకు ఎన్నికైన డా॥ మృణాలిని వద్దకు చీపురపల్లి ప్రజలు వచ్చి "మేడం! మీకు సన్మానం చేస్తాం! సమయం కేటాయించండి" అని వినయంగా అర్థిస్తే డా॥ మృణాలిని సున్నితంగా ఈ ప్రతిపాదనకు త్రోసిపుచ్చారు." మీ అందరికీ సేవ చేయటం కోసం భగవంతుడు నాకు ఈ అవకాశం ఇచ్చాడు.అదిచాలు. నాకు సన్మానాలు, సత్కారాలు అక్కర్లేదు. నా బాధ్యతలు నేను సక్రమంగా నిర్వర్తించటానికి మీరంతా సహకరించండి" అన్నారు వినయంగా ప్రజల పట్ల ఆమెకున్న మక్కువకు ఒక తార్కాణం.


**– దాసరి ఆళ్వారస్వామి, 93938 18199**
**(నవ్యాంధ్ర మంత్రులు సభాపతులు, పుస్తకం నుంచి)**

**చీపురపల్లి నుంచి నలుగురు మంత్రులు**

**1978లో** గెలుపొందిన శ్యామలరావు, భవనం వెంకట్రామ్ మంత్రివర్గంలో గిరిజన సంక్షేమ శాఖమంత్రిగా కొనసాగారు. 1983లో విజయం సాధించిన త్రిపురాన వెంకటరత్నం నాదెండ్ల భాస్కరరావు మంత్రి వర్గంలో 30 రోజులు పురపాలక శాఖమంత్రిగా కొనసాగారు.2004,2009 లో విజయం సాధించిన బొత్స సత్యనారాయణ, డా॥రాజశేఖరరెడ్డి, కె.రోశయ్య, యన్. కిరణ్‌కుమార్ రెడ్డిల మంత్రి వర్గంలో కొనసాగారు. ఇపుడు డా॥మృణాలిని చంద్రబాబు నాయుడు మంత్రి వర్గంలో కొనసాగుతున్నారు. 1955 ద్విసభ్య నియోజక వర్గం నుంచి ఎన్నికైన కొత్తపల్లి పున్నయ్య కుమార్తె కావలి ప్రతిభారతి. ఈమె ఎచ్చెర్ల నియోజకవర్గంలో 1983 నుంచి అయిదుసార్లు వరుస విజయాలు సాధించారు.

యన్.టి.ఆర్.చంద్రబాబునాయుడుల మంత్రి వర్గాలలో ఆమె కొనసాగటమే కాక, 1999లో అసెంబ్లీ స్పీకరు స్థానంలో కూడా రాణించారు.ఆంధ్రప్రదేశ్‌లో మహిళా స్పీకరుగా పనిచేసిన ఘనత ప్రతిభాభారతిది.1978లో స్వతంత్ర్య అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలైన టంకాల అక్కయ్య నాయుడి భార్య సరస్వతమ్మ టి.డి.పి. అభ్యర్థిగా 1989లో చీపురపల్లి నుంచి విజయం సాధించారు.

## రాయపూడి పుష్కర స్నాన చిత్రాలు



ఘాట్‌కు వెళ్లేందుకు ఏర్పాటుచేసిన దారి



పుష్కరస్నానం ఆచరిస్తున్న భక్తులు



ఘాట్‌ను పరిశీలిస్తున్న వీఆర్‌ఏ ఖాదర్, వీఆర్వో శోభారాణి, మైనింగ్ ఏడీ ప్రసాద్, ఎండీవో మోహన్‌రావు, వీరాస్వామి సెక్రటరీ (కుడి నుంచి ఎడమకు)

# వెంకయ్యనాయుడు దిష్టిబొమ్మ దహనం

**ముదునూరి వెంకట సత్యనారాయణరాజు**

**ఏలూరు, రాజధాని వార్తలు ప్రతినిధి :** షెడ్యూల్డు కులాల వర్గీకరణకు మద్దతు పలుకుతున్న కేంద్ర మంత్రి ఎం. వెంకయ్యనాయుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి దిగ్విజయ్‌సింగ్ దిష్టిబొమ్మలను శుక్రవారం ఏలూరులోని పాతబస్టాండ్ సెంటర్‌లో గల డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద రాష్ట్ర మాల మహానాడు నాయకులు దగ్ధం చేశారు. జిల్లా నలుమూలల నుండి మాల మహానాడు నాయకులు, కార్యకర్తలు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు దాసరి రమేష్‌బాబు మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో ఎస్సీల అసైన్డ్ భూములను ఆక్రమించి దళితుల ఆర్థిక మూలాలను దెబ్బ కొట్టిన వెంకయ్యనాయుడు ఎస్సీ వర్గీకరణకు మద్దతు ఇస్తున్నారని, దీనిని రాష్ట్రంలో మాల మహానాడు నేతలంతా ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మద్దతిస్తున్న నాయకుల దిష్టిబొమ్మలను దగ్ధం చేయాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మరో పోరాటానికి మాల సోదరులు సిద్ధం కావాలని దాసరి రమేష్‌బాబు కోరారు. మాల మహానాడు జాతీయ కమిటీ అధ్యక్షులు చీకటిమిల్లి మంగరాజు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణను కొట్టివేసిందని, అయినా కేంద్ర మంత్రులు వత్తాసు పలకడం, దానికి కాంగ్రెస్, ఇతర పార్టీల నాయకులు మద్దతు ఇవ్వడం సహించరాని చర్య అన్నారు. 2004లో మాలల సత్తా చూపించి తెలుగుదేశం పార్టీని ఓడించామని, మద్దతిస్తే బి.జె.పి., ఇతర పార్టీలకు కూడా అదే తరహా గుణపాఠం నేర్పుతామన్నారు. మాల మహానాడు జిల్లా అధ్యక్షులు మేరుగు సత్యనారాయణ మాట్లాడుతూ తెలుగుదేశం, బిజెపి, కాంగ్రెస్, వైఎస్సార్ కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం పార్టీలన్నీ కలసి దళితులను విడగొట్టడానికి చేస్తున్న చర్యలను మాలలు తిప్పి కొట్టాలని, వారిని గ్రామాల్లో తిరుగనివ్వకుండా మాలలందరూ కలసి కట్టుగా పోరాటాలు చేయాలన్నారు. నగర అధ్యక్షులు పులవర్తి కొండబాబు మాట్లాడుతూ ప్రతీ మాల కుటుంబం పోరాటానికి సిద్ధం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఇఎన్‌డివి ప్రసాదరావు, చింతా మహాలక్ష్ముడు, మేరుగు నాని బాబు, ఉర్ల విద్యాసాగర్, పుల్లా ఆదాం, దాసరి యేసురత్నం, కొల్లి బాబ్జీ, ఏలూరు శ్రీను, కుక్కల చిట్టిబాబు, చింతా రెడ్డి, బాజీ, బొల్లే సీతారామయ్య, బొంతా పోలయ్య, దాకారపు బాబూరావు, పులవర్తి డేవిడ్, చాట్రగడ్డ తిమోతి, చాట్రగడ్డ సుధీర్, కోడిరెక్క విజయ్, సిద్ధాబత్తిన ఉపేంద్ర, కోర శ్రీను, తదితరులు పాల్గొన్నారు.






# పేద ముస్లింలు ఆర్థికంగా అబివృద్ధి చెందాలి

**కె.వి.రమణారావు, రాజధాని వార్తల ప్రతినిధి, జంగారెడ్డిగూడెం :** పేద ముస్లింలు ఆర్థికంగా అబివృద్ధి చెందాలని పలువురు నాయకులు ఆకాంక్షించారు. జంగారెడ్డిగూడెం పట్టణంలోని బిలాల్ మసీదు వద్ద బుధవారం ఇండియన్ ముస్లిం రిలీఫ్ అండ్ ఛార్టీస్ (ఐఎంఆర్‌సీ) సహకారంతో సహాయత ట్రస్టు పేద ముస్లింలు 350 కుటుంబాలకు సుమారు రూ.2 వేలు విలువగల బియ్యం, కందిపప్పు, మంచినూనె, చింతపండు తదితర నిత్యావసర వస్తువుల పంపిణీ జరిగింది. బిలాల్ మసీదు కమిటీ అధ్యక్షులు షేక్ అక్బర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. జడ్పీ వైస్‌చైర్మన్ చింతల వెంకటరమణ, మసీదు కమిటీ మాజీ అధ్యక్షులు షేక్ బాజీ (టిప్‌టాప్), సహాయత ట్రస్టు సభ్యులు సయ్యద్ ముజాహిద్, బిలాల్ మసీదు కమిటీ సభ్యులు పండుఖాన్, సలీమ్, ఖాద్రి, బాజాని, అఫీజ్, వల్లీబాబు, ఫర్వేజ్, ఐఎంఆర్‌సీ నిర్వాహకులు, ఎండీ ఉమర్‌ఆలీ మాష్టారు తదితరులు పాల్గన్నారు. జడ్పీ వైస్‌చైర్మన్ చింతల వెంకటరమణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ముస్లింల అభ్యున్నతికి చేస్తున్న కృషిని వివరించారు. మసీదు కమిటీ అధ్యక్షులు షేక్ అక్బర్ మాట్లాడుతూ పేద ముస్లింల కోసం బిలాల్ మసీదు కమిటీ ఆధ్వర్యంలో చేస్తున్న సహాయక కార్యక్రమాలు వివరించారు. దొరమామిడి, వేగవరం, కొయ్యలగూడెం, కన్నాపురం, తాడువాయి, బుట్టాయగూడెం తదితర ప్రాంతాల నుంచి వచ్చిన 350 మందికి పేద ముస్లింలకు నిత్యావసర వస్తువులను పంపిణీ చేశామని తెలిపారు. సుమారు రూ.6 లక్షలు విలువగల నిత్యావసర వస్తువులను ఈ రోజు అందజేయడం జరిగిందని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని అక్బర్ కోరారు.



జంగారెడ్డిగూడెంలో పేద ముస్లింలకు నిత్యావసర వస్తువులు పంపిణీ

# ఇకపై కేంద్ర విశ్రాంత ఉద్యోగుల కనీస పింఛన్ రూ.9000

**న్యూఢిల్లీ :** కేంద్రప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులకు కనీస పింఛన్ ఇకపై రూ.9000 ఉంటుంది. ప్రస్తుతం రూ.3,500 గా ఉన్న పెన్షన్ ఏడవ వేతన సంఘం సిఫార్సుల మేరకు 157.14 శాతం పెరిగిందని సిబ్బంది వ్యవహారాల శాఖ తెలిపింది. ఇప్పటివరకు రూ.10 లక్షల ఉండే గ్రాడ్యుటీ రూ.20 లక్షలకు పెరుగనుంది. ఉద్యోగి మూలవేతనంలో గ్రాడ్యుటీ 25 శాతానికి పెరగ్గా, కరవు బత్తెం 50 శాతానికి పెరిగిందన్నారు. దేశంలో 58 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ పింఛనుదార్లు ఉన్నారనీ, ఏడవ వేతనసంఘం సిఫార్సుల మేరకు కేంద్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు కనిష్ట పింఛన్ రూ.9000 నుంచి గరిష్ఠంగా 1,25000 వరకు ఉంటుందని ప్రభుత్వం తెలిపింది. 2017 జనవరి 1 నుంచి కేంద్ర ఉద్యోగాల్లో అత్యున్నత వేతనం రూ.2,50,000 ఉంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగి హతాన్మరణంతో రూ.20 లక్షలు పొందవచ్చన్నారు. విధినిర్వహణలో గాయపడ్డ, మరణించిన ఉద్యోగికి రూ.10 లక్షల నుంచి రూ.25 లక్షలకు వరకు నష్టపరిహారాన్ని పెంపు చేశారు. సముద్ర దొంగలు, ఉగ్రవాదులు, ఎతైన పర్వత ప్రాంతాల్లో దేశరక్షణ సైనికులు, దుర్భేద్యమైన సరిహద్దులు, ప్రకృతి విపత్తులు, అననుకూల వాతావరణం, హింసాకాండలలో మరణించిన సైనికులకు కూడా రూ.25 లక్షలను కేంద్రం అందచేస్తుంది. యుద్ధంలో శత్రుదాడుల్లో మరణించిన సైనిక కుటుంబాలకు రూ.45 లక్షలు మాత్రమే అందచేశారు. ఇతర దేశాల్లోని యుద్ధవాతావరణం, లేదా యుద్ధాల్లో మరణించిన వారికి కూడా ఇవి వర్తిస్తాయని సిబ్బంది వ్యవహారాల శాఖ తెలిపింది. సవరించిన వేతనాలు జనవరి1, 2016 నుంచి మాత్రమే అమలు జరుపుతామన్నారు. ఆర్థిక, వ్యయశాఖ ఛైర్మన్ హోంశాఖ రక్షణ, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ సిబ్బంది, శిక్షణ ఛైర్మన్, రైల్యే బోర్డు సభ్యుల సిఫార్సుల మేరకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు వేతన సవరణ జరిగిందని సిబ్బంది వ్యవహారాల శాక తెలిపింది.

## ఎరువుల అమ్మకాల్లో ఇ-పోస్ రద్దు చేయాలి

**ముదునూరి వెంకట సత్యనారాయణరాజు**

**ఏలూరు, రాజధాని వార్తలు ప్రతినిధి :** ఎరువుల అమ్మకాల్లో ఇ–పోస్ విధానాన్ని రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె. శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఎరువుల అమ్మకాల్లో ఇ–పోస్ విధానం – కౌలు రైతుల సమస్యలు అనే అంశంపై కౌలు రైతుల సంఘం స్థానిక అన్నే భవనంలో శుక్రవారం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడుతూ భూ యజమాని ఆధార్ కార్డు ఆధారంగానే బయోమెట్రిక్ పద్ధతిలో ఎరువులు ఇవ్వడంతో జిల్లాలో 3 లక్షల మంది కౌలు రైతులు నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇ–పోస్ విధానాన్ని వెబ్‌ల్యాండ్‌కు అనుసంధానం చేయడంతో భూ యజమాని వేలిముద్ర వేస్తే ఆ భూమికి ఎంత ఎరువు ఇవ్వాలో భూసార పరీక్షల ఆధారంగా నిర్ణయించి యిస్తున్నారన్నారు. చాలామంది కౌలుకు ఇచ్చిన భూ యజమానులు గ్రామాల్లో లేరని, అందువలన ఎరువుల షాపులకు వచ్చి కౌలు రైతులకు ఎరువులు అందించే పరిస్థితి లేదన్నారు. గుర్తింపు కార్డులు, రుణాలు, బీమా, నష్ట పరిహారాలు పొందాలంటే భూయజమానుల అంగీకారంతోనే చేస్తున్నారని, వారు ఒప్పుకోకపోవడంతో అవి కౌలు రైతులకు చేరడం లేదని అన్నారు. ఈ సమావేశంలో బి. రత్తయ్య, వి. రామారావు, పి. భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

## వెంకయ్యను అంబేద్కర్‌తో పోల్చడం తగదు

**చవ్వాకుల భరత్**

**ఆచంట, రాజధాని వార్తలు ప్రతినిధి :** కేంద్ర మంత్రి వెంకయ్యనాయుడును భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి అయిన డా. బి.ఆర్. అంబేద్కర్‌తో పోల్చడం తగదని అంబేద్కర్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు సుంకర సీతారాం ఎమ్మార్పీస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందా కృష్ణకు హితవు పలికారు. కొడమంచిలిలో అంబేద్కర్ యువసేన ఆధ్వర్యంలో మాల మృత వీరుల సంస్మరణ సభ జరిగింది. ఈ సందర్భంగా సీతారాం మాట్లాడుతూ 1992 ఆగష్టు 11న ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మహానేత పి.వి. రావు ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తుంటే అప్పటి, ఇప్పటి సిఎం చంద్రబాబు నిరంకుశంగా మాలలపై దాడి చేయించారన్నారు. మాలలను గుర్రాలతో తొక్కించి, కరెంటు తీసివేసి, పశువులను వదిలి ఆ సభలో భీభత్సం సృష్టించారన్నారు. ఆ సందర్భంగా పోనంగి శేషయ్య, గోపతోటి సత్యనారాయణ అనే వారు మరణించారన్నారు. వారి ఆత్మకు శాంతి కలగాలని కోరారు. ఎమ్మార్పీస్ ఉద్యమ నేత మందా కృష్ణ అగ్రవర్ణానికి చెందిన వెంకయ్యనాయుడును అంబేద్కర్‌తో పోల్చడం సిగ్గుచేటని అన్నారు. మరోసారి అంబేద్కర్‌తో వెంకయ్యనాయుడును పోల్చవద్దని హెచ్చరించారు. ఈ సమావేశంలో మాల మహానాడు నాయకులు కుసుమ కృపాదానం, బొంతా సుబ్బారావు, ఎల్లమిల్లి మోషేన్‌రావు, వెటపర్తి సురేష్, సాకా సురేష్, జుత్తిక కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# గెలిచినా.. ఓడినా .. చరిత్రే



ఒలింపిక్స్‌లో అర్హత సాధించిన భారత తొలి మహిళా జిమ్నాస్ట్‌గా రికార్డు సాధించిన త్రిపుర చిన్నది దీప కర్మాకర్ నూతన చరిత్ర సృష్టించింది. తన తొలి ఒలింపిక్స్‌లో, ప్రపంచస్థాయి జిమ్నాస్ట్‌లతో సవాల్‌ను సమర్థవంతగా ఎదుర్కొని ఆర్టిస్టిక్ జిమ్నాస్టిక్స్ వాల్ట్ విభాగంలో దీప తుది పోరుకు అర్హత సాధించింది. అర్హతపోరులో 14.850 పాయింట్లు సాధించిన దీప ఎనిమిదో స్థానంలో నిలిచింది. తొలి ప్రయత్నంలో ప్రొడునోవా విన్యాసాన్ని విజయవంతంగా పూర్తి చేసిన దీప 7.000డిఫికల్టీ, 8.1ఎక్సిక్యూషన్‌తో అదరగొట్టింది. రెండో ప్రయత్నంలో 'సుక్ డబుల్ ఫుల్ ట్విస్ట్' చేసిన ఆమె 6,000 డిఫికల్టీ లెవెల్‌ను మాత్రమే సాధించింది. దీంతో ఓవరాల్‌గా స్కోరుపై ప్రభావం పడింది. సగటున ఆమె స్కోరు 14.850. ఈ విభాగంలో అమెరికా స్టార్ జిమ్నాస్ట్ టైల్స్ సిమోన్ 16.050 స్కోరుతో అగ్రస్థానంలో నలిచింది. వాల్ట్ తుదిపోరు 14న జరగనుంది. భారత కాలమానం ప్రకారం స్వతంత్ర దినోత్సరవ రోజున దీప ఫైనల్ ఆడుతుంది. పతకం సాధిస్తే గొప్పగా ఉంటుంది.

రెండేళ్ల క్రిందట వరకు దీప అనామక జిమ్నాస్ట్. దీప కర్మాకర్....ఇప్పుడు ఈ పేరు ప్రపంచ జిమ్నాస్ట్‌లకు సుపరిచితం. మేటి జిమ్నాస్ట్‌కు కఠినప్రత్యర్థి, ప్రాణాలు తీయగల వాల్ట్ విన్యాసంగా పేరొందిన ప్రొడునోవాను దీప అలవోకగా చేసేస్తోంది. ఈ విన్యాసంలో తన ప్రతిభను 2014లో తొలిసారి ప్రదర్శించి జిమ్నాస్టిక్స్ ప్రపంచాన్ని విస్మయపరిచిన దీప.. ఈ ఏడాది మరోసారి ఒలింపిక్స్‌కు అర్హత సాధించింది. రేపు 14న జరిగే తుదిపోరులో విజయవంతంగా పూర్తిచేస్తే రియో పతకం ఖాయం.

**ఒలింపిక్స్‌లో పాయింట్లు ఎలా ఇస్తారంటే...**

ఎలాంటి గందరగోళం, తడబాటు లేకుండా మ్యాట్‌పై చూపించిన ల్యాండింగ్‌జోన్‌లో వాలడాన్ని బట్టే పాయింట్లు ఉంటాయి. ప్రతి వాల్ట్‌కు నిర్ణీత పాయింట్లు కేటాయిస్తారు. దానిని పూర్తి చేస్తే ఆ పాయింట్లే లభిస్తాయి. పడిపోవడం, సరిగ్గా నిలబడలేకపోతే పాయింట్లు పోతాయి. జడ్జీలు ప్రధానంగా నాలుగు అంశాలు ప్రి ఫ్లయిట్,సపోర్ట్, ఆఫ్టర్ ఫ్లయిట్, ల్యాండింగ్‌లపై దృష్టిపెట్టి పాయింట్లు ఇస్తారు. వేగంగా సాగిపోయే ఈ ఆటలో జిమ్నాస్ట్‌ల మధ్య సాధరణంగా 0.2పాయింట్లు తేడా మాత్రమే ఉంటుంది. 2005 నుంచి వచ్చిన నిబంధనల ప్రకారం కష్టమైన అంశాలకు ఎక్కువ పాయింట్లు ఇవ్వాలని నిర్ణయించారు. ఫ్లిప్పింగ్, ట్విస్టింగ్,టర్నింగ్ తదితర ఎనిమిది అంశాలు ఎలా చేశారనేదానిపై పాయింట్లు ఆధారపడి ఉంటాయి. వాల్ట్‌లో దీప మొత్తం 14.850పాయింట్లతో ఎనిమిదో స్థానంలో ఉంది.మొదటి ప్రయత్నంలో డిఫికల్టీలో 7 పాయింట్లు స్కోర్ చేసిన ఆమె, ఎగ్జిక్యూషన్‌లో 8.1 పాయింట్లు సాధించింది. ఆమెకు ఎక్కువ పాయింట్లు అందించడంలో ప్రొడునోవా ఈవెంట్‌దే కీలకపాత్ర.

**ఎగ్జిక్యూషన్ స్కోరు**

ఎలా చేశారనే దాని ఆధారంగాపాయింట్లు వస్తాయి. బేస్ స్కోర్ ఉంటే...ఫాల్స్, తడబాటు, మధ్యలో ఆగిపోవడం వంటివి చూసి జడ్జిలు పాయింట్లు తగ్గిస్తారు. ఈ ప్రక్రియను ఎగ్జిక్యూషన్ స్కోర్ అంటారు.

**ప్రొడునోవా ప్రాణాలకే ప్రమాదం**

ఆర్టిస్టిక్ జిమ్నాస్టిక్‌లో ఇది అత్యంత ప్రమాదకరమైనది. ప్రొడునోవా విన్యాసం చేసేందుకు జిమ్నాస్ట్‌లు మ్యాట్‌పై పరుగెత్తుకుంటూ వచ్చి బల్లపై రెండు చేతులను ఉంచి అమాంతం గాల్లోకి లేచి రెండు పల్టీలు కొట్టినేలపై దిగాలి. పల్టీలుకొట్టే సమయంలో మోకాళ్లు ఎడంగా ఉండకుండా రెండు చేతులతో పట్టుకోవాలి. పల్టీలు పూర్తి చేస్తూ రెండు కాళ్లపై సురక్షితంగా దిగాలి. ఆ సమయంలో శరీరబరువుకంటే చాలా ఎక్కువ బరువు రెండు కాళ్లపై పడుతుంది. సరిగ్గా కిందకి దిగడమే ప్రొడునోవాలో అతిపెద్ద పరీక్ష. రెండు పల్టీలు కొట్టిన తర్వాత నేలపై సురక్షితంగా దిగేందుకు చాలా తక్కువ సమయం ఉంటుంది. దీంతో జిమ్నాస్ట్‌లు తమనుతాము నియంత్రించుకోలేక వీపు లేదంటే పిరుదలపై పడే ప్రమాదం ఉంది. మెడపై పడ్డారంటే ప్రాణానికి ప్రమాదమే. ప్రొడునోవా చేస్తే వెన్ను గాయాలయ్యే ప్రమాదం ఎక్కువ. అందుకే ఈ విన్యాసాన్ని చేసేందుకు ఎవరూ సాహసించరు.

**ఆమె**

**డిఫికల్టీ స్కోరు**

ఎంత కష్టమైన, ప్రమాదకరమైన, ప్రక్రియను ఎంత బాగా చేశారనేదాన్నిబట్టి డిఫికల్టీ స్కోరు లభిస్తుంది. గరిష్ట డిఫికల్టీ స్కోరు అని ఏమీ ఉండదు.

ఈవెంట్, ఫ్రంట్ హ్యాండ్ స్ప్రింగ్‌తోపాటు రెండు ఫ్రంట్‌సోమర్ సాల్ట్‌లు కలిసి ఉంటాయి. దీని ప్రస్తుత డిఫికల్టీ స్కోరు 7. ఎక్కువపాయింట్ల కోసం జిమ్నాస్ట్‌లు ఈ ప్రమాదకరమైన అంశాన్ని ఎంచుకుంటారు. దీపా కూడా అదేచేసింది. ఓవరాల్‌గా ప్రొడునోవాను ప్రపంచంలో ఐదుగురు మాత్రమే పర్‌ఫెక్ట్‌గా పూర్తి చేయగలిగినవారిలో దీప కూడా ఉంది. 1980 ఒలింపిక్స్ మొదలు ఇప్పటివరకు చాలామంది ఈ సాహసం చేయబోయే తీవ్రగాయాలపాలై, చావుకుదగ్గరగా వెళ్లిన ఘటనలు చాలా ఉన్నాయి.

**అత్యంత ఉద్వేగంతో ఉన్నకోచ్**

ఒలింపిక్స్‌లో దీప ప్రదర్శన పట్ల ఆమె కోచ్ విశ్వేశ్వర్ నంది గర్వంగా ఉన్నారు. అదే సమయంలో తమపై తీవ్ర ఒత్తిడి ఉన్నట్లు చెప్పారు. 'వంద కోట్ల మంది భారతీయ ఆశలను ఆమె మోస్తోంది. దేశంలో ప్రతి ఒక్కరూ దీప పతకం గెలిచి చరిత్ర సృష్టించాలని కోరుకుంటున్నారు. 0.001 పాయింట్ తేడాతో మెడల్ కోల్పోయే అవకాశంఉంది. అంత ఒత్తిడిని ఎలా తట్టుకోవాలో అర్థంకావడంలేదని వ్యాఖ్యానించారు. దీప కెరీర్‌లో ఆర్థికసమస్యలు చుట్టుముట్టినప్పుడు ఆయన సొంత తెలివితేటలు ఉపయోగించి పాత సెకండ్ హ్యాండ్ స్కూటర్ విడి భాగాలు, తుక్కు సామాను ఉపయోగించి ప్రాక్టీస్‌కు కావాల్సిన స్ప్రింగ్‌బోర్డు,వాల్ట్ తదితర పరికరాలను తయారుచేసిన రోజులు ఉన్నాయి. కొన్ని నెలలు తనను కనీసం ఎవరూ గుర్తు పట్టలేకపోయేవారని విశ్వేశ్వర్ ఉద్వేగంగా చెప్పారు.

ఈవెంట్ ముగిసే సమయానికి భారత కాలమానం ప్రకారం ఆగస్టు 15 అవుతుంది. గెలిస్తే స్వాతంత్ర్యదినోత్సవం,పుట్టినరోజు ఒకేసారి జరుపుకుంటాం అని విశ్వేశ్వర్‌చెప్పారు. ఆదివారం జరిగే ఫైనల్స్‌కు ముందు దీపా కర్మాకర్‌పై ఎలాంటి ఒత్తిడిలేకుండా, ఇతర అంశాలవైపు ధ్యాసమళ్లకుండా కోచ్ విశ్వేశ్వర్ నంది అనేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఉదయం,సాయంత్రం నాలుగేసి గంటలు పాటు సాధన తప్ప ఆమెకు మరో ప్రపంచం ఉండరాదని ఆయన భావిస్తున్నారు.

## నీట్‌కు రాష్ట్రపతి ఓకే

**న్యూఢిల్లీ :** నీట్‌కు రాష్ట్రపతి ఆమోదం తెలిపారు. లోక్‌సభ ఆమోదించిన ఈ బిల్లుకు రాజ్యసభ ఆగస్టు 1న ఆమోదం తెలిపింది. దీంతో వైద్యవిద్యాప్రవేశం కోసం దేశమంతటికీ ఒకే ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారు. ఇండియన్ మెడికల్ కౌన్సిల్ సవరించిన చట్టం 2016 ప్రకారం మెడికల్, డెంటల్ ప్రవేశానికి ఒకే పరీక్ష నిర్వహిస్తారని అధికారి ఒకరు తెలిపారు. వేర్వేరు పరీక్షల ద్వారా సమయాన్ని, డబ్బుని కోల్పోతూ విద్యార్థులు, తల్లిదండ్రులు ఒత్తిడకి గురవుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లును రూపొందించింది. డిగ్రీ, పోస్టు గ్రాడ్యుయేషన్ స్థాయిల్లో అందరికీ ఒకే పరీక్ష ఉండాలని కేంద్రం నిర్ణయించింది. ఇంగ్లీషు , హిందీ, మిగతా ప్రాంతీయ భాషల్లో కూడా ఈ ప్రవేశ పరీక్షలను నిర్వహిస్తారు. 2017-18 నుంచి నీట్ అమలులోకి రానుంది.

## ఆహార సలహా సంఘం సమావేశాల ఊసేది..?

### సీపిఐ విమర్శ

**రాజధాని ప్రతినిధి , (తుళ్ళూరు) :** ఎన్నో ఏళ్లుగా ఆహార సలహా సంఘం సమావేశాలు జరపక పోవడం పట్ల సీపిఐ మండిపడింది. సీపిఐ మండల కార్యదర్శి గుంటుపల్లి వెంకటేశ్వరరావు ఆహార సలహా సంఘం సమావేశాలను నిర్వహించక పోవడంపట్ల తీవ్ర ఆక్షేపణ వ్యక్తంచేశారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక ఆహార సలహా సంఘం సమావేశాలను తిరిగి నిర్వహిస్తామని ప్రభుత్వం ప్రకటన చేసిందని గుర్తుచేశారు. కాని ఆచరణలో మాత్రం అమలుకావడం లేదన్నారు. జిల్లా వ్యాప్తంగా సమావేశాలు జరపడం లేదన్నారు. నిత్యా వసర వస్తువుల పంపిణీ తీరుతెన్నులపై సమావేశంలో వివిధ రాజకీయ పక్షాలకు చెందిన సభ్యులు సలహాలు , సూచనలు చేసేవారని, ప్రస్తుతం ఆపరిస్థితి లేదన్నారు. ఆహార సలహా సంఘం 'నామ్ కేవాస్తే'గా మిగిలి పోయిందని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆహార సలహా సంఘం సమావేశాల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఢిల్లీలో మహిళలకు భద్రత కరవు

### రోజుకు నలుగురి మహిళలపై అత్యాచారం

**న్యూఢిల్లీ :** దేశరాజధాని ఢిల్లీలో రోజుకు నలుగురు మహిళలపై అత్యాచారాలు, మరో 9 మందిపై దౌర్జన్యం జరుపుతున్నారని ఢిల్లీ పోలీసుల సమాచారం తెలిపింది. నాలుగేళ్లగా మహిళలపై అఘాయిత్యాల శాతం మూడు రెట్లు పెరి గాయన్నారు. 2012లో 706 కేసులు నమోదుకాగా, 2015 నాటికి 2199 మందికి పెరి గింది. గత 15 ఏళ్లనుంచి అత్యాచార నేరాల సంఖ్య పెరుగుతోందన్నారు. 2001లో 384, 2012లో 727 కేసులు, 2013లో 3,515, 2014లో 4322 కేసులు నమోదయ్యా యన్నారు. జనవరి 2016 నుంచి జూలై మధ్య వరకు 1186 అత్యాచార కేసులు నమోదు య్యాయన్నారు. మహిళలు వారి ఇళ్లల్లో కూడా రక్షణ లేదని, వరకట్నం కోసం వారి భర్తలు, అత్తమామల చేతుల్లో క్రూరత్యానికి బలవుతున్నారు. 2012లో 2046,2013లో 3045, 2014లో 3194 2015లో 3536 వరకట్న వేధింపు కేసులు నమోదవ్వగా ఈ ఏడాది జూలై మధ్య వరకు 2163 కేసులు నమోదయ్యాయని పోలీసులు తెలిపారు.

## నాణ్యమైన భోజనం సరఫరా చేయాలి

**రాజధాని ప్రతినిధి-నందిగామ:** ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజనం పథకం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన భోజనం సరఫరా చేయాలని ఆర్ఎంఎస్ఏ డీవైఈవో గర్మిడి అన్నాజీరావు తెలిపారు. మండలంలోని పెద్దవరం, జొన్నలగడ్డ, రుద్రవరం, కొణతమాత్కూరు గ్రామాల్లోని పాఠశాలలను సందర్శించారు. ఆయా పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు తీరుతెన్నుల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం విషయంలో నిర్వాహణకులు ఎలాంటి లోపాలు లేకుండా నాణ్యమైన భోజనాన్ని అందించాలని, ఎవ్వరైనా అవకతవకతకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పథకం అమలుజరిగే ప్రదేశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలనీ, అపరిశుభ్రత వాతావరణంలో విద్యార్థులకు ఆహారాన్ని అందించడంవల్ల విద్యార్థులు పలు ఇబ్బందులు పడతారని అందువల్ల నిర్వాహకులు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పెద్దవరం పాఠశాలల్లో ఎల్‌సీడీ స్క్రీన్‌ను ఆయన ఆవిష్కరించారు. దీనిద్వారా విద్యార్థులకు మెరుగైన భోధన చేయవచ్చునని, దీనివల్ల, విద్యార్థులకు పాఠ్యాంశాల్లో అంశాలను సులువుగా అవగాహన చేసుకునే అవకాశం ఏర్పడుతుంన్నారు.

## నిత్యావసరాల ధరలు పెరుగుతాయి

**బెజవాడలోకి లారీలను అనుమతించకపోవడంపై 'లారీ ఓవర్స్' హెచ్చరిక**

**రాజధాని ప్రతినిధి- అమరావతి:** కృష్ణా పుష్కరాల సందర్భంగా 15 రోజుల పాటు లారీలు, వాహనాలను విజయవాడలోకి అనుమతించకూడదంటూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పుష్కరాల సమయంలో విజయవాడకు సుమారు 50 కి.మీ దూరం నుంచే వాణిజ్య వాహనాలను ఆపి, దారి మళ్లిస్తామని ప్రభుత్వం వెల్లడించిన విషయం విదితమే. ప్రభుత్వ నిర్ణయం వల్ల నగరానికి వచ్చే పుష్కర భక్తులతో పాటు స్థానికలకు నిత్యావసర సరుకుల కొరత వస్తుందని రాష్ట్ర లారీ ఓనర్స్ అసోసియేషన్ హెచ్చరించింది. అలాగే కూరగాయలు, ఇతర నిత్యావసర వస్తువుల ధరలు భరీగా పెరిగే అవకాశముందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. లారీలను దారి మళ్లించడం వల్ల రాష్ట్ర రహదారులు పూర్తిగా దెబ్బతింటాయని లారీ ఓనర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ వైవీ ఈశ్వర్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర రహదారులకు భారీ వాహనాలను మోసే సామర్థ్యం లేదని, దీంతో 200 కిలో మీటర్ల మేర రాష్ట్ర రహదారులు పూర్తిగా ధ్వంసం కావడమే కాకుండ భారీగా ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడే అవకాశం ఉందని హెచ్చరించారు. హైదరాబాద్ నుంచి వచ్చే వాహనాలను చిల్లకల్లు, చెన్నై నుంచి వచ్చే వాటిని గుంటూరు, మచిలీపట్నం నుంచి వచ్చే వాటిని పామర్రు, ఏలూరు నుంచి వచ్చే వాటిని హనుమాన్ జంక్షన్‌ల వద్ద దారి మళ్లిస్తామని ప్రభుత్వం నోటి మాటగా చెబుతోందిగాని దీనికి సంబంధించి ఎలాంటి నోటిఫికేషన్ జారీ చేయడం లేదని ఈశ్వర్‌రావు విమర్శించారు.

## హోదా కోసం కేంద్రంపై ఒత్తిడి తేవాలి

**ఎన్జీవోల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అశోక్‌బాబు**

**రాజధాని ప్రతినిధి-గూడూరు:** రాష్ట్రానికి హోదా సాధన కోసం అన్ని రాజకీయ పారీలు సమైక్యంగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని ఏపీ ఎన్‌జీవోల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అశోక్‌బాబు పేర్కొన్నారు. శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా గూడూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విభజనతో సంక్షోభంలో ఉన్న రాష్ట్రం అభివృద్ధి చెందడం కోసం ఉద్యోగ సంఘాలు పనిచేస్తున్నాయన్నారు. అవసరమైతే హోదాపై ఉద్యమించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. రాష్ట్ర రాజధానిలో సెప్టెంబర్ ఆఖరుకు ప్రభుత్వ కార్యకలాపాలు ప్రారంభం కావచ్చున్నారు. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలన్న డిమాండ్‌ను ప్రభుత్వం అంగీకరించిందన్నారు. మొదటి విడతగా 1.500 మందిని రెగ్యులరైజ్ చేసేందుకు ఆమోదం తెలిపిందన్నారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు పెంచే దిశగా కూడా డిమాండ్ ప్రతిపాదనలో ఉందన్నారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, గూడూరు డివిజన్ శాఖ అధ్యక్ష, కార్యదర్శులు శివకు మార్, మధు పాల్గొన్నారు.

## మంత్రి గంటా కార్యాలయం తరలింపు వాయిదా!

**రాజధాని ప్రతినిధి-హైదరాబాద్:** రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వశాఖ కార్యాలయం హైదరాబాద్ నుంచి తరలింపు వాయిదా పడింది. వెలగపూడిలోని తాత్కాలిక సచివాలయంలో ఈ శాఖకు కేటాయించిన బ్లాకులో ఏర్పాటు పూర్తికాకాపోవడమే కారణమని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. వాస్తవానికి ఈ కారాలయం ఈ నెల 10నేల వెలగపూడికి తరలాల్సి ఉంది. మంత్రి చాంబర్‌తోపాటు సమావేశ మందిరం తదితర గదులు చిన్నగా ఉండడంతో మార్పులు చేయాలని నిర్ణయించారు.

## చేతి ఖర్చులకు రూ.30 కోట్లు

- పుష్కరాల ఖర్చులకు స్వయంగా సీఎం ఒత్తిడి
- చేసేది లేక రూ.30 కోట్లు ఇస్తూ ఆర్థిక శాఖ జీవో
- ఇప్పటికే రూ.10 కోట్లు విడుదల

**రాజధాని ప్రతిధిని-హైదరాబాద్:** కృష్ణా పుష్కరాల ప్రొటోకాల్, చేతి ఖర్చులకోసం ఏకంగా రూ.30 కోట్లువిడుదల చేస్తూ రాష్ట్ర ఆర్థిక శాఖ జీవో జారీ చేసింది. గంతలోనే దేవాదాయ శాఖ దేనికి అవసరం అనుకుంటే అందుకు వ్యయం చేసేందుకు వీలుగా రూ.50 కోట్లు విడుదల చేయాలంటూ ఆర్థిక శాఖను కోరింది. దీన్ని పరిశీలించిన లేదంటూ రూ.పది కోట్లు విడుదల చేశారు. అయితే ఆ మొత్తం సరిపోదని, మరో రూ.38 కోట్లు విడుదల చేయాలని దేవాదాయ శాఖ కోరగా ఆర్థిక శాఖ తిరస్కరించింది. ప్రొటోకాల్ పేరుతో ఇంత పెద్ద ఎత్తున నిధులను వ్యయం చేయడం సమజసం కాదని, ఇచ్చిన పది కోట్లతోనే సర్దుబాటు చేసుకోవాలని సూచించింది. దీనిపై దేవాదాయ శాఖ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఆశ్రయించింది. 'నిధులు ఇమ్మంటే ఎందుకివ్వరు? పుష్కరాల్లో ప్రచారం చేస్తే గానీ ఇమేజ్ పెరగదు.. ఇలాంటి వాటికి నిధులివ్వకుండా అడ్డుపడటం ఏమిటి? అంటూ సీఎం ఆర్థిక శాఖపై మండిపడ్డారు. సాంస్కృతిక కార్యక్రమాలకు, వీవీఐపీలు, వీఐపీల బస ఏర్పాట్లకు అడ్వాన్స్‌లు చెల్లించాల్సి ఉంటుందని, తక్షణం నిధులు ఇవ్వాలంటూ ఆదేశాలు జారీ చేశారు. దీంతో చేసే దేంలేక ఆర్థికశాఖ అప్పటికప్పుడు రూ.30 కోట్ల విడుదలకు ఆదేశాలు జారీ చేసింది. గతంలో ఇచ్చిన రూ.పది కోట్లతో పాటు ఇప్పుడు ఇచ్చిన రూ.30 కోట్లను పనులేతర రంగాలకు వ్యయం చేయనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. రూ.100 కోట్లకు పైగా పుష్కర ఘాట్ల పనులను కావాల్సిన వారికి నామినేషన్‌పై కట్ట పెట్టేందుకు ఇటీవల ముఖ్యమంత్రి ప్రత్యేకంగా కేబినెట్ సమావేశాన్ని ఏర్పాటు చేసి ఆమోదముద్ర వేయించుకున్న విషయం తెలిసిందే. ఇప్పుడు పుష్కరాలు ప్రారంభమవుతున్న తరుణంలో చేతి ఖర్చుల కోసం ముఖ్యమంత్రే రంగంలోకి దిగడం గమనార్హం.

## అమరావతికి నిరంతర విద్యుత్

**కేంద్ర మంత్రి పీయూష్ గోయల్**



**న్యూఢిల్లీ :** ఆంధ్రప్రదేశ్ నూతన రాజధాని నగరం అమరావతికి విద్యుత్ కొరత లేకుండా చూస్తామని కేంద్ర విద్యుత్, బొగ్గు శాఖ మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు.ముందుగా ఇచ్చిన హామీని నెరవేర్చేందుకు నూతన రాజధాని నగరం చుట్టూ 3,830 మెగా వోల్ట్ యాంప్‌ల సామర్థ్యంతో ఒక పంపిణీ వ్యవస్థ ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ పంపిణీ కార్పొరేషన్ ప్రణాళిక చేస్తోందని ఆయన అన్నారు. రాజ్యసభలో ప్రశ్నోత్తరాల సమయంలో గోయల్ మాట్లాడుతూ లైన్ల ఏర్పాటు పూర్తయితే అవసరమైన విద్యుత్‌ను రాష్ట్ర ప్రభుత్వం గుర్తిస్తుందన్నారు. అలాగే రాష్ట్రంలో పంపిణీ మౌలిక సదుపాయాలకు అయ్యే ఖర్చును కేంద్రమే భరిస్తుందని తెలిపారు. అమరావతి అభివృద్ధిలో భాగంగా విద్యుత్ కారిడార్‌లు, కో-టెర్మినల్ల ఏర్పాటుకు కూడా ప్రణాళిక చేస్తున్నట్లు ఆయన వివరించారు. ప్రతిపాదిత రాజధాని అమరావతి నగరం, విజయవాడ చుట్టూ విద్యుత్ డిమాండ్ లోడును తీర్చేందుకు పంపిణీ వ్యవస్థ ఏర్పాటుతోపాటు ఐనవోలు, గుడివాడ, చిలకలూరిపేట, ఏలూరు వద్ద 400/220 కిలో వోల్ట్ (కేవీ) ఏర్పాటుకు సంబంధించి కేంద్ర విద్యుత్ మండలి (సీఈఏ) ఏపీ ట్రాన్స్‌కోతో సంప్రదింపులు జరుపుతుందన్నారు.రాష్ట్రంలో గ్రీన్ ప్రాజెక్టుల పెండింగ్ విషయమై టీడీపీ నాయకుడు సీఎం రమేష్ లేవనెత్తిన అనుబంధ ప్రశ్నకు మంత్రి స్పందిస్తూ, సోలార్ విద్యుత్ పార్కులు, గ్రీన్ ఎనర్జీ కారిడార్‌ల విధానాన్ని చేపట్టిన మొదటి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని అన్నారు. అనంతపురం చుట్టూ దాదాపు 1,500 మెగావాట్ల పంపిణీ వ్యవస్థ ఏర్పాటైందని, 250 మెగావాట్ల ట్రాన్స్‌మిషన్ ఇప్పటికే ప్రారంభమైందని వివరించారు. ఇక రెండో దశలో 750 మెగావాట్ల పంపిణీ వ్యవస్థ 2017 మార్చికి సిద్ధమవుతుందన్నారు. 2017 సెప్టెంబర్‌కు 500 మెగావాట్ల సిద్ధంకానుందని, ఇవిసోలార్ పార్కులకు ఊతమిచ్చేలా ఉంటాయని ఆయన చెప్పారు. సోలార్ పార్కుల అమలుకు దోహదపడేలా అవసరమైన భూమి కోసం రాష్ట్ర ప్రభుత్వంతో పునర్ ఇంధన మంత్రిత్వ శాఖ చర్చలు జరుపుతుందన్నారు. భూమి అందుబాటులోకి వచ్చినపుడు పంపిణీ వ్యవస్థ ఏర్పాటుకు సంబంధించిన ప్రణాళికను తాము సిద్ధం చేస్తామని గోయల్ వివరించారు. ముందుగా పంపిణీకి సంబంధించి కేంద్రం ఎటువంటి ప్రణాళిక చేయడం లేదన్నారు. పంపిణీ లైన్లకు చెల్లింపులు జరిపే విషయమై ట్రాన్స్‌మిషన్ కంపెనీలతో కొనుగోలుదారులు ఒప్పందం చేసుకుంటారని పేర్కొన్నారు. భూ సేకరణ సమస్యల నడుమ సోలార్ విద్యుత్ ప్రాజెక్టుల అనుమతులను సరళతరం చేయాలని ఆర్‌జేడి నాయకుడు ప్రేమ్‌చంద్ గుప్తా సూచనపై మంత్రి మాట్లాడుతూ భూములను లీజు లేదా అమ్మేందుకు ఎంతోమంది ప్రజలు ముందుకు వస్తున్నారని, దేశంలో సోలార్ విద్యుత్ సామర్థ్యాన్ని మరింత విస్తరిస్తామన్నారు. విద్యుత్ కొనుగోలు ఒప్పందాలను రాష్ట్ర ప్రభుత్వం కుదుర్చుకుంటే తప్ప బిడ్‌లను కేంద్రం వేయబోదని చెప్పారు. సోలార్ పార్కుల ఏర్పాటుకు భూములిచ్చేందుకు వచ్చే వారిని తాము ప్రోత్సహిస్తామని, రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంటే, బిడ్డింగ్ ప్రక్రియ సదుపాయాన్ని కల్పిస్తుందని గోయల్ వివరించారు.

## ఎయిర్‌టెల్ పోస్ట్‌పెయిడ్ ఆఫర్లు

airtel

**న్యూఢిల్లీ :** పోస్ట్‌పెయిడ్ విభాగంలో ఖాతా దారులను ఆకర్షించేందుకు ఎయిర్‌టెల్ అపరిమిత కాలింగ్, ఇతర ప్రయోజనాలతో 'మై ప్లాన్ ఇన్‌ఫినిటీ' పేరుతో అనేక ఆఫర్లను ప్రకటించింది. రూ.1,199 ప్లాన్ కింద దేశవ్యాప్తంగా ఎక్కడికైనా అపరిమితంగా లోకల్, ఎస్టీడీ మొబైల్ కాల్స్ చేసుకోవచ్చు. రోమింగ్ కూడా ఉచితం రోజుకు 100 ఎస్ఎంఎస్‌లు కూడా ఉచితంగా లభిస్తాయి. దీనికితోడు 1జీబీ 3జీ/4జీ డేటా ఉచితం. వింక్ మ్యూజిక్, వింక్ మూవీస్ సబ్‌స్క్రిప్షన్ కూడా ఉచితమే. రూ.1,599 ప్లాన్ కింద అపరిమిత కాల్స్, రోజుకు 100 ఎస్ఎంఎస్‌లు, 5జీబీ 3జీ/4జీ డేటాతోపాటు వింక్ మ్యూజిక్, వింక్ మూవీస్ సబ్‌స్క్రిప్షన్ ఉచితంగా లభిస్తుంది. అయితే, వింక్ సేవల వినియోగానికి డేటా చార్జీలు వర్తిస్తాయి. ఉచిత డేటా తర్వాత ఎంబీ డేటాకి 50 పైసల చార్జీ ఉంటుంది.


**కాల్ కట్ అయితే 10 నిమిషాలు ఫ్రీ**

**వొడాఫోన్ :** మాట్లాడుతున్న సమయంలో నెట్‌వర్క్ వైపు నుంచి కాల్ మధ్యలో కట్ అయిపోతే పది నిమిషాల టాక్‌టైమ్‌ను ఉచితంగా అందిస్తున్నట్టు వొడాఫోన్ ప్రకటించింది.దీనికి కొన్ని షరతులను కూడా పెట్టింది. కాల్ కట్ అయితే ఖాతాదారులు 199కు ఎస్ఎంఎస్ చేయాలి. అప్పుడే వొడాఫోన్ ఉచిత టాక్‌టైమ్‌ను జమచేస్తుంది.

## రైల్వేలో భారీ సంస్కరణలు

**న్యూఢిల్లీ:** రైల్వేల్లో భారీ సంస్కరణలు చేపట్టి, అభివృద్ధి చేయాలని కేంద్రం భావిస్తోంది. ప్రధాని చేపట్టిన సంస్కరణల నేపథ్యంలో సలహా దారు పదవికి సీనియర్ ఉద్యోగిని ఎంపిక చేయనుందని రైల్వే మంత్రిత్వ శాఖ అధికారి ఒకరు తెలిపారు. ఇకపై రైల్వే వ్యవస్థ సాఫీగా నడిచే విధంగా బోర్డును తీర్చిదిద్దారు. రైల్వే పునర్వ్యవస్థీకరణలో భాగంగా విధివిగా నాలను రూపొందించామన్నారు. ఇంజనీరింగ్ సభ్యుడు మౌలిక సదుపాయాలు, సిగ్నలింగ్, టెలికం వ్యవస్థలను కూడా ఆదనంగా నిర్వహించవలసి ఉంది. ఇప్పటికే మెకానికల్, ఎలక్ట్రికల్, ట్రాక్షన్ పనులను సభ్యులకు ప్రత్యేకంగా కేటాయించారు. ట్రాక్షన్ బాధ్యతలు స్వీకరించినవారే డీజిల్ ఎలక్ట్రికల్ సదుపాయాలతో ప్రయాణించే రైల్వే ఇంజన్లను పరిక్షించవలసి ఉంటుంది. పరిసరాల పరిశుభ్రతను హౌస్ కీపింగ్ విభాగానికి బదలాయించింది. రైల్వే భోజన సదుపాయాలపై అనేక ఫిర్యాదులు వెల్లువెత్తడంలో ఇ-కేటరింగ్‌ను పరిచయం చేయనుంది. దీంతో రైల్వేల్లో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటున్నాయి.

## చేనేతను ఆదరించండి : ప్రధాని



**న్యూఢిల్లీ:** దేశప్రజలు చేనేతను ఆదరించాలని, నిత్య జీవితంలో చేనేత ఉత్పత్తిలను ఎక్కువగా వినియోగించాలని ప్రధానమంత్రి నరేంద్రమోడీ కోరారు. చేనేత రంగం అభివృద్ధికి దోహదపడాలని సూచించారు. చేనేత రంగం అభివృద్ధి చెందితే అసంఖ్యాక మంది కార్మికులకు ఉపాధి లభిస్తుందని చెప్పారు. అనేకమంది మహిళలు ఈ రంగంతో ముడిపడి ఉన్న నేపథ్యంలో మహిళా సాధికారతకు కూడా దోహదపడుతుందని అన్నారు. 'ఖాదీ ఫర్ నేషన్, ఖర్ ఫర్ ఫ్యాషన్' అన్నది మన స్ఫూర్తి మంత్రం కావాలన్నారు. ఆగస్టు జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ప్రధాని ట్వీట్లు చేశారు. చేనేత రంగానికి ప్రాధాన్యత ఇస్తామని, రోజువారీ జీవితంలో చేనేత ఉత్పత్తిలను అధికంగా వినియోగిస్తామని అందరూ ప్రతిజ్ఞ చేయాలని అన్నారు. ఈ రంగానికి గణనీయమైన తోడ్పాటు అందిస్తే గ్రామీణ ఆదాయం పెరుగుతుందని చెప్పారు. చేనేత ఉత్పత్తులకు గ్లోబల్ మార్కెటింగ్ కల్పించాల్సిన అవసరం ఉందని, దీని కోసం ఈ-ప్లాట్‌ఫారం నేతన్నలకు అన్ని సదుపాయాలు కల్పించాలని అన్నారు.


## క్లాసిఫైడ్స్

రాజధాని ప్రాంతంలో స్థలాలు, పొలాలు కొనదలచిన, అమ్మాలన్నా సంప్రదించగలరు.
దాదా : 9441754056, రాయపూడి
వి. రవిశంకర్ : 9989360960, విజయవాడ.
ఎస్‌కె నాగుల్ : 9912192112, తుళ్ళూరు
ఎన్. రామోహనరావు : 8801933160, మందడం.

**దాదా మెడికల్ ఫాన్సీ స్టోర్స్**
& జిరాక్స్ తీయబడును
సబ్‌స్టేషన్ సెంటర్, రాయపూడి, రాజధాని ప్రాంతం
కౌసర్ : 9989035143, రాయపూడి.

**ఖాజా ఖాదర్ రైస్ & జనరల్ స్టోర్స్**
సరసమైన ధరలకు అన్ని కంపెనీల బియ్యం
సబ్‌స్టేషన్ సెంటర్, రాయపూడి పోస్ట్, తుళ్ళూరు మండలం, గుంటూరు జిల్లా .
షేక్ జానీ, సెల్ : 9948450791

**వివాహ బంధం**
అన్ని కులముల, మతముల వారికి పెళ్లి సంభంధములు చూడబడును.
షేఖ్ జానీ : 9985394613
అయ్యప్పనగర్, విజయవాడ.

**REALESTATE**
అనంతవరం గ్రామంలో పూలింగ్‌లో లేనిది, దారి, నీటివసతికల 5 నుంచి 10 ఎకరముల పొలము కావలెను. సంప్రదించండి
9440662699

కంచికచర్ల,దొనబండ ఏరియాలలో 25 ఎకరముల పొలం కావలెను. ఫోన్ : 9676844442

**రేమండ్ టైలర్స్**
మెయిన్ బజారు, తుళ్ళూరు

**చంద్రిక ట్రేడర్స్**
సిమెంట్, ఐరన్, హార్డ్‌వేర్, ఎలక్ట్రికల్స్, సానిటరి వేర్ హోల్‌సేల్ అండ్ రిటేల్
రాయపూడి, తుళ్ళూరు మం. గుంటూరు జిల్లా.
ఫోన్ : 9908073516

**కె.జి.ఎన్ కార్ ట్రావెల్స్**
24 గంటలు కార్లు సప్లయ్ చేయబడును
ఫోన్ : 97040748420

సన్నిధి వెంకట పున్నారావు ,ఎల్ఐసి ఏజెంట్
కేరాఫ్ వైభవ్ డ్రస్సెస్
బ్యాంక్ రోడ్డు, తుళ్ళూరు
సెల్ నెం. 9848407935

స్వస్తిశ్రీ చాంద్రమానేన శ్రీ దుర్ముఖినామ సంవత్సరం

# నాడీ జ్యోతిష్యం

ఆకుల వేణునాథ్ సిద్ధాంతి
cell : 90324 50197

## 12 రాశుల ఫలితాలు ఆగస్టు 14 - 20

**మేషరాశి :** 07 నుండి 13 సం॥రాల వయస్సు వారికి ప్రతి విషయం ఆటంకాలు అవరోధాలు అష్టకష్టాలతో జీవితం నడుస్తుంది. అదృష్టలాటరీ యోగంలాగ కుటుంబ సభ్యులు పెద్దలు, స్త్రీ/భార్య బందుమిత్రుల సహకారంతో ముందుకు సాగుతారు. అంతర్గిత: అష్ట అవమాన భంగములు పొంది గొప్ప ఉచ్చస్థితి పొందుతారు దైవభక్తి క్రియలు చేయుటవల్ల నవగ్రహదాన్య దానాలు వల్ల అంతా మంచి జరుగును.

**వృషభరాశి :** 14 నుండి20 సం॥ల వయస్సు వారికి ఎంత కష్టాలు ఉన్న జీవితంలో మొండి ధైర్యసాహసాలతో ముందుకు సాగి కుటుంబ వ్యవస్థను రక్షించుకుంటారు. నిదానంగా బందుమిత్ర సపరివారం అందరు ఆకర్షణతో రక్షణ చేస్తారు.కావలసినంత వరకు ధనం ప్రాప్తి కలుగుతుంది. వివాహాది శుభకార్యాలు నెరవేరుతాయి. దైవభక్తి క్రియలు చేయుటవల్ల వల్ల సమస్యలు తొలగిపోతాయి.నవగ్రహదాన్యాల దానాలు ఇవ్వడం మంచిది.

**మిధునరాశి :** 20 సం॥ నుండి 26 సం॥ వయస్సు వారికి పౌరుష పరాక్రమంతో జీవితంలో ముందుకు సాగుతారు. తల్లి, తండ్రి, గృహ, అరోగ్య సమస్యలు సర్వం శత్రువులు చేతిలో ఉన్నట్లు భయందోళనలు కలుగుతాయి. అంతర్గిత: వృత్తి వ్యవహారాలు ప్రతి విషయంలో చికాకులు ఉంటాయి.ఇవి తొలగుటకు నవగ్రహ శాంతులు చేయుట వల్ల ఓదార్పు వివాహాది శుభకార్యాలు నెరవేరుటకు అవకాశం కావలసినంత వరకు ధనప్రాప్తి ఉంటుంది.

**కర్కాటక రాశి:** 27సం॥ నుండి 32 సం॥ వయస్సు వారికి అనేక టెంక్షన్స్‌లో సర్వసుఖాలు అనుభవింతురు కుటుంబ వ్యవస్థలో అందరు చేసే క్రియల వల్ల ఖర్చులు వల్ల సంతానం అభివృద్ధి కోసం చేయు కార్యక్రమాలు తలచుకొని ఆస్తులు ఉంటాయా రాబోయే కాలగమనం పరిస్థితుల రీత్యా భయందోళనలు పొందుతారు. అంతర్గిత: తల్లి, తండ్రి అరోగ్య సమస్యలు ఉంటాయి. నవగ్రహశాంతులు చేయుట వల్ల కొంత ఓదార్పు కలుగును.

**సింహరాశి:** 33సం॥ నుండి 39 సం॥ వయస్సు వారికి పూర్తి స్థాయిలో పౌరుష పరాక్రమంలో క్షత్రియునివలె ప్రకటించుకొనుట నడుచుట సర్వ సుఖసుబోగభాగ్యాలు అనుభవించును. అతిభోగం ప్రమాదకరంలాగ అస్తిపాస్తులు అన్నదమ్ములు వ్యవహారిక చికాకులు స్త్రీ, భార్య, సోదర, సోదరీమణులు అనుకూలత తక్కువ వాటలావాదేవి చిక్కులు ఉండవచ్చు అంతర్గత: తల్లి, తండ్రి, అరోగ్య సమస్యలు అష్ట అవమానభంగములు ఉండవచ్చును.

**కన్యరాశి:** 40సం॥ నుండి 45 సం॥ రాల వయస్సువారికి శారీరక మానసిక బలహీనతలు అనాలోచితం ప్రతి ఒక్కరితో వ్యతిరేకతలుతో జీవనపోరాటం అందరు శత్రువులాగ ఊహించుకొనుట ధనము కోసమే ప్రతి ఒక్కరు అన్ని నిర్ధారణ 100% అనేక జీవిత అనుభవాలు పొందుట సంతానం నుండి సమస్యలు ఆందోళన టెంక్షన్స్ నవగ్రహ దోషాలు శాంతులు చేయుట మంచిది అస్తిపాస్తులు చికాకులు ఉండవచ్చు.

**తులారాశి :** 46సం॥ నుండి 52 సం॥ రాల వయస్సు వారికి సర్వత్రా సర్వ సుఖ ప్రాప్తి అనుకోకుండా ప్రేమ, వివాహాది శుభకార్యాలు స్త్రీలు/ పెద్దలు ప్రతి విషయములో దినదినాభివృద్ధి అంతా లాభాలు కన్పించును. సంతానం విషయంలో అనేక మానసిక టెంక్షన్స్ గురి అగుట అర్థం కాని పరిస్థితులు ఉంటాయి. నవగ్రహ శాంతులు చేయుట మంచిది అన్ని రకాలుగా అంతా సంతోషముగా ఉంటుంది.

**వృశ్చికరాశి :** 53 సం॥ నుండి 58 సం॥రాల వయస్సు వారికి తల్లి, గృహ, వాహన, వృత్తి, వ్యవహారాలు లావా దేవిలులో అధికార ఒత్తిడులు అస్తిపాస్తులు అన్నదమ్ములు సోదరీలు ప్రతి ఒక్కరితో గవర్నమెంటు, సెంట్రల్ గవర్నమెంటు, సిబిఐ దాడులు ఎవరి స్థాయిని బట్టి వారికి అనేక మానసిక టెంక్షన్స్ అనుభవించుట ప్రేమ, వివాహాది శుభకార్యాలు జరుగుట అంతర్గిత: స్త్రీ/భార్య వల్ల లాభం కావలసినంత ధనప్రాప్తి కలుగును.

**ధనస్సురాశి :** 59 సం॥ నుండి 65 సం॥రాల వయస్సు వారికి ప్రేమ వివాహాది శు భకార్యాలు నెరవేరుట ప్రతి ఒక్కరి వల్ల లాభాలు అనుకూలతపొందుట అచితూచి ప్రతివిషయం అడిగి తెలుసుకొని శుభము అంటేనే ధనమును ఖర్చు చేయుదురు. అంతర్గత: తల్లి,తండ్రుల అరోగ్య సమస్యలు ఉండవచ్చు అస్తి పాస్తులు చికాకు ఉండవచ్చు.గుట్టుగా ప్రతి విషయం సానుకూలంగా మార్చుకొందుతారు.

**మకరరాశి :** అవమాన భంగములు జీవితం శత్రువుల చేతిలో ఇరుకున్నట్లు ఉండుట ప్రతి మాట పెడ అర్థం చేసుకొనుట. ఎతైన ప్రదేశాల నుండి పడిపోవుట ప్రాణగండములు రాజకీయ నాయకులకు చాలా జాగ్రత్తలు పాటించుట మంచిది విమానాలు. హెలికాప్టర్స్ ప్రమాణాలకు దూరంగా ఉండుట మంచిది. 65 నుండి 72 సం॥ వయస్సు వారు కూడా చాలా జాగ్రత్తలు పాటించుట అరోగ్య సూత్రాలు పాటించుట మంచిది అంతర్గత: ఆస్తులి విషయంలో ఆందోళనలు ఉండుట ఇది అది అనాది లేకుండా ప్రతి విషయంలో జాగ్రత్తలు పాటించుట మంచిది.సిబిఐ దర్యాప్తులు గురి అవవచ్చు జులై.అగష్టు నెలలు అసలు అశ్యవశ్యత ఉంటుంది. యోగం అష్టదరిద్ర్యాల వెంటాడుతున్నట్ల ఉండవచ్చు అతి జాగ్రత్తలు మంచిది.

**కుంభరాశి:** ఆందోళన ఆతురత,మాటలతో చలామణి చేయుదురు సర్వసుఖ సౌఖ్యములు అనుభవింతురు. అభివృద్ధి గుర్తింపు లేకుండుట సన్యాసయోగంలో రాజు/రాణి యోగం అనుభవించుట సంతాన విషయంలో వివాహాది శుభకార్యాలు నెరవేరుట భార్య, భర్తలలో ఒక్కరికి దినదినాభివృద్ధి సర్వసుఖ సౌఖ్య ప్రాప్తి అనుభవింతురు. వృత్తి యందు చికాకులు గుర్తింపు లేకపోవుట జరుగును.

**మీనరాశి :** 0 నుండి 6 సం॥ ల వయస్సు వారికి గృహ అలంకరణ నిమిత్తం ఖర్చులు ఇష్ట వస్తువు లభించుట వివాహాది శుభ కార్యాములు నెరవేరును. వృత్తియందు అధికారులు ఒత్తిడి అలసటలు నరాల బలహీనం, భార్య/భర్త అంతర్గత: ఆందోళన ఆతురత, ధైర్యంగా సమస్యలు పోరాటం. ఆవుల వలయంలో కూరుకుపోవుట రోటేషన్ లైఫ్ జీవిత భారం గమనం చేయును.

# ఆహారాన్ని వండితే ఏమౌతుంది?

## ఆరోగ్యం


డాక్టర్. మంతెన సత్యన్నారాయణ

స్థూలమైన మన శరీరము ఆహారముతో తయారుచేయబడింది. ఆహారములోని రకరకాల పోషక పదార్థాలు ఈ శరీరంములోని వివిధ అవయావాల తయారీకి ఉపయోగపడతాయి. ఈ శరీరాన్ని మనం ప్రతి రోజూ వాడుకుంటూ తరుగుదలను ఆ రోజు మంచి ఆహారం ద్వారా పూరిస్తుంటే శరీరంలోని అవయవాలు అలసట లేకుండా సవ్యంగా పనిచేస్తూ ఉంటాయి. కారును ప్రతిరోజూ నడుపుతూ ఉంటే ఆయిలు, గాలి, నీరు, ఇంజన్ ఆయిల్ మొ॥నవి ఎంతో కొంత తరుగుతూ ఉంటాయి, మనం వాటిని మళ్ళీ భర్తీ చేస్తూ ఉంటాము. మన శరీరంలో ఏ రోజూ వచ్చిన తరుగుదలను ఆ రోజు సరిగా పూర్తిస్తున్నామా? పూరిస్తే శరీరానికి లోపాలున్నట్లు, మనం ప్రతిరోజు మన శరీరానికి అందించే ఆహారం అదేమరి. అర్థం కాలేదా? అదే ఉడికిన ఆహారం, ఈ ప్రకృతిలో ఈ మనిషితప్ప ఏ ప్రాణీ ఆహారం యెక్క సహజరూపాన్ని మార్చి, ఉడికించి తినే ప్రయత్నం చేయడం లేదు. అందుచేతనే వాటికి కళ్ళు, కాళ్ళు, కీళ్ళు, కండరాలు, నరాలు చివరకు అన్ని అవయవాలు సవ్యంగా ఆయుష్షు ఉన్నంతవరకూ పూర్తిగా పనిచేస్తున్నాయి. అంటే అవి తీసుకునే ప్రకృతి సిద్ధమైన ఆహారంలో, ఆ జీవి ఏ రోజు అవసరాలు ఆ రోజు తీర్చబడుతున్నాయి. ప్రకృతి సిద్ధమైన ఆహారం మన శరీర అవసరాలకు కావలసిన సకల పోషక పదార్థాలు ఏ పాళ్ళలో ఉండాలో, ఏ స్థితిలో ఉంటే శరీరం గ్రహించగలదో ఆ రూపంలో కలిగి ఉండి మనం తినడానికి అనువుగా రకరకాల రుచులతో, రకరకాల రూపాలతో రూపొందించబడినది. నాగరికత పెరిగాక మనం సదుపాయం కొరకు వండుకోవడం ప్రారంభించాము. వంట వల్ల వచ్చే సదుపాయము కేవలం నోటికి, నాలుకకు, మాత్రమే గదా! ఈ రెండు అవయవాలు సంతోషించినా బారెడు శరీరం మాత్రం అవస్థ పడుతూనే ఉన్నది. దేనినైనా కాల్చడం, బూడిద చెయ్యిడం, నాశనం చెయ్యిడం అగ్నికున్న గుణాలు. మనల్ని పెంచి పోషించవలసిన ఆహారాన్నే మనం అగ్నికి సమర్పిస్తుంటే, చివరకు అందులో మన అవసరాలు ఇంకా ఏమి మిగిలి ఉంటాయి. దాన్ని తింటే మన శరీరానికొచ్చే లాభమేమిటి? ఆహారాన్ని వండడం వల్ల, అందులో ఉండే ఎన్‌జైమ్‌లు పూర్తిగా నశిస్తాయి. విటమిన్లు మూడువంతులు ఆవిరి అయిపోతాయి. ప్రాణశక్తులు, జీవశక్తులు నశిస్తాయి. ఆహారంలో ఉండే తేలిగ్గా జీర్ణమయ్యే స్థితి మారిపోతుంది. మాంసకృత్తులు, క్రొవ్వు పదార్థాలు రూపాంతరం చెంది శరీరానికి భారంగా మారతాయి. పైగా ఆహారంలో ఉండే రోగనిరోధక శక్తి అంతా పోయి రోగాన్ని పెంచే శక్తిగా మారుతుంది. ఇన్ని విధాలా మైనస్ పాయింట్లున్న ఆహారాన్ని రోజుకి 3,4 సార్లుగా తింటూ జీవితంలో ప్లస్ గా (ఆరోగ్యంగా) బ్రతకాలని కోరుకుంటున్నారు. ఉడికిన ఆహారము అంటే మైనస్ ఆహారం. అందుకే దీనిని నెగెటివ్ ఫుడ్ అని అనవచ్చు. ప్రకృతిసిద్ధమైన ఆహారము అంటే ప్లస్ ఆహారము. దీనిని పాజిటివ్ ఫుడ్ అని అనవచ్చు. మన ఆరోగ్యం పెరగాలన్నా, తరగ్గాలన్నా మనం తినే ఆహారాన్ని బట్టి ఉంటుంది. ఆహారాన్ని వండితే ఎంత నశిస్తుందనేది ఇంకొక ఉదాహరణ ద్వారా చెబుతాను. మనం సంవత్సరానికి సరిపడా సరుకులు తెచ్చుకుని, ఎండాకాలంలో రెండు రోజులపాటు వాటిని బాగా ఎండలో ఎండనిచ్చి, డబ్బాలో దాచుకుంటే మళ్ళీ వచ్చే సం॥ వరకు పుచ్చకుండా నిలవ ఉంటాయి. ఆ సరుకులను ఎండలో పెట్టడం బదులుగా మూకుడులో దోరగా (60–70 డిగ్రీలు) వేయించి నిలువ చేయండి. అవి 10, 15 రోజులలో మెత్తబడి వెంటనే పుచ్చిపోతాయి. రైతుల పొలాన్ని నారుపోసేముందు గింజలను ఎండబెట్టి, ఆ తరువాత మొక్క గట్టుకుంటారు. గింజలను ఎండకు బదులుగా 60–70 డిగ్రీలు వేడిచేసి నారుపోస్తే ఒక్క గింజ కూడా మొక్కకు నోచుకోదు. ఆ కొద్ది వేడికే ఆ గింజలోని ప్రాణశక్తులు, జీవ పదార్థాలు అంత నశిస్తుంటే, మనం రోజూ వండే, వంటల్లో, వేయించుకునే వాటిల్లో మన కొరకు అగ్నిహోత్రుడు ఏమన్నా మిగుల్చుతాడా? మనం కూరలను వండకునేటప్పుడు అవి సుమారు 100, 110 డిగ్రీలు వేడిచేయబడితే, నూనెలో వేయించినా, నూనెలో దేవినా ఆ పదార్థం 300 డిగ్రీల వేడికి గురిచేయ బడుతుంది. ఇలాంటి ఆహారాన్ని తినబట్టే, అవసరాలను కావలసిన పోషక పదార్థాల అప్పుకోసం శరీరం ఎదురు చూస్తోంది. దాన్ని నివారించడానికి వైద్యులు వాటికి సంబంధించిన మందు బిళ్ళలను (కాల్షియం బిళ్ళలు, విటమిన్ బిళ్ళలు, మినరల్స్ మొ॥వి) ప్రతి రోగికి తప్పనిసరిగా వాడమని చెప్పుచున్నారు. ఆ విటమిన్ల లోపాన్ని నివారించుకోవాడమని మందులు మ్రింగాలని తెలుస్తుంది. కానీ మంచి ఆహారాన్ని తిననందుకు నాకీలోపం వచ్చింది, ఇకనైనా తప్పనిసరిగా తిందాం అని మాత్రం తెలియడం లేదు. కనీసం రోగం వచ్చాకైన తెలియాలిగదా! నాకు అది కావాలి, నాకు ఇది కావాలని శరీరం రోగం రూపంలో ప్రాధేయ పడుతున్నది గదా! అయినా దాని గోడు వినియోగించుకోకపోతే శరీరం ఏమి చేస్తుంది. నష్టం మనకే గదా! అనుభవించాల్సింది మనమే గదా! కాబట్టి ప్రకృతి మన కొరకు అందించిన ఆహారాన్ని (సూర్యుడు వండిన ఆహారాన్ని) ప్రతి రోజూ తినడానికి మళ్ళీ మనం అలవాటు పడితే, ఈ శరీరానికి మంచి రోజులు మళ్ళీ తిరిగి వస్తాయి. రేపటి నుండి నూటికి నూరు శాతం వంట మానెయ్యండి అంటే ఈ పుస్తకాన్ని చదవడం ఇక్కడితో ఆపేస్తారు. చివరికి మొత్తానికే మొండికేస్తారు. అందుచేత, కాస్త రాజీపడదాం. ఏమిటంటే రేపటి నుండి కనీసం 50,60 శాతమన్నా వండకుండా ప్రకృతిసిద్ధమైన ఆహారాన్ని యథావిధిగా తినండి. క్రమేపీ 75 శాతం సహజాహారాన్ని తినడానికి అలవాటు పడవచ్చు. అవకాశమొచ్చినప్పుడు పూర్తిగా రోజంతా సూర్యాహారాన్నే తినండి. ఇలాంటి మంచి పనిచేసి మనల్ని మనమే రక్షించుకుందాం.

# సమస్యకు పరిష్కారం జరిగే వరకు పోరాడుతాం!

## వెంకటేశ్వరరాజు,కొండరాజు

**తాళం హనుమంతరావు,ఉండి(రా.వా) :** కుమ్మరకోడు,ములగకోడు పరిధిలో ఉన్న 96 ఎకరాల వ్యవసాయభూమికి నీరందక పోవడంతో వాటినితవ్వి బాగుచేస్తూన్న ప్రోక్లేన్ సీజ్‌చేసి అధికారులు ప్రజాప్రతినిధులు ద్వంద్వ వైఖరిని ప్రదర్శించితే చూస్తూ ఊరుకోమమని మాకు న్యాయం జరిగేవరకు ఇక్కడే నిరసన చేస్తామని వెలివర్రు మాజీసర్పంచ్ పొత్తూరి వెంకటేశ్వరరాజు,మాజీ వైస్ ప్రెసిడెంట్ ముదునూరి కొండరాజు తెలిపారు. స్థానిక ఇరిగేషన్ కార్యాలయం వద్ద సుమారు 100మంది రైతులతో దర్నా నిర్వహించారు. ఈసందర్భంగా వెంకటేశ్వరరాజు, కొండరాజు మాట్లాడుతూ. కుమ్మరకోడు, ములగ కోడు పంటబోదులు మెరక అవ్వడంవలన దిగువనున్న పంటపొలాలుకి నీరందడంలేదని అధికారులకు, ప్రజాప్రతినిధులకు మొర పెట్టుకున్నా ఫలితం లేదని అందుకే రైతులు స్వచ్ఛందంగా ప్రోక్లేన్‌తో బోదులను బాగు చేస్తున్న సమయంలో అధికార పార్టీ నేతలు రాజకీయ బలంతో అధికారులును పంపించి మిషన్లును సీజ్ చేయించారని వాపోయారు. బడారైతులు అయిన ఆక్వాసాగుకు నీరందిస్తూ సన్నాచిన్నాకారు, వరి రైతులకు ద్రోహం చేస్తూన్నారని ధ్వజమెత్తారు. 96 ఎకరాల వరిసాగుకు నీరందక రైతులు విలవిలలాడుతుంటే పాందువ్వ, పాందువ్వ ఖండ్రిక, ఖండ్రికగూడేం, ఉణుదుర్రు,మొదలగు ప్రాంతాల్లో అక్రమచెరువులు తవ్వకుంటూ వందాలది ఎకరాలకు ఆక్రమంగా ఇంజన్లుసహాయంతో నీరుతోడుకుంటూన్న ఈ అధికారులు ప్రజాప్రతినిధులు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. ఈవిషయంపై ఇరిగేషన్ ఎఇని విలేఖర్లుప్రశ్నించగా వెలివర్రు నీటిసంఘం డైరక్టర్ ముదునూరి భీమరాజుమరియు గ్రామస్తులు పిర్యాదుమేరకు ఇఇశ్రీనువాసరావు, మిషన్లను సీజ్‌చేయమని అదేశాలు జారీ చేశారని అందుకే ప్రోక్లేన్‌ను సీజ్ చేయడం జరిగిందని వారు తెలిపారు. డ్రైన్లుబాగుచేయడం వలన నష్టమేంటి అని ప్రశ్నించగా పంటబోదులోనినీరు ఉండిపరిదిలో ఉన్నపోలాలుకు కాకుండా యండగండిపరిదిలోఉన్న పోలాలుకు వెళుతుందని అందుకు కొంతమంది రైతులు అంగీకరించడంలేదని, ఈతవ్వకాలకు ఎలాంటి ముందస్తు అనుమతులులేవని వారు బదులిచ్చారు. ఈకార్యక్రమంలో ముదునూరి సుబ్బరాజు, రంగరాజు, వీర్రాజు, 100 మందిరైతులు పాల్గొన్నారు.


ఉండి ఇరిగేషన్ కార్యాలయం వద్ద దర్నా చేస్తున్న నాయకులు, రైతులు

# ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయాలి!

## ఎమ్మెల్యే శివరామరాజు

**తాళం హనుమంతరావు, ఉండి(రా.వా) :** ప్రజాస్వామ్యంలో అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయాలని ఉండిఎమ్మెల్యే వేటుకూరి వెంకటశివరామరాజు అన్నారు. పంచాయతీ పరిధిలో ఉన్న చిక్కాలవీరన్న నగర్‌కాలానీలో 10లక్షలవ్యయంతో నిర్మించనున్నా సిసిరోడ్లుకు ఎమ్మెల్యే శివ శంకుస్థాపణ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే శివరామరాజు మాట్లాడుతూ చంద్రన్నబాట పథకంద్వారా నియోజకవర్గంలోని అన్ని మట్టిరోడ్లును త్వరలో గ్రావెల్ రోడ్లుగానూ, భవిష్యత్తులో రెండుసంవత్సరాల్లో సిసి రోడ్లునిర్మిస్తామని ఎమ్మెల్యే శివ హామీఇచ్చారు .సిసిరోడ్లు నిర్మానంతోపాటు అండర్‌గ్రౌండు డ్రైనేజీ నిర్మాణం కూడ వెనువెంటనే జరుగుతోందని పేర్కున్నారు. ప్రజలు ఏ అభివృద్ధికోరి మనకు గెలిపించారో దానిని నూరుశాతం సంపూర్ణ అభివృద్ధిచేసి వారిమన్ననలను పొందాలని వారు తెలిపారు. రానున్న రోజుల్లో నియోజక వర్గంలోని అన్నిగ్రామాలను సంపూర్ణ అభివృద్ధిచేస్తానని ఆయన హామీఇచ్చారు. ఈకార్యక్రమంలో ఎంపిపి దలియాలక్ష్మి, జెడ్పిటీసి కరిమెరకవెంకట సత్యతులసి, వైస్‌ఎంపిపి మంతెనకృష్ణకుమారి, ఉండి సర్పంచు ముదునూరి విజయ,మండలపార్టీ అధ్యక్షులు జుత్తిగశ్రీనువాసరావు, ఎఎంసీ చైర్మన్ కొత్తపల్లిగోపాలకృష్ణంరాజు, సాగిరాజు సాంబరాజు, ముదునూరి కృష్ణంరాజు,కట్టారాంబాబు, కునుకుశ్రీనివాసరావు, కరిమెరక శ్రీనివాసరావు మోపిదేవినాగెనువాసరావు తదితరులు పాల్గొన్నారు.


ఉండి చిక్కాల వీరన్న కాలనీలో సీసీ రోడ్లకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే శివరామరాజు


### ప్రభుత్వం ఏర్పాటుచేసిన జనరిక్‌మందులను అందరు వినియోగించాలి...


**తాళం హనుమంతరావు, ఉండి(రా.వా) :** రాష్ట్రప్రభుత్వం ఏర్పాటు చేసిన జనరిక్ మందులదుకాణాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఉండిఎమ్మెల్యే వేటుకూరి వెంకటశివరామరాజు సూచించారు. స్థానిక చిన్నవంతెన సెంటర్‌లో ఉన్న శ్రీఅభయాంజనేయ స్వామిపెద్ద విగ్రహనికి ఎదురుగా ఏర్పాటుచేసిన జనరిక్ మందులషాపును ఎమ్మెల్యే శివరామరాజు ప్రారంభోత్సవం చేశారు. ఎమ్మెల్యే శివరామరాజుమాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఈమందులను అందరూసద్వినియోగం చేసుకోవాలనివారు అన్నారు. తక్కువ ధరలకు అన్ని మందులు ప్రజలకు అందుబాటులో ఉంటాయన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపి దలియాలక్ష్మి, జెడ్పిటీసి కరిమెరక వెంకటసత్యతులసి,మండలపార్టీ అధ్యక్షులు జుత్తిగ శ్రీనువాసరావు, ఎఎంసీ చైర్మన్‌కొత్తపల్లి గోపాళకృష్ణంరాజు, ఉండిసర్పంచు ముదునూరి విజయ కృష్ణంరాజు,సాగిరాజు సాంబరాజు, కునుకు శ్రీనువాసరావు, మోపిదేవినాగ శ్రీ శ్రీనివాసరావు,కరిమెరక శ్రీనివాసరావు,అనంతలక్ష్మి, సుజాత,రాజేష్ అధికారులు ప్రజాప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.


ఉండిలో జనరిక్ మందుల షాపుకు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

# రుచికి శుచికి కేరాఫ్ అడ్రస్





**రాజధాని ప్రతినిధి, మందడం :** మర్యాదరామన్న ఇది సినిమా పేరు కాదు రాజధాని ప్రాంతం మందడంలో నూతనంగా నెలకొల్పిన హోటల్ పేరు...రుచికరంగా తయారు చేసే వెజ్,నాన్ వెజ్ వంటలు మాప్రత్యేకతని హోటల్ యజమానులు శేషు,ప్రదీప్‌లు తెలిపారు. అమరావతి రోడ్డులో ఏర్పాటు చేసిన ఈ రెస్టారెంటులో ఉదయం టిఫిన్లతోపాటు సాంప్రదాయక శాఖాకార వంటలు, ధమ్‌బిర్యానీ, చికెన్‌ఫ్రై వంటి మాంసాహారాలు ఇక్కడ భుజించవచ్చని. ఉచిత హోం డెలివరి సౌకర్యం ఉందన్నారు. కస్టమర్లను సంతృప్తిపరచడానికే అధిక ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు.

# కృష్ణా పుష్కరాలకు గేట్‌వే 'అల్పాహార విందు'

**రాజధాని ప్రతినిధి, విజయవాడ :** తరచుగా రకరకాల ఫుడ్ పెస్టివల్స్ నిర్వహించే తాజ్ గేట్‌వే పుష్కరాలకు శాఖాహార అల్పాహారాన్ని అందిస్తోంది. నయా ఇడ్లీ, కారం ఇడ్లీ, పన్నీర్ దోశ,కుట్టుపరాటా, మసాల దాల్ వడ, పుదీనవడ, వెజిటబుల్ కట్‌లెట్, వెజిటబుల్ పోహ, మసాల దోశ, ఊతప్పం, పెసరట్టు, పూరీ, అలూ బోండ, పునుగులు, మైసూర్ బజ్జీ, పెరుగువడ, సేమ్యాబాత్, టొమాటో బాత్, నూడిల్స్, మంచూరియాలను సీనియర్ చెఫ్‌లు బ్రహ్మజీ, సూర్యనారాయణల ఆధ్వర్యంలో నోరూరించే రుచులతో తయారు చేస్తున్నారని గేట్‌వే సేల్స్ మేనేజర్ షబుల్ హసన్ తెలిపారు.




# పాక్‌లో భారతీయ మీడియాకు అవమానం

## 'సార్క్' గేటు బయట కూడా నిలబడనివ్వని వైనం

**న్యూఢిల్లీ :** ఇస్లామాబాద్‌లో జరిగిన సార్క్ హోంమంత్రుల సమావేశాన్ని కవరేజికి వెళ్లిన భారతీయ మీడియా ప్రతినిధులకు అవమానం ఎదురైంది. సభావేదిక గేటు వెలుపల నిలుచునేందుకు కూడా వారిని అనుమతించలేదు. కేంద్ర హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్ రాక, పాక్ మంత్రితో ఆయన కరచాలనం దృశ్యాల్ని భారతీయ కెమేరాకు చిక్కని వ్వకుండా చేశారు. లోపలికి కాదు కదా గేటు బయట నిలుచునేందుకు కూడా భారతీయ మీడియాకు అనుమతి లేదని పాక్ అదికారులు స్పష్టంచేశారు. మంత్రుల రాకను కెమేరాల్లో బంధిస్తున్న పాకిస్థాన్ మీడియాతో పాటు తమ కెమేరాలతో సిద్ధంగా ఉన్న భారతీయ ప్రతినిధులను వెంటనే అక్కడ నుంచి వైదొలగాలంటూ పాక్ అధికారులు సూచించారు. భారతీయ కెమేరాలకు ఒక్క ఫోటోగానీ, వీడియోగానీ దక్కనివ్వకుండా చూసుకోవాలంటూ తమ జూనియర్లకు ఆదేశాలు జారీచేశారు. మఫ్టీలో ఉన్న పోలీసులు భారతీయ మీడియా ప్రతినిధులను చుట్టుముట్టారు. ఒక్క ఫోటో కూడా తీయకుండా చేశారు. దీంతో అక్కడ ఆందోళనకర వాతావరణం నెలకొంది. దూరదర్శన్ కెమేరా పర్సన్ జయశ్రీపురీ, ఏఎస్‌ఐకు చెందిన అజయ్ కుమార్ శర్మలను అడ్డగిస్తున్న పాక్ అధికారుల వైఖరి భారత్‌కు చెందిన సీనియర్ దౌత్యాధికారి ఖండించారు. ఆయన జోక్యంతో వారి మధ్య వాగ్వివాదం జరిగింది. భారతీయ మీడియాను అనుమతించేది లేదంటూ పాక్ అధికారులు ఖరాఖండిగా చెప్పారు. సార్క్ ప్రోటోకాల్ ప్రకారం ప్రారంభ ప్రసంగానికి మీడియాకి అనుమతి ఉంది. అయినా భారతీయ మీడియా విషయంలో అది జరగలేదు. ఈ కార్యక్రమాన్ని కరవ్ చేసేందుకు ఇస్లామాబాద్ వీసాలు పొందిన ఆరుగురు మీడియా ప్రతినిధులను సైతం లోనికి వెళ్లనీయలేదు. పాకిస్థాన్ ప్రధాని నవాజ్ షరీఫ్ హాజరైన ప్రారంభ వేడక కవరేజికి అనుమతించలేదు. సమావేశం జరుగుతుండగా న్యూఢిల్లీకి ఫోన్లు చేసేందుకు రాజ్‌నాథ్ సింగ్ ఎనిమిది సార్లు వాష్‌రూమ్‌కు వెళ్ళినట్టు పాకిస్థాన్ సంస్థలు ప్రచారం చేశాయి. వాస్తవానికి రాజ్‌నాథ్ సమావేశం ప్రారంభానికి ముందు, ముగింపు తర్వాత రెండుసార్లు మాత్రమే సమావేశ మందిరం వెలుపల ఉన్న వాష్‌రూమ్‌కు వెళ్లారు. ఆయనకు ఫోన్ వెంట పెట్టుకోరు. అవసరమైనప్పుడు సహచరుల మొబైల్ వాడుతుంటారు.

# పాఠకులకు 70వ 'స్వాతంత్ర్య దినోత్సవ' శుభాకాంక్షలు


మాస్టర్: ఎస్.ఎమ్. జాని
SM STYLE FOR MEN
స్టైల్ ఫర్ మెన్
తుళ్లూరు. THULLURU
సెల్: 9440307123

ఫయాజ్ ఎలక్ట్రికల్ వర్క్
Sk.Kalam
షేక్ కలాం
9440521023
పంజా సెంటర్, రాయపూడి, తుళ్లూరు మండలం, గుంటూరు జిల్లా.

నేటి మన ఈ స్వాతంత్ర్య సంబరం
ఎందరో వీరుల త్యాగఫలం

జొన్నలగడ్డ మనోజ్ కుమార్
సెల్ : 7382371111, 9640811333
సాయి గణేష్ ట్రేడర్స్
అడ్రస్సు : యన్.టి.ఆర్ సర్కిల్, మెయిన్ రోడ్, అమరావతి-522503.
E mail : sgtvelagapudi@gmail.com
SAI GANESH TRADERS

షేక్. మజీదు
సెల్: 7095880828
బిస్మిల్లా
పెయింటింగ్ వర్క్స్
బిల్డింగ్ పెయింటింగ్స్ (ఆల్‌టెక్, బిర్లావాల్‌కేర్)
వుడ్ స్ప్రే పాలిష్
డోర్స్ పెయింటింగ్
హౌస్ పెయింటింగ్
వుడ్ పెయింటింగ్
రాయపూడి గ్రామము, తుళ్లూరు మం, గుంటూరు జిల్లా

Proprietor షేక్ ఖాజా
సెల్: 9553741230
Ram Technician 9505974648, 9553743070
న్యూ స్టార్ రిఫ్రిజిరేషన్ & ఎలక్ట్రికల్ వర్క్స్
రాయపూడి, గుంటూరు జిల్లా.
ఫ్యాన్లు, మిక్సీలు మరియు అన్ని రకముల మోటార్లు రివైండింగ్ చేయబడును

8142448696
9533646586
లేటెస్ట్ ట్రెండ్
Purlely For Men
All Brands Are Avaliable
Opp SBI Bank
College Road Thulluru

'రాజధాని వార్తలు' పాఠకులకు స్వాతంత్ర్య దినోత్సవ
శుభాకాంక్షలు
రియల్‌టర్స్
అల్లా భాషా 9441754056 ఎండి ఆదమ్

SK.జాని
రేమాండ్స్ టైలర్స్
జెంట్స్ అన్ని మోడల్స్,
స్పెషల్ టైలరింగ్, చేయబడును.
అడ్రస్:కాలేజీరోడ్డు తుళ్లూరు,ఫోన్:9492470426

శ్రీ విజయలక్ష్మీ జనరల్ స్టోర్సు
చందోలు సత్యనారాయణ
మెయిన్ రోడ్డు, తుళ్లూరు.
సెల్: 94414 11432

పులపాటి రాజేంద్రప్రసాదు
సెల్: 99480 04405

వి.ఎస్.ఆర్. జనరల్ స్టోర్స్
సెల్: 9441128030
షాపు: 08645-244461

ప్రొ: Sk.షరీఫ్
Sk.బాజీ
97038 14862
95024 26459
స్టార్ రిఫ్రిజిరేషన్ & ఎలక్ట్రికల్ వర్క్స్
ఫ్యాన్లు, మిక్సీలు మరియు అన్ని రకముల మోటార్లు రివైండింగ్ చేయబడును.

Nallamolu Madhu
9705505854
లలిత జ్యూయలర్స్
BIS 916 హాల్‌మార్క్
(BIS HALL MARK SHOW ROOM IN THULLUR MANDAL, GUNTUR DIST.)
91.6 KDM, 22Ct. Gold Ornaments & Silver Articles Own Making Order Suppliers
కాలేజ్ రోడ్, తుళ్లూరు, గుంటూరు జిల్లా. సెల్ : 93905 74888

LIC
ఎల్.ఐ.సి & పోస్టల్ ఏజెంట్
C/o వైభవ్ డ్రస్సెస్
బ్యాంకు రోడ్ - తుళ్లూరు
ల్యాండ్ -08645-244484, సెల్: 98484 07935
తల్లం వెంకట మహాత్మాగాంధి
తుళ్లూరు

కోలా శ్రీనివాసరావు
కొండలరావు
మాదాసు మణికంఠ
9908073516
9705635476
8686686892
శ్రీ చంద్రిక ట్రేడర్స్
సిమెంట్, ఐరన్, హార్డ్‌వేర్, ఎలక్ట్రికల్స్, శానిటరీ వేర్ హోల్‌సేల్ & రిటైల్
రాయపూడి, తుళ్లూరు మం., గుంటూరు జిల్లా.

Biryanis and more..!
# 40-1-52/2, Opp: HDFC Bank, Sainag Commercial Complex, M.G.Road, Near Benz Circle, Vijayawada-12.
Ph: 0866-2492122
www.biryanis.com
Door Delivery: 703 220 22 22

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
ఖాజా ఖాదర్ రైస్ & జనరల్ స్టోర్స్
ప్రొ: షేక్ జానీ,
ఫోన్: 9948450791
9492660791
9603990791
చిరునామా: బస్‌స్టేషన్ సెంటర్, రాయపూడి పోస్ట్, తుళ్లూరు మండలం, గుంటూరు జిల్లా.

Muhammadia High School
English Medium
#39-5-74, Masjid Street, First Right, Labbipet, Vijayawada - 10.
Ph: 0866-6614111, 6624111.

SK. SUBHANI
Ph : 97040 74820
96529 21786
89780 03229
24 గంటలు కార్లు సప్లయి చేయబడును
K.G.N. Car Travels
Rayapudi, Near Andhra Bank, Tulluru (mandalam), Guntur.

జయలక్ష్మి గ్రూప్
అనతి కాలంలోనే పాఠకుల మన్ననలు పొందుతున్న మా 'రాజధాని వార్తలు' పత్రికకు 70వ స్వాతంత్ర్య దినోత్సవ
శుభాకాంక్షలు
asianpaints
డీలర్స్ : రామ్‌కో సిమెంట్స్, ఏషియన్ పెయింట్స్, సూర్యా సెమ్, గోల్డ్‌మెడల్, సిరా, టాటా వాల్‌కేర్

70 వ స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు
కొయ్యలగూడెం
తెలుగుదేశం పార్టీ కుటుంబసభ్యులకు, ప్రజలకు, రైతు సోదరులకు స్వాతంత్ర్య దినోత్సవం శుభాకాంక్షలు.
పారేపల్లి రామారావు
పోలవరం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, బయ్యన్నగూడెం

70 వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
కొయ్యలగూడెం
ప్రజలకు, తెలుగుదేశంపార్టీ కుటుంబ సభ్యులకు... అధికారులు, ఉద్యోగులకు శుభాకాంక్షలు... స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తి దేశ,రాష్ట్రాభివృద్ధికి అందరూ పునరంకితం కావాలని ఆకాంక్షిస్తున్నాం...
గంగిరెడ్ల మేఘలాదేవి

కోటేశ్వరరావు
OK టైలర్స్
లేడీస్ అండ్ జెంట్స్ టైలరింగ్, జిగ్‌జాగ్ చేయబడును.
అడ్రస్:మెయిన్ బజార్, కన్యకాపరమేశ్వరి సత్రం ఎదురు, తుళ్లూరు.

# రూ1.03 కోట్లతో మంచినీటి ఫిల్టర్‌బెడ్ పనులకు శంకుస్థాపన

**తాళం హనుమంతరావు, ఉండి(రా.వా)** కోటి మూడు లక్షల రూపాయల నిధులతో మహదేవపట్నం మంచినీరు ఫిల్టర్‌బెడ్ పనులకు నర్సాపురం పార్లమెంటుసభ్యులు గోకరాజు గంగరాజు, ఉండిఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివ రామరాజులు శంకుస్థాపనచేశారు. ఈసందర్భంగా ఎంపి గంగరాజు మాట్లాడుతూ. తాను దత్తత తీసుకున్న మహదేవపట్నంను సంపూర్ణ అభివృద్ధి జరిపినతరువాత మరోరెండుగ్రామాలను దత్తతతీసుకుంటానని పేర్కొన్నారు.

మహదేవపట్నంలోని రోడ్లు, మరుగుదొడ్లు, డ్రైనేజీ, వీదిలైట్లు, పాఠశాలలు అన్ని సంపూర్ణఅభివృద్ధి చేసానని, మిగిలిన గ్రామాలను కూడా త్వరలోనే అభివృద్ధి జరుపుతామని తెలిపారు. ఉండి ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివ రామరాజు మాట్లాడుతూ ఎన్ఆర్‌డిడబ్ల్యూపి నిధులునుండి 103 లక్షలనిధులతో మంచినీరు ఫిల్టర్‌బెడ్ అభివృద్ధి పనులకు ఎంపిగంగరాజు శంకుస్తాపన చేశారని తెలిపారు. మహదేవపట్నంలో ఎంపి నిధులనుండి 83లక్షలు, పంచాయతీ నిధులు 17లక్షలరుపాయులుతో సిసిరోడ్లు నిర్మాణం జరిగిందన్నారు. రాబోయే రెండు సంవత్సరాల్లో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో నడుపుతామని ఆయన హామీఇచ్చారు. నియోజకవర్గంలోని ప్రతీగ్రామంలోను సిసిరోడ్లు, రెండు పూటలు త్రాగునీరుఅందించడము మొదలగు పనులకు కార్యాచరణ చేస్తూన్నామని తెలిపారు. ఆగ్రామసర్పంచ్ జుత్తిగ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎంపి గంగరాజు, శివరామరాజు యుద్ధప్రాతి పదికన మాగ్రామాన్ని అభివృద్ధి చేయడం, వీరి హయంలో నేను సర్పంచుగా ఉండడం నా అదృష్ణమని వారంటున్నారు. 200 టాప్ కలెక్షన్‌లుఉన్న మాఊరిలో ఈరోజు 2000 టాప్‌కలెక్షన్‌లు ఇచ్చేమని దీనికి మాగ్రామం తరుపున ఎంపి ఎమ్మెల్యేలకు అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపిపి దలియాలక్ష్మి, ఎఎంసీ చైర్మన్ కొత్తపల్లిగోపాళకృష్ణంరాజు, ఆర్‌డబ్ల్యూఎస్‌డిఇ గిరిబాబు, వేగేశ్న అనంతలక్ష్మి, సుజాత, సుబాష్‌రాజు, కొమ్మనసాగబాబు, జుత్తిగనాగరాజు అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.


శంకుస్థాపన కార్యక్రమంలో ఎంపీ గోకరాజు, ఎమ్మెల్యే శివ

# ఘాట్ల వద్దే యాత్రికులకు రైల్ టికెట్ : కలెక్టర్

**రాజధాని ప్రతినిధి-విజయవాడ:** కృష్ణా పుష్కరాలకు వచ్చే యాత్రికులకు క్రిస్ అప్రూట్ సాఫ్ట్‌వేర్ సాయంతో ఘాట్ల వద్దే సాధారణ రైల్వే టికెట్ల జారీకి 40 యూనిట్లతో విజన్‌టెక్ ముందుకు వచ్చిందని కలెక్టరు బాబు.ఎ తెలిపారు. స్థానిక కలెక్టరు చాంబరుతో రైల్వే శాఖ అనుమతితో రూపొందించబడిన క్రిస్ అప్రూట్ సాఫ్ట్‌వేర్ ద్వారా ఎలక్ట్రానిక్ పాయింట్ ఆఫ్ సేల్ పరికరంతో స్వచ్ఛం దంగా యాత్రికులకు టికెట్ల జారీపై వివరాలను ఆ కంపెనీ ప్రతినిధి రమేష్, టెక్నికల్ సహాయకులు హేమంత్ వివరించారు. ప్రజల్లో ప్రత్యేక అవ గాహనను కల్పించేలాగా చర్యలు చేపట్టడం ద్వారా విజయవంతం కావాలని పేర్కొన్నారు.

యాత్రికులు పుష్కర స్నానాలు ఆచరించిన అనంతరం రైల్వే స్టేషన్లలోని క్యూలైన్లలో అధిక సమయం వేచి ఉండకూండా ఘాట్ల వద్దనే సాధారణ టికెట్ల జారీ చేపట్టడం జరిగిందన్నారు. ఈ విధంనం ద్వారా యాత్రికులు అనుకున్న సమయంలో తిరుగు ప్రయాణాన్ని చేయ గలుగు తారన్నారు. ఈ విషయంలో సంబంధిత టికెట్లు జారీ చేసే బృందం వివిధ రూట్లతో అందు బాటులో ఉన్న రైళ్ల వివరాలను అందించాల్సి ఉంటుంద న్నారు. రైల్వే శాఖ అధికారికంగా జారీ చేసే రైల్వే టికేట్ మీదే ప్రయాణ ప్రాంతం వివరాలను ముద్రించి అందించడం జరుగుతుందని విజన్‌టెక్ ప్రోగ్రామ్ మేనేజర్ రమేష్ తెలిపారు. వీటికి పూర్తిస్థాయి అధికారితో గుర్తింపు ఉంటుందని స్వచ్ఛందంగా సేవ చేయాలనే ఈ టికెట్ జారీలో ముందస్తుగా రైల్వేకు నగదును డిపాజిట్ చేయడం ద్వారా ఆ మొత్తానికి టికెట్ల జారీకి అనుమతి వస్తుం దని తెలిపారు. దీనిపై రైల్వేశాఖతో చర్చిస్తున్నట్లు వివరించారు.


టిక్కెట్లు జారీ చేస్తున్న రైల్వే అధికారులు

# విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దండి!

## ఉండి సర్పంచ్ ముదునూరి విజయకృష్ణరాజు

**తాళం హనుమంతరావు, ఉండి(రా.వా) :** సమాజంలో విలువలు తగ్గుతున్న తరుణంలో భావి భారత పౌరులైన విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించాలని ఉండి గ్రామ సర్పంచ్ ముదునూరి విజయకృష్ణరాజు ఉపాధ్యాయులకు సూచించారు. ఉండి పురాతన ఉనత్నత పాఠశాలలో ఉండి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు ఉచిత నోట్ బుక్స్‌ను అందజేసారు. ఈసందర్భంగా జరిగిన సభలో సర్పంచ్ విజయ మాట్లాడుతూ విద్యార్థులకు నీతి వాఖ్యాలను, నీతి కథలతో బాటు వారిలో సూఫర్తిని రగిలించే గాధలను, స్వాతంత్ర్య పోరిట ఉద్యమ వారసత్వాన్ని అందించాలని కోరారు. ఈకార్యక్రమంలో వివిధ రంగాల్లో ప్రముఖులుగా రాణిస్తున్న పాఠశాల పూర్వ విద్యార్థులను సమీకరించి వారి నుంచి హైస్కూలు అభివృద్ధికి విరాళాలను సేకరించి దీన్ని మోడల్ మైష్కూలుగా అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు.


విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ విజయకృష్ణరాజు, ఉపాధ్యాయులు

# ప్రమాదరహిత పుష్కరాల నిర్వహణ

- వెయ్యి సీసీ కెమేరాలతో ఘాట్లలో నిఘా
- ఆర్టీసీ వైస్ చైర్మన్, ఎండీ సాంబశివరావు వెల్లడి

**రాజధాని ప్రతినిధి-విజయవాడ:** గత ఏడాది గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని జీరో ఇన్‌స్టెంట్స్‌తో పుష్కరాల నిర్వహణకు శాయశక్తులా కృషి చేస్తామని ఆర్టీసీ వైస్ ఛైర్మన్ అండ్ ఎండి, రాష్ట్ర డీజీపీ ఎన్.సాంబశివరావు తెలిపారు. రోజుకు నగరంలో 3లక్షల మంది స్నానమాచరించేందుకు పకడ్బందీ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. వెయ్యి సీసీ కెమేరాలతో ఘాట్లలో నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నగరంలో ప్రయివేటు వాహనాల పార్కింగ్ నిమిత్తం 65 స్థలాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్థానిక ఆర్టీసీ బస్‌భవన్‌లో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఎండీ సాంబశివరావు మాట్లాడుతూ కృష్ణాపుష్కరాల నిమిత్తం కృష్ణా, గుంటూరు, కర్నూలు జిల్లాల్లోని పుష్కర ఘాట్లకు సుమారు 3వేల ఆర్టీసీ బస్సులు 25వేల మంది సిబ్బందితో ఎలాంటి ఇబ్బందిలేకుండా రవాణా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. యాత్రికులకు విజయవాడ పరిసరాల్లో 6 తాత్కాలిక బస్‌స్టేషన్లతో పాటు శాటిలైట్ బస్‌స్టేషన్, రైల్వేస్టేషన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పుష్కర ఘాట్ల నుంచి ప్రతి 3 నిమిషాలకు ఒక ఉచిత బస్సువచ్చి వెళ్ళేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. దూన ప్రాంతాల నుంచి సొంత వాహనాల్లో వచ్చే యాత్రికులు గుర్తించిన వాహన పార్కింగ్ స్థలంలో పార్కింగ్ చేసి ఉచిత బస్‌లో ఘాట్ల వద్దకు వెళ్ళాలని తెలిపారు. వేదాద్రి, ముక్త్యాల, హంసలదీవికి కూడా బస్సులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గుంటూరు నుంచి 500 బస్సులు అమరావతి, సీతానగరం, తాళ్లాయిపాలెం, పెనుమూడిలకు సడుపుతున్నట్లు చెప్పారు. కర్నూలు బీచుపల్లి, సంగమేశ్వరం, లింగాలమన్నారు. యాత్రికులు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆయా ప్రాంతాలకు వచ్చి వెళ్ళేందుకు ఆర్టీసీ అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

# రూల్స్ పాటించకపోతే చట్టపరమైన చర్యలు తప్పవు

## – డీఎస్పీ శ్రీనివాసరావు

**హనుమాన్‌జంక్షన్, రాజధానివార్తాలు:** కృష్ణ పుష్కరాల సందర్భంగా హనుమాన్ జంక్షన్‌లో ట్రాఫిక్ ఎక్కువగా ఉంటుంది. ఈ విషయమై నూజివీడు డి.ఎస్పీ శ్రీనివాసరావు హనుమాన్‌జంక్షన్ లారీ,ఆటో,తోపుడు బళ్ల, వ్యాపరాస్తులకు, మిటీంగ్ ఏర్పాటు చేశారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ,కృష్ణ పుష్కరాల సందర్భంగా హనుమాన్ జంక్షన్‌లో ట్రాఫిక్ ఎక్కువగా ఉంటుంది. ఈ విషయంలో ప్రతి ఒక్కరు ట్రాఫిక్‌కు సహకరించాలి, ట్రాఫిక్ రూల్స్,1 తోపుడు బళ్లు ఎన్.హెచ్.16కు ఇరువైపుల నిలుపరాదు,2ఫుట్‌పాత్‌లు పూర్తిగా ఖాళీగా ఉంచాలి. పాదాచారులు నడచుటకు అనువుగా ఉంచాలి, 3ద్విచక్ర వాహనాలు ఎన్.హెచ్16పై పార్కు చేయరాదు. 4లారీలను పార్కు చేయరాదు, 5అంబులెన్స్ వాహనాలకు విడిగా దారివ్వాలి, 6ఆటోలు తిరుగరాదు, 7ఆర్.టి.సి బస్సులను విడిగా వారికి కేటాయించిన ప్రదేశాలలో మాత్రమే ఆపలేను,8అభయాంజనేయ స్వామి గుడి ముందు ఎలాంటి వాహనాలు నిలుపరాదు, 9ట్రాఫిక్ సమస్య నివారణలో పోలీస్ సిబ్బందికి ప్రజలు, ప్రజాసంఘాలు తమవంతు సహకారాన్ని అందించాలి, 10బైక్, లారీ, కార్లు మొదలైన వాహనాలను ఆపి రిపేరు చేయరాదు, 11కూరగాయల మార్కెట్‌కు సంబందించిన వాహనాలు, పాల వాహనాలు రోడ్లపై ఉంచరాదు ట్రాఫిక్‌కు అంతరాయం కల్గించకుండా, 12పార్సిల్ లారీలు ట్రాఫిక్‌కు అంతరాయం కల్గియారాదు,13షాపుల ముందు వాహనాలు నిలుపరాదు, 14తోపుడు బళు చిరు వ్యాపారులు పోలీస్ వారు సూచించిన వేలేరు రోడ్డు వద్దకు తరిలి వెళ్ళవలెను. ట్రాఫిక్ రూల్స్ పాటించక పోతె చట్టరీత్యా చర్యలు తప్పవు అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సి.ఐ జయకుమార్, ఎస్సై తులసీధర్, వీరమాచనేని సత్యప్రసాద్,ఆర్.టి.సి కంట్రోలర్ కృష్ణప్రసాద్,కాకాని బాబు, చలమలశెట్టి రమేష్‌బాబు,ఆటో యూనియన్స్, వ్యాపార యూనియన్స్, తోపుడు బళ్ల యూనియన్స్ తదితరులు పాల్గొన్నారు



# హనుమాన్‌జంక్షన్‌లో రెడ్డి ఫ్లెక్స్ ప్రింటింగ్


మిషన్‌ను ప్రారంభిస్తున్న పుట్టగుంట సతీష్‌కుమార్

**దేవసహాయం,రాజధానిప్రతినిధి :** హనుమాన్‌జంక్షన్‌లో మొట్టమెదటిగా రెడ్డి ఫ్లెక్స్ ప్రింటింగ్ బుధవారం ఉదయం ప్రముఖ పారిశ్రామిక వెత్త పుట్టగుంట ప్రారంభించారు ప్రో పి.వి సుబ్బారావు మాట్లాడుతూ 40సం లనుండి రెడ్డి ఆర్ట్స్,డిజిటల్స్ ఆదరించిన హనుమాన్‌జంక్షన్, పరిసర ప్రాంత ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.ఇకపై మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగిస్తారని ఆశిస్తున్నాము అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమములో శ్రవంతి చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ వీరమాచనేని సత్యప్రసాద్,తాడి రంగరావు, తదితరులు పాల్గొన్నారు.

# పోలవరం అభివృద్ధి ఘనత చంద్రబాబుకే దక్కుతుంది

## – పోలవరం ఎం ఎమ్మెల్యే శ్రీనివాసరావు



**రాజధాని ప్రతినిధి- కొయ్యలగూడెం:** పోలవరం నియోజకవర్గంలో జరిగిన, జరుగుతున్న, ఇకముందుజరిగే అభివృద్ధి ఘనత అంతా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయడికే దక్కుతుందని ఎం.ఎల్.ఏ. శ్రీనివాసరావు ఉద్ఘాటించారు. సాయంత్రం స్థానిక వ్యవసాయ మార్కెట్ వార్డు ఆవరణలో నిర్వహించిన మండల కేంద్రం కొయ్యలగూడెం పట్టణ తెలుగుదేశం పార్టీ కమిటి, కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు బెల్లాం శ్రీనివాసరావు అధ్యక్షుడని జరిగిన ఈ సభలో పలువురు పార్టీ కార్యకర్తలు, నాయకులు మాట్లాడుతూ పార్టీ అధికారంలోకి రెండేల్లు గెలిపించినా కార్యకర్తలు సమస్యలు తీరటంలేదని, ప్రజలు వారు ప్రభుత్వ కార్యాలయాలలో ఏ సమస్యలు పరిష్కారం కావటం లేదని, ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ అధికారులు కనీసం విలువ ఇవ్వడం లేదని వాపోయారు. ఎస్.సి,బి.సి, తదిరత వర్గాల వారికి స్వయం ఉపాధి సోపానరుణాలు అధికారులు, బ్యాంకర్ల వైఖరికారణంగా అందని ద్రాక్షపండ్లు అయ్యాయని కార్యకర్తలు అసంతృప్తి వ్యక్తం చేసారు. కార్యకర్తలు నాయకులు ఆవేదనను ఆలకించిన ఎం.ఎల్.ఏ ప్రసంగిస్తూ రాష్ట్రంలోకాని, నియోజవర్గం పరిధిలోగాని ఏ అభివృద్ధి జరిపినా అది చంద్రబాబు ఘనతేనని, స్పష్టం చేసారు. పలానా అభివృద్ధి పనికి తానే నిధులు మంజూరు చేయించి తేచ్చానని, పలానా అభివృద్ధిని తానే చేయించానని కొందరు చెప్పే మాటలు సరికాదని ఆయన పేర్కొన్నారు. ఇక్కడ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు, ప్రభుత్వం ఆసుప్రతి అభివృద్ధి, బస్‌స్టేషన్ అభివృద్ధి, పోలీస్ గ్రౌండ్‌లో షాపింగ్ కంప్లెక్స్ నిర్మాణం వంటి అభివృద్ధి పనులన్నింటిని సి.యం. మంజూరు చేసి లేదని, ఆయన పునర్ధురించారు. రానున్న మూడు సంవత్సరాలలో కొయ్యలగూడెం మండలంలో చేపట్టే అన్ని అభివృద్ధి పనులు నిర్వహణను తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకే అప్పగించి వారి ఆర్థికాభివృద్ధికి కృషిచేస్తానని ఎం.ఎల్.ఏ. హామిఇచ్చారు. నావార్డు, ఉపాధి పథకం సంయుక్త నిధులు రూ.65 లక్షలు మండలానికి వస్తున్నాయని ఆపనులను కార్యకర్తలకే అప్పగించటం జరుగుతుందని, కార్యకర్తలే పనులు జరిగే ప్రదేశంలో ఉండి అది చంద్రబాబు ఇచ్చిన నిధులలో జరుగుతున్న అభివృద్ధి అని ఆయాప్రాంతాల ప్రజలందరికి తెలియ చెప్పటం వారి బాధ్యతగా తీసుకోవాలని ఆయన నొక్కి చెప్పారు. ఏలూరు ఎం.పి. మాగంటిబాబుకు, తనకుమధ్య ఏ వివాదాలు, సమస్యలు, సమన్వాయం అంతరాలు లేవని, నియోజకవర్గానికి సంబంధించిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు మంజూరు, ఇతర సమస్యలు, కార్యక్రమాలకు సంబంధించైనా తామిద్దారు చర్చించి కొన్ని నిర్ణయాలు తీసుకొంటున్నామని ఎం.ఎల్.ఏ. శ్రీనివాసరావు కార్యకర్తలకు స్పష్టం చేసారు. మాగంటి బాబు పట్ల ఎంతో గౌరవం ఉందని, తమ మధ్య సమన్వయంలేదని ప్రచారంలోని లేదని ఆయన చెప్పుకున్నారు. రానున్న మూడేళ్లలో కొయ్యలగూడెం మండలం గ్రామాలన్నిటిలోని అంతర్గత,వాధి వీధిరోడ్లను అన్నింటిని సి.సి.రోడ్లుగా అభివృద్ధి పరుస్తానని ఆయన పేర్కొన్నారు. ఎన్.టి.ఆర్. గృహపథకంలో అర్హులందరికే రూ.2.25 లక్షల వ్యయాలు శాశ్వత గృహాలు నిర్మాంచటానికి చంద్రబాబు ప్రణాళిక సిద్ధం చేసారని త్వరలో గృహపథకం కార్యరూపం దాయిస్తుందని శ్రీనివాసరావు వివరించారు. కొయ్యలగూడెం పట్టణంలో అపారిశుద్ధ్య పరిస్థితులు, విచ్చలవిడిగా పందులు గుంపులు గుంపులుగా సంచరించటం వంటి సమస్యల పరిష్కారం గురించి డి.పి.ఓ.తో మాట్లాడుతానని. చెప్పారు. పట్టణానికి రెండు కీలోమీటర్ల దూరాన ఉన్న వడ్రంగి వృత్తికారుల కాలనీలో సి.సి.రోడ్ల మంజూరు చేయటం జరిగిందని, అక్కడ ఖాళీగా ఉన్న స్థలాన్ని అర్హులైన పేదల ఇళ్ల స్థలాలుగా పంపిణీ చేసి పట్టాలు ఇప్పించేందుకు తాశీల్దారు దారుతో మాట్లాడతానని హామీ ఇచ్చారు. ఇకనుంచి ప్రతినెల 9.వతేదీన జరిగే పార్టీ గ్రామకమిటి సమావేశాల సందర్భంగా 3.గ్రామిణ పార్టీ సమావేశాలకు హాజరవుతానని ఆయన పేర్కొన్నారు. ఎం.పి.పి. అయిన పర్తిచందన శ్రీదేవి మాట్లాడుతూ కొయ్యలగూడేనికి మంజూరైన ప్రభుత్వ డిగ్రీ కళాశాలను, ఇండో స్టేడియంను త్వరత గతిన ఏర్పాటు జరిగేలా చూడాలని కోరారు. పరింపూడి ఎస్.సి.ల. నివాస ప్రాంతాలలో డ్రైయినేజివ్యవస్థలేక మురుగునీరు, చెత్తకుప్పలు ఎక్కడికక్కడే నిలిచి ఉండి అనారోగ్య పరిస్థితులు ఉంటున్నాయన్నారు. ఎస్.సి.పేట,కన్నాపురంలో దిగువప్రాంతం దుర్గంధం వెదజల్లుతొందని ఆమె అన్నారు. పార్టీ ఆవిర్భావంనుంచి జెండాలు మోసి సేవలందించిన కార్యకర్తలు వెనకబడే ఉన్నారని, ఎన్నికల్లో పనిచేయనివారు. ఇతర పార్టీల నుంచి వచ్చిన వారు పెత్తనదార్లుగా చెలామణి అవుతూ ముందువరుసలో ఉంటున్నారని, వారికే పనులు జరుగుతున్నాయని పార్టీ మండల కమిటి ఉపాధ్యాక్షుడు ఎం.వి.రామకృష్ణంరాజు అన్నారు. ఎ.ఎం.సి. చైర్మన్ పారేపల్లి రామారావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బొబ్బర్‌రాజు, మదన్, తదితరులు ప్రసంగించారు. సొసైటి అధ్యక్షుడు మంతెన సోమరాజు రాష్ట్ర పార్టీ క్రైస్తవ మైనారిటి విభాగం గౌరవాధ్యక్షుడు సత్యమోషే, మాజా ఎం.పి.పి. మాట్టా సత్తిపండు తదితరులు వేదికపై ఆశీసులయ్యారు.

# పుష్కర యాత్రికులకు ఆహారం పంపిణీ


యాత్రికులకు ఆహారం అందిస్తున్న ఆంజనేయులు

**రాజధాని ప్రతినిధి ; (హనుమాన్‌జంక్షన్) :** బాపులపాడు గ్రామం అడ్డ రోడ్డు దగ్గర రేమల్లి గ్రామనికి చెందిన బాపులపాడు యమ్.పి.పి తుమ్మల కోమలి,సర్పంచ్ తోమ్మంద్రు శేఖర్,కలసి కృష్ణా పుష్కరాల యాత్రికులకు ఉదయం ఆల్పాహరం, మధ్యహ్నం బోజన కార్యక్రమములు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమములో తెలుగుదేశం మండల అధ్యక్షులు చెన్నుబోయిన శివయ్య,తెలుగుదేశం పార్టీ బాపుల పాడు ప్రెసిడెంట్ కోల్లి వెంట్రావు, తెలుగు రైతు అధ్యక్షులు చలసాని ఆంజ నేయులు, శ్రవంతి చారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ వీరమాచనేని సత్యప్రసాద్, యర్రం శెట్టి రామాం జనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుకు అంగన్‌వాడి ఉద్యోగుల కృతజ్ఞతలు

## – వేతనాల పెంపుపై హర్షాతిరేకాలు

**రాజధాని ప్రతినిధి (కొయ్యలగూడెం, అన్యంరెడ్డి సుబ్బారావు ) :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గతంలో జారీ చేసిన జి.జి. నెంబరు 7అనుసరించి అంగన్‌వాడి కార్యకర్తలు, సహయకులకు నివాసగృహాలు మంజురు చేయలని. ఉభయ గోదావరి జిల్లా అంగన్‌వాడి ఉద్యోగులను ప్రతినిధులను ఎ.పి.టి.ఎన్.ఏ.ఎన్.య్. ఉభయగోదావరి జిల్లాల సమన్యయకర్త, ఎ.పి. మహిళా సహకర ఫైనాన్స్ కార్పొరేషన్ డైర్‌క్టర్ గంగి రెడ్ల మేఘలా దేవిని కోరారు. ఆమెకు జితాలు పెంచటంతో, పెరిగిన జితాల నిధులు విడుదల చేయించిన ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ధన్యవాధాలు, కృతజ్ఞతలు తెలిపారు. ఉభయ గోదావరి జిల్లాల్లో అంగన్‌వాడి ఉద్యోగులకు అన్ని వేళల అండగా ఉంటున్నా మేఘలాదేవిని కొయ్యలగూడెంలోని ఆమె ఇంటి వద్ద కు వెళి సత్కరించారు. అంగన్‌వాడి కేంద్రాలకు అదనపు గ్యాస్ సిలిండర్లు మంజూరు చేయాలని తగినంత మంది పిల్లలు ఉన్న మినీ అంగన్‌వాడి కేంద్రాలలో పుల్లలపోయ్యికిబదులుగా గ్యాస్ సిలిండర్, పోయ్యి మంజూరు చేయాలని ఉద్యోగులు సంఘాలు ప్రతినిధుల మేఘలదేవి వినవించారు.45 సంవత్సరాల వయసు దాటిన అంగన్‌వాడి కార్యక్తలు కూడా ప్రయోషన్ పోందటానికి అర్హత పోందేందుకు ప్రభుత్వం సాపుకూలంగా వ్యవహరించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. గ్రామాలలో అంగన్‌వాడి కేంద్రలు నిర్వహిసున్న ఇళ్ల అద్దెలతో నిధులను అంగన్‌వాడి కార్యకర్త బ్యాంకు ఖాతాలో జమ చేయాలని కోరారు.

అద్దె డబ్బును కార్యకర్తల జీతాలలో కొంత జమచేయాలని కోరారు. టి.ఎన్.ఏ రాష్ట్ర కార్యదర్శి రాష్ట్ర కార్మిక కార్పొరేషన్ సభ్యురాలు సుందరి, పశ్చిమ గోదావరి జిల్లా సంఘం ప్రతినిధులు ఆతుకూరి వజ్రం, పులగల రాణి దొమ్మేటి మహాలక్ష్మి తూర్పు గోదావరి ప్రతినిధులు డి.రామలక్ష్మి ఎం.విజయ కుమారి, ఎ. వజ్రం పి.రాణి సుజాత కె. వెంకటలక్ష్మి తదితరులు మేఘలాదేవిని సత్కరించారు. తమ సమస్యల పరి ష్కారానికి ఆమెకు విన్నవించారు.

## చక్రధర్‌రావుకు ఎమ్మెల్యే శ్రీనివాసరావు పరామర్శ

**రాజధాని ప్రతినిధి - కొయ్యలగూడెం అన్నంరెడ్డి సుబ్బారావు :** తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నాటి నుంచి పార్టీలో క్రియాశీలంగా వ్యవహరిస్తూ, మూడు పర్యాయాల పార్టీ మండల కమిటీ ప్రధాన కార్యదర్శిగా పదవులు నిర్వహించిన సీనియర్ నాయకుడు నిమ్మగడ్డ చక్రధరరావును పోలవరం ఎం.ఎల్.ఏ. మొడియం శ్రీనివాసరావు పరమర్శించారు. కన్యా ఆయన ఇంటికి ఎం.ఎల్.ఏ.వెళ్లారు. గత కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న చక్రధరరావు దగ్గర ఎం.ఎల్.ఏ కుర్చుని ఆయన ఆనారోగ్య పరిస్థితిని, యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆ కాంక్షించారు. ఎ.ఎం.సి.అధ్యక్షుడు పారే పల్లి రామారావు, జడ్.పి..ఉపాధ్యక్షురాలు చింతాల వెంకటరమణ, ఎం.పి .పి. అయినపర్తి చందన శ్రీదేవి, పొంగుటూరు ఉపసర్పంచ్ పసుపులేటి వెంకటరమణ తదితరులు కూడా ఎం.ఎల్.ఏతో పాటు వెళ్లి చక్రధరరావును పరామర్శించారు.

## నాలుగువేల అడుగుల జాతీయ పతాకంతో ర్యాలీ

**రాజధాని ప్రతినిధి-గుడివాడ:** తిరంగ దివాస్‌ను పురస్కరించుకుని పాఠశాల విద్యార్థులు నాలుగు వేల అడుగుల జాతీయ పతాకంతో ర్యాలీ నిర్వహించారు. స్థానిక నెహ్రూ చౌక్ నుండి ఏలూరు రోడ్ జి.వి.ఆర్.స్ట్రీట్ వరకు సుమారు వెయ్యిమంది విద్యార్థులు నాలుగువేల అడుగుల జెండాను ఊపుతూ భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చైర్మన్, వైస్ చైర్మన్‌లు యలవర్తి శ్రీనివాసరావు, అడపా వెంకట రమణ (బాబ్జీ)లు మాట్లాడుతూ స్వతంత్ర్య దినోత్సవ వేడుకల ముందు ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులు చేపట్టిడం అభినంద నీయమన్నారు. కె.టి.ఆర్. కళాకారు విద్యార్థులు ర్యాలీగా పొట్లూరి వెంకట కృష్ణారావు, త్రివేణీ పాఠశాల డైరెక్టరు ఎన్. శివశంకర్, టీడీపీ నాయకులు డి.ప్రసాద్, ఎం.ఎస్.బోసు, ఎన్.ప్రభాకర్, కొమ్ము వెంకటే శ్వర్లు, అడబాల అప్పారావు పాల్గొన్నారు

## బాపూ మ్యూజియంలో ఫొటో ఎగ్జిబిషన్

**రాజధాని ప్రతినిధి-విజయవాడ:** కృష్ణా పుష్కరాల-2016 సందర్భంగా మహాత్మాగాంధీ రోడ్డులోని బాపూ (విక్టోరియా) మ్యూజియంలో ఈనెల 12వ తేదీ నుంచి 23వ తేదీ వరకూ ఫొటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసినట్టు పురావస్తుశాఖ డైరెక్టర్ డాక్టర్ జి.వి. రామకృష్ణారావు ఒక ప్రకటనలో తెలిపారు. పుష్కర యాత్రికులతో పాటు స్థానికులు కూడా ఈ ఫొటో ఎగ్జిబిషన్‌కు తిలకించవచ్చని పేర్కొన్నారు. ఎలాంటి రుసుం చెల్లించాల్సిన పనిలేదని పేర్కొన్నారు.

## 'గంటా' కార్యాలయ తరలింపు వాయిదా!

**రాజధాని ప్రతినిధి-హైదరాబాద్:** రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వశాఖ కార్యాలయం హైదరాబాద్ నుంచి తరలింపు వాయిదా పడింది. వెలగపూడిలోని తాత్కాలిక సచివాలయంలో ఈ శాఖకు కేటాయించిన బ్లాకులో ఏర్పాటు పూర్తికాకాపోవడమే కారణమని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. వాస్తవానికి ఈ కారాలయం ఈ నెల 10నేల వెలగపూడికి తరలాల్సి ఉంది. మంత్రి చాంబర్‌తోపాటు సమావేశ మందిరం తదితర గదులు చిన్నగా ఉండడంతో మార్పులు చేయాలని నిర్ణయించారు.

## జల సంరక్షణపై చర్చా గోష్ఠి

**రాజధాని ప్రతినిధి, (జంగారెడ్డిగూడెం, కె.వి.రమణా రావు) :** 2016 కృష్ణా పుష్కరాల సందర్భంగా ఈ నెల 12 నుంచి 23 వరకు వివిధ అంశాలపై చర్చా గోష్ఠి నిర్వ హించవలసిందిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాలనుసరించి చర్చాగోష్ఠి నిర్వహించామని ఎంపీడీవో పి.శ్రీదేవి తెలిపారు.

జంగారెడ్డిగూడెం మండల పరిషత్ సమావేశ మందిరంలో మధ్యాహ్నం జడ్పీటీసీ శీలం రామ చంద్రరావు అధ్యక్షతన జల సంరక్షణ, త్రాగునీరు, నదుల అను సంధానంపై చర్చాగోష్ఠి నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీటీసీలు, సర్పంచిలు, ఈవోఆర్‌డీ బి.వెంకటేశ్వర్లు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.



# ఖాళీగా దర్శనమిచ్చిన ఘాట్‌లు

- పుష్కర నగర్‌ల వద్ద లేని భక్తుల సందడి
- భక్తులకంటే సిబ్బంది, పోలీసులే అధికంగా కనిపించిన వైనం
- భక్తుల రద్దీ లేకపోవడంతో డిపోలకే పరిమితమైన బస్సులు

**రాజధాని ప్రతినిధి-అమరావతి:** రోజుకు 9 నుంచి 10 లక్షల మంది భక్తులు వస్తారని జిల్లా అధికారులు అంచనా వేశారు. అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లూ చేసేందుకు నానా హంగామా చేశారు. ఇతర జిల్లాల నుంచి సైతం బస్సులు తెప్పించారు. భక్తుల సంఖ్య పలుచగా ఉండటంతో ఎక్కువ శాతం బస్సులు ఆర్టీసి బస్టాండు, పుష్కర నగర్‌ల వద్ద పార్కింగ్ ప్రదేశాలకే పరి మిత మయ్యాయి. ఉదయం హడావిడి చేసినంత పోలీసులు భక్తుల సంఖ్య పూర్తిగా తగ్గడంతో ఆంక్షలు నడిలించి వాహనాలను అనుమతించారు. అమరావతిలోని మూడు పుష్కర నగర్‌లలో 15,000 మంది భక్తులకు దాతల సహకారంతో అన్నదానం ఏర్పాటు చేశారు. ఆశించిన రీతిలో భక్తులు రాకపోవడంతో ఉచిత అన్న ప్రసారం మిగిలిపోయింది. జిల్లా వ్యాప్తంగా ఒంటి గంట సమయానికి కేవలం 50 వేల మంది మాత్రమే స్నానం చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. ఘాట్‌ల వద్ద భక్తుల తాకిడి పెరుగు తుందని అధికారులు అంచనా వేశారు. అయితే ఘాట్‌ల వద్ద సాయంత్రానికి భక్తుల సంఖ్య పూర్తిగా తగ్గిపోయింది. ప్రభుత్వం ఘాట్‌ల వద్ద సౌకర్యాలు ఫుల్ ప్రచారం చేసినా చివరకు.. భక్తుల సంఖ్య నిల్ అనే పరిస్థితి నెలకొంది. సగానికి పైగా పెనుమూడి లాంటి ఘాట్‌ల వద్ద బురద నీటిలో స్నానాలు చేయలేక భక్తులు అసౌకర్యానికి గురయ్యారు. సీతానగరం ఘాట్‌లో సైతం నీరు తగినంత లేక పోవడంతో స్నానాలు చేసేందుకు భక్తులు ఆసక్తి చూపలేదు. కొన్ని ఘాట్‌లు వద్ద టైల్స్ పగిలి లేచిపోయాయి. పుష్కరాలు ప్రారంభమైన అమరావతిలోని పనులు ఇంకా సాగుతున్నాయి.

**యాత్రికులురాని పుష్కరనగర్‌లు :** ప్రభుత్వం భారీ వ్యయంతో ప్రచారం నిర్వహించినా ఆశించిన మేరకు అమరావతికి యాత్రికులు, భక్తులు రాక పోవడంతో తొలి రోజు పుష్కరాలు కళతప్పాయి. విజయవాడ, సత్తెనపల్లి, గుంటూరు వైపు మూడు పుష్కరనగర్‌లో ఏర్పాటు చేశారు. అధికారులు, నిర్వహకులు తప్ప పుష్కరనగర్‌లలో ఎవరూ లేరు.

## వీక్లీ రౌండప్

**అంతర్జాతీయం**

–ప్రపంచంలో ఇప్పటికే 18దేశాలను మహిళలే పాలిస్తున్నారు. వీటిలో జర్మనీ,బ్రిటన్,బ్రెజిల్ వంటి అగ్రరాజ్యాలు ఉండటం విశేషం.

–ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన 13సంవత్సరాల టర్కీ అధ్యక్షుడు ఎర్డగోన్ పాలనను సవాలు చేస్తూ అధికారాన్ని కైవసం చేసుకునేందుకు సైన్యంలోని ఒక వర్గం చేసిన యత్నం విఫలమైంది. అధికార జస్టిస్,డెవలప్‌మెంట్ పార్టీ మద్దతుదారులు తిరుగుబాటుదారుల నిషేధాంక్షల్ని తిప్పికొట్టారు.

–నేపాల్ ప్రధాన కేపీ ఒలి(64) జులై 24న పదవికి రాజీనామా చేశారు. తనపై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై టోటింగ్ జరగడానికి కొద్దిసేపు ముందే, ఆయన వైతొగారు. దేశాన్ని ఒక ప్రయోగశాలగా మార్చుకునేందుకు, కొత్త రాజ్యాంగం అమలను అడ్డుకునేందుకు విదేశీ శక్తుల చేసిన కుట్రగా భారత్‌ను ఉద్దేశించి ఆయన పరోక్షవ్యాఖ్యలు చేసారు. గత అక్టోబరులో పదవి చేపట్టిన ఒలి రాజీనామాతో నేపాల్‌లో మరోసారి సంక్షోభం ఏర్పడింది. గడచినపదేళ్లలో ఎనిమిది ప్రభుత్వాలు మారిపోయాయి.

–ఇ-కామర్స్ దిగ్గజం అమెజాన్ ముఖ్య కార్యనిర్వహణాధికారి చెఫ్ బెజోస్ ప్రపంచంలోనే మూడో అత్యంత సంపన్నుడిగా నిలిచారని బ్లూమ్‌బర్గ్ బిలియనీర్ ఇండెక్స్ తెలిపింది. బెజోస్ సంపద విలువ 65.0బిలియన్ డాలర్లు బిల్‌గేట్స్ 89బిలియన్ డాలర్లతో తొలిస్థానంలో ఉండగా,స్పెయిన్‌కు చెందిన ఎమనిసియో బర్టెగా 73బిలియన్ డాలర్ల సంపదతో రెండో స్థానంలో నిలిచాడు. బఫెట్ నాలుగో స్థానానికి పడిపోయాడు.

– వివాదాస్పద వ్యాఖ్యలతో ప్రసిద్ధి చెందిన డొనాల్డ్ ట్రంప్ రిపబ్లికన్ అభ్యర్థిత్వాన్ని సాధించాడు. అధ్యక్షపీఠంకోసం నవంబర్‌లో జరిగే ఎన్నికల్లో డెమోక్రాట్ నేత హిల్లరీ క్లింటన్‌తో తలపడనున్నారు.

–స్పెయిన్ నుంచి దిగుమతి చేసుకున్న తేలికపాటి టార్గో రైలును పూర్తి సామర్థ్యంతో పరీక్షించగా గంటకు 130కిమీ వేగాన్ని సాధించింది.

–బంగీగడ్ రాజధాని ప్రాంగణానికి యునెస్కో ప్రపంచవారసత్వ సంపదగా గుర్తింపుదక్కింది.

–మావోయిస్టు నాయకుడు పుష్ప కమల్ దహల్ ప్రచండ నేపాల్‌కు రెండోసారి ప్రధాని అయ్యారు. సంకీర్ణ ప్రభుత్వానికి మవోయిస్టులు మద్దతు ఉపసంహరించడంతో ప్రధానమంత్రి పదవికి కెపి వర్మ ఓలి రాజీనామా చేశారు. 61ఏళ్ల ప్రచండ అభ్యర్థిత్వాన్ని నేపాల్ కాంగ్రెస్ అధ్యక్షుడు షేర్ బహదూర్ దేవ్‌బా ప్రతిపాదించగా, మావోయిస్టు సీనియర్ నాయకుడు కృష్ణ బహదూర్ మహరా మద్దతు పలికారు.

–ఇస్లామాబాద్ సార్క్‌దేశాల హెూం మంత్రుల 7వ సదస్సు ఆగస్టు4న పాకిస్తాన్ రాజధాని ఇస్లామాబాద్‌లో జరిగింది.



–సైన్యం రూపొందించిన రాజ్యాంగానకి సంబంధింఇ చేపట్టిన ప్రజాభిప్రాయ సేకరణలో మెజారిగీ ఓట్లు అనుకూలంగా వచ్చినట్లు థాయ్‌లాండ్ ఎన్నికల సంఘం ఆగస్టు 6న వెల్లడించింది. కొత్త రాజ్యాంగం ప్రకారం 2017లో ఎన్నికలు జరుగుతాయి.

**జాతీయం**

–గుజరాత్ ముఖ్యమంత్రి ఆనందీబెన్ పటేల్ తన పదవికి రాజీనామా చేశారు. ఈ మేరకు రాజీనామా తేఖను గవర్నన్‌కు అందజేశారు. ఆనందీబెన్ 1998 నుంచి బీజేపీ ప్రభుత్వాల్లో మంత్రిగా పనిచేశారు. 2014మోదీ ప్రధాని అయ్యాక ఆయన స్థానంలో గుజరాత్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు.

–భారత క్రికెట్ నియంత్రణ మండలి అధ్యక్షుడు, బీజేపీ పార్లమెంట్ సభ్యుడు అనురాగ్‌ఠాకూర్ భారతసైన్యంలో చేరారు.

–సీపీఐ దివంగత అగ్రనేత చంద్ర రాజేశ్వరరావే ఏకైక కుమారుడు చంద్ర ఆజాద్(77) ఆగస్టు 3న కన్నుమూశారు. తండ్రి రాజేశ్వరరావు నడచిన బాటలోనే ఆజాద్ కూడా పయనించారు. సీపీఐలో కీలకనేతగా వ్యవహరించారు.

–16ఏళ్లుగా ఆర్మీ ప్రత్యేక అధికారాల చట్టానికి వ్యతిరేకంగా దీక్ష చేపట్టిన షర్మిల ఆగస్టు 9న దీక్ష విరమించారు.

–అరుణాచల మాజీ సీఎం కలిఖో పుల్(47) ఆత్మహత్య చేసుకున్నారు.

–మోటారు వాహనాల(సవరణ) బిలుఎ–2016కుకేంద్ర కేబినెట్ ఆగస్టు 3న ఆమోదం పలికింది.

–రాజ్యాంగాన్ని అనుసరించి ఢిల్లీ...కేంద్ర పాలిత ప్రాంతంగానే కొనసాగుతుందని, లెఫ్టినెంట్ గవర్నరే(ఎల్‌జీ) దానకి పాలనాధిపతి అని ఢిల్లీ హైకోర్టు ఆగస్టు 4న స్పష్టం చేసింది.

–ఓబిసి జాబితాలో కొత్తగా మరో 121 కులాలకే చేర్చేందుకు కేంద్ర కేబినెట్ ఆగస్టు 3న ఆమోదం తెలిపింది.

–భారతీయ రైల్వేవ్యవస్థపై ప్రత్యేక గీతాన్ని కేంద్ర రైల్వే శాఖమంత్రి సురేశ్ ప్రభు ఆగస్టు 5న విడుదల చేశారు.

–గుజరాత్ ముఖ్యమంత్రిగా విజయ్ రూపానీ ఆగస్టు 7న ప్రమాణస్వీకారం చేశారు.

**అవార్డులు**

–ప్రముఖ కవి జె.బాపురెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం దాశరథి కృష్ణమాచార్య పురస్కారానికి ఎంపికచేసింది. సాహిత్యరంగంలో విశిష్ట సేవలందించినవారికోసం ప్రభుత్వం ఈ పురస్కారాన్ని ఏర్పాటుచేసింది. దాశరథి జయంత్యుత్సవాన్ని పురస్కరించుకుని జులై 22న బాపురెడ్డికి అందజేశారు. ఈ పురస్కారం కింద రూ.1,01,116 నగదుతోపాటు జ్ఞాపికను బహుకరించారు.

–నల్గొండజిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం పుట్టపాక చేనేత కళాకారులు పిల్లలమర్రి రాధా కృష్ణమూర్తి,కొలను బుచ్చిరాములు ఈ ఏడాది చేనేత జాతీయ అవార్డుకు ఎంపికయ్యారు. నిల్వచేసిన సహజరంగులతో ఏడాదిపాటు శ్రమించి 108 రకాల డిజైన్లతో రూపమిచ్చిన డబుల్ ఇక్కత్ చీర వీరికి జాతీయ పురస్కారాన్ని తెచ్చిపెట్టింది. ప్రపంచ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆగస్టు 7న వారణాసిలోని బెనారస్ హిందూయూనివర్సిటీలో జరిగే కార్యక్రమంలో ప్రధాని మోడీ వీరికి పురస్కారం అందజేస్తారు.

–చెన్నయ్‌కు చెందిన విద్యార్థి అద్వైరమేశ్‌కు ప్రతిష్టాత్మక గూగుల్ కమ్యూనిటీ ఇంపాక్ట్ అవార్డు లభించింది. దీనికింద 50వలే దాలర్ల నగదు బహుమతిని అందిస్తారు. భావితరాలను శాస్త్రవేత్తలు, ఇంజినీర్లుగా ప్రోత్సహించేదిశగా గూగుల్....ఈ ఏడాది సైన్స్ పోటీలను నిర్వహించింది. ఇందులోభాగంగా ప్రపంచవ్యాప్తంగా ప్రాజెక్టులను ఆహ్వానించగా భారత్ నుంచి 100ఆలోచనలు, 14పథకాలు ఎంపికయ్యాయి.

–ప్రముఖ కథా,నవలా రచయిత్రి రామలక్ష్మి ఆరుద్ర 'మాలతీ చందూర్' పురస్కారానికి ఎంపికయ్యారు. ప్రముఖ రచయిత్రి మాలతీ చందూర్ మరణానంతరం ఆమె పేరుతో అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ సొసైటీ 2014 నుంచి ఈ అవార్డునుఅందిస్తోంది. అవార్డు కింద 50వలే రూపాయల నగదు,జ్ఞాపికను ప్రదానం చేస్తారు.

–తెలంగాణ రాష్ట్రానికి పర్యాటక రంగంలో మూడుజాతీయ అవారుడ్లఉ లభించాయి. 2016జులై 30న ఢిలల్లీలో నిర్వహించిన జాతీయ పర్యాటక పురస్కారాలు 2014–15 కార్యక్రమంలో ఈ అవార్డులను పర్యాటక శాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశం అందుకున్నారు.

**నియామకం**

–ప్రతిష్టాత్మక కేంద్ర జ్యుడీషియల్ అకాడమీ డైరెక్టర్‌గా జస్టిస్ గోడ రఘురాం నియమితులయ్యారు. ఈ పదవిలో నియమితులైన తొలి తెలుగు వ్యక్తి ఈయనే.

–కేంద్ర ప్రత్యక్ష పన్నుల మండలి చైర్‌పర్సన్‌గా సీనియర్ ఐఆర్ఎస్ అధికారిణి రాణిసింగ్ నాయర్ నియమితులయ్యారు. ప్రస్తుత చైర్‌పర్సన్ అతులేశ్‌జిందాల్ 2016 జులై 31న పదవీ విరమణ పొందారు. 2979బ్యాచ్‌కు చెందిన రాణ ఆదాయపన్ను విభాగానికి చెందినవారు.

–ఉమ్మడి హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ రమేశ్ రంగనాథన్ నియమితులయ్యారు. ఇప్పటి వరకు తాత్కాలిక ప్రధన న్యాయమూర్తిగాఉన్న దిలీప్ భోస్లే పదోన్నతిపై అలహాబాద్ హైకోర్టు రష్ప్రధాన న్యాయమూర్తిగా నియమితులయ్యారు.

–అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ సభ్యురాలిగా రిలయెన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీ భార్య నీతా అంబానీ ఎన్నికయ్యారు.

–సామాజిక సామరస్యం, శాంతి వ్యాప్తికి కృషి చేసినందుకు గాయని శుభ ముద్గల్‌కు 23వ రాజీవ్ జాతీయ సద్భావన పురస్కారాన్ని ఆగస్టు 5న ప్రకటించారు.

**క్రీడలు**

–రియో ఒలింపిక్స్‌లో ప్రాతినిధ్యంపై రష్యా ఆశలు సజీవంగా ఉన్నాయి. రియో నుంచి మూకుమ్మడి బహిష్కరణ వేటును రష్యా తప్పించుకుంది. ప్రభుత్వ ఆధ్వర్యంలోనే డోపింగ్ జరిగిందన్న ఆరోపణల నేపథ్యంలో రష్యాను ఒలింపిక్స్ నుంచి పూర్తిగా బహిష్కరించాలన్న డిమాండ్‌ను అంతర్జాతీయ ఒలింపిక్స్ నుంచి పూర్తిగా బహిష్కరించాలన్న డిమాండ్‌ను అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ తోసిపుచ్చింది. దోపింగ్‌లో ప్రభుత్వ పాత్ర ఉందన్న ఆరోపణలను కొట్టిపారేసింది.

–206దేశాలు, 10,500మంది క్రీడాకారులు ఒకే వేదికలో పోటీపడే మహా క్రీడల కుంభమేళా విశ్వక్రీడా సంబరం బ్రెజిల్‌నగరం రియో డి జెనీరోలో ఒలింపిక్ క్రీడలు ఘనంగా ప్రారంభమయ్యాయి.

# జీఎస్టీ ఎఫెక్ట్

- ధరలు తగ్గనున్న విలాసవంత కార్లు
- ఎఫ్ఎం సీజీ ఉత్పత్తులు ; సేవలు ప్రియం



**న్యూఢిల్లీ :** వచ్చే ఏడాది జీఎస్టీ అమలైన వెంటనే విలాసవంతమైన కార్లు, ఎఫ్ఎంసీజీ ఉత్పత్తులు, వినియోగదారుల మన్నిక వస్తువులు, ఎలక్ట్రానిక్స్ రెడిమేడ్ దుస్తుల ధరలు తగ్గిపోతాయి. అలాగే అత్యధిక పన్నుల కారణంగా మొబైల్ ఫోన్లు, బ్యాంకింగ్, ఇన్సూరెన్స్ సేవలు, టెలిఫోన్ బిల్లులు, విమానయానం మరింత ప్రియమవుతాయి. 2017, ఏప్రిల్ 1 నుంచి నూతన పరోక్ష పన్నుల కాలం మొదలవుతుంది. ఉత్పత్తులపై లెవీ తగ్గగా వస్తు, సేవా పన్ను (జీఎస్టీ) వినియోగం ఆధారితమైనది కావటంతో వినియోగదారులపై సేవా పన్ను భారంగా మారుతుంది. జీఎస్టీ వల్ల సామాన్యులకు లాభం చేకూరుతుందని కేంద్రప్రభుత్వం విశ్వాసంగా ఉంది. ఏయే వస్తువుల ధరలు తగ్గుతాయి. వేటి ధరలు పెరుగుతాయన్నది ఇప్పుడే చెప్పలేమని పేర్కొంటోంది. 'జీఎస్టీ వల్ల సామాన్యులపై పన్నుల భారం తగ్గుతుంది. రేట్లపై నిర్ణయం జరిగేంత వరకు ఏ వస్తువుల ధరలు తగ్గుతాయో చెప్పలేం' అని రెవెన్యూ కార్యదర్శి హస్‌ముఖ్ అదియా అన్నారు. జీఎస్టీ అమలుతో తయారీపైనే కాకుండా ఎక్సైజ్ సుంకంపైనా విధిస్తున్న వాట్ తొలిగి, కొన్ని ఉత్పత్తుల ధరలు తగ్గుతాయని నిపుణులు అంటున్నారు. ప్రస్తుతం చిన్న కార్లపై ఎక్సైజ్ సుంకం 8శాతం ఉంది. జీఎస్టీ ప్రభావంతో వీటి ధరలు పెరుగుతాయి. 27–30 శాతం ఎక్సైజ్ సుంకం ఉండే ఎస్‌యూవీలు, విలాసవంతమైన కార్ల ధరలు తగ్గుతాయి. అంబులెన్స్, సాంస్కృతిక కార్య కలాపాలు, తీర్థయాత్రలు, క్రీడా కార్యక్రమాల వంటి అత్యవసరమైనవి మినహా అన్ని సేవలు ఖరీదుగా మారుతాయి. ప్రస్తుతమున్న 14.5 శాతం రేటు 18–22 శాతానికి పెరుగుతుంది. అని నిపుణులు చెబుతున్నారు. హోటళ్లు,రెస్టారెంట్లలో భోజనం, ప్రమాణం, టెలిఫోన్ బిల్లులు, బ్యాంకింగ్ ఇన్సూరెన్స్ సేవలు, కేబ్ సర్వీసులు, బ్రాండ్‌డ్యాండ్, సినిమాలు, బ్రాండెడ్ ఆభరణాలు ఐపీఎల్ తరహా ప్రముఖమైన క్రీడా కార్యక్రమాలు ఖరీదైనవవుతాయి. ఏదిఏమైనా ఉత్పత్తి ఆధారిత పన్ను విధానాన్ని జీఎస్టీ పూర్తిగా మార్చేయ నుందన్నది సుస్పష్టం.

# తెలుగు భాషకు ప్రాచీన హోదా : మద్రాస్ హైకోర్టు

- గుర్తింపు ఇవ్వాల్సిందే
- తమిళుల పిటిషన్ కొట్టివేసిన మద్రాస్ హైకోర్టు



**చెన్నై:** తెలుగు భాషకు ప్రాచీన గుర్తింపు ఇవ్వడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను మద్రాసు హైకోర్టు కొట్టివేసింది. ప్రాచీన హోదా పొందేందుకు తెలుగుకు అన్ని అర్హతలున్నాయని న్యాయస్థానం పేర్కొంది. నిబంధనల ప్రకారమే ప్రాచీన గుర్తింపు కల్పించారని స్పష్టం చేసింది. తెలుగు, మలయాళం, కన్నడ, ఒడియా భాషలకు ప్రాచీన గుర్తింపు కల్పించడాన్ని సవాల్ చేస్తూ 2009లో మద్రాసు హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. తెలుగుకు ప్రాచీన గుర్తింపుకు సంబధించి ఏపీ, తెలంగాణ ప్రభుత్వాల తరపున న్యాయవాది రవీంద్రనాథ్, తెలంగాణ ప్రభుత్వ భాషా సాంంస్కతిక సంఘం సంచాలకుడు మామిడి హరికృష్ణ ధర్మాసనానికి వివరాలు సమర్పించారు. ప్రదాన న్యాయమూర్తి ఎస్‌కె కౌల్, జస్టిస్ మహాదేవన్‌తో కూడిన ధర్మాసనం తమిళేతర భాషలకు ప్రాచీన గుర్తింపు కల్పించేందుకు ఏర్పడిన నిపుణుల కమిటీ తీసుకున్న నిర్ణయంతో ఏకీభవించింది. అన్ని నిబంధనల ప్రకారమే ప్రాచీన గుర్తింపు కల్పించారని, ఈ విషయంలో కోర్టు జోక్యం చేసుకోవాల్సిన అంశాలు లేవని పిటిషనర్ వ్యాజ్యాన్ని తోసిపుచ్చింది. ఈ నాలుగు భాషలకు ప్రాచీన గుర్తింపు కల్పించేందుకు అనుసరించిన విధానాలను సవాల్ చేస్తూ సీనియర్ న్యాయవాది ఆర్ గాంధీ దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన ధర్మాసనం జూలై 13 తీర్పును రిజర్వు చేసింది. ప్రాచీన హోదాకు ఆయా భాషలకు ఉన్న అర్హతల పై నిపుణుల కమిటీ పరిశీలించిన అంశాలన్నీ సంతృప్తికరంగానే ఉన్నాయి.

ఇలాంటి సిత్థిలో నిపుణుల కమీటి అభిప్రాయాలు, నిర్ణయాలను ప్రశ్నించే అవకాశం లేదని ధర్మాసనం స్పష్టం చేసింది. ఇతర భాషలకు ప్రాచీన హోదా ఇస్తే తమిళ భాష ప్రాముఖ్యతను కోల్పోతుందనే పిటిషనర్ వాదనతో ధర్మాసనం ఏకీభవించలేదు. ఒక భాష ప్రాధాన్యం, అభివృద్ధి ఇతర భాషల పై ఆధారపడదని ధర్మాసనం స్పష్టం చేసింది. కళలు, సాహిత్యం, భాషవినియోగమే.ఆ భాషకు ప్రాధాన్యం కల్పిస్తాయని న్యాయమూర్తులు తెలిపారు. భాషలకు ప్రాచీన హోదా కల్పించాలంటే విధిగా 2015, నవంబర్ 25 నాటి నిబంధనలను విధిగా పాటించేలా అధికారులను ఆదేశించాలని పిటిషనర్ కోరారు.

## మధుకుమార్‌కు సన్మానం

**రాజధాని ప్రతినిధి, (జంగారెడ్డిగూడెం ,కె.వి.రమణారావు) :** జంగారెడ్డి గూడెం వేణుగోపాలస్వామి ఆలయ పాలక మండలి సభ్యులు తుట్టగుంట మధు కుమార్ మానవత స్వచ్ఛంద సేవా సంస్థ జంగారెడ్డిగూడెం ప్రధాన శాఖ కోశాధికారిగా నియమితులవ్వటంపై గాయత్రి ప్రాంతీయ బ్రాహ్మణ సేవా సమాఖ్య హర్షం వ్యక్తం చేసింది. స్థానిక సమాఖ్య కార్యాలయంలో అధ్యక్షులు కేవిఎన్ ధనకుమార్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సమాఖ్య సభ్యులు వేదగాయత్రి పురోహిత సంఘం అధ్యక్షులు వెంపరాల ప్రసాదశాస్త్రి వేదాశీస్సులతో మధుకుమార్‌ను సన్మానించారు. కార్యక్రమంలో మధుకుమార్ తాత తుట్టగుంట వెంకట అవధానం రచించిన సంధ్యావందనం నాలగో ప్రచురణను వెంపరాల ప్రసాదశాస్త్రి ఆవిష్కరించారు.

## ఘనంగా డీకేడీ జన్మదిన వేడుకలు

**రాజధాని ప్రతినిధి, (జంగారెడ్డిగూడెం కె.వి.రమణారావు) :** ప్రముఖ సంఘ సేవకులు, విద్యాదాత, మహాత్మా జ్యోతిరావుపూలే సేవా రత్న అవార్డు గ్రహీత డీకేడీ సత్యనారాయణ 51వ జన్మదిన వేడుకలు శనివారం జంగారెడ్డి గూడెం పట్టణంలో ఘనంగా జరిగాయి. డీకేడీ సత్యనారాయణ పేద ప్రజలకు అండగా నిలుస్తూ పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పేరు పొందారని పలువురు కొనియాడుతూ శుభాకాంక్షలు అందజేశారు. పలువురు రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పలు సేవా సంఘాలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని పేదలకు, అమ్మానాన్న వికలాంగుల సంస్థ సభ్యులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు.



నందులరేవు మాదిపాడులో పుష్కరస్నానమాచరిస్తున్న తెలుగుయువత నాయకులు అన్నపురెడ్డి గోవర్ధన్‌రెడ్డి, అన్నపురెడ్డి నర్సిరెడ్డి

## మైక్రోమాక్స్ స్మార్ట్ టీవి

**ఢిల్లీ:** ప్రముఖ ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల సంస్థ మైక్రో మాక్స్ తమ మార్కెట్‌ను విస్తరించుకునే ప్రయత్నం చేస్తోంది. ఇప్పటివరకు ఫోన్లు, ట్యాబ్‌లు, ఎల్ఈడీ టీవీలను మార్కెట్లోకి తీసుకొచ్చిన ఈ సంస్థ తాజాగా స్మార్ట్‌టీవీ రంగంలోనూ అడుగుపెట్టింది. ఈ సంస్థ నుంచి స్మార్ట్‌టీవీలు విడుద లయ్యాయి. కాన్వాస్ రేంజ్‌లో మూడు వేరియంట్లలో టీవీలను విడుదల ,చేసిందీ సంస్థ. 32 అంగుళాల స్మార్ట్‌టీవీ ధర రూ.19,999,40 అంగుళాల టీవీ ధర రూ.29,999,50 అంగుళాల టీవీ ధర రూ.42, 999గా నిర్ణయించింది. ప్రముఖ ఈ కామర్స్ పోర్టల్ ఫ్లిప్‌కార్డులో ఈ టీవీలు వినియోగదారులకు అందు బాటులో ఉండనున్నాయి. స్మార్ట్‌టీవీలకు 5శాతం మార్కెట్ షేర్ సాధిస్తామని మైక్రోమాక్స్ వైస్ ప్రెసిడెంట్ రెహ్మాన్ అగర్వాల్ తెలిపారు. గత ఆర్థిక సంవత్సరంలో ఈ సంస్థ నుంచి 8.5లక్షల ఎల్ఈడీ టీవీలు అమ్ముడయ్యాయి. కాగా ఈ ఆర్థిక సంవత్సరానికి ఆ సంఖ్య 12.5 లక్షలకు చేరాలని ఆశిస్తున్నట్లు రెహ్మాన్ చెప్పారు.












# కృష్ణ పుష్కర ప్రయాణం
# బహు సుఖమయం

### - 2500 బస్సులు, 238 ప్రత్యేక రైళ్ళు ఏర్పాటు

**విజయవాడ, రాజధాని వార్తలు ప్రతినిధి**

కృష్ణా పుష్కరాలలో ప్రయాణికులకు ఎటువంటి కష్టాలు ఎదురవకుండా ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ సమగ్ర ప్రణాళికను రూపొందించింది. పుష్కర యాత్రికులు ఎక్కువగా వచ్చే కృష్ణా, గుంటూరు జిల్లాలలో ఈసారి పుష్కర నగర్లు నిర్మించారు. కృష్ణా పుష్కరాలకు వచ్చే యాత్రికులకు మెరుగైన ప్రయాణ వసతులు కల్పించేందుకు ఏపిఎస్ఆర్‌టిసి సిద్ధమైంది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి 2500 బస్సులు నడుపుతున్నారు. రాష్ట్రంలో ఏ జిల్లా నుంచైనా కృష్ణా పుష్కరాలకు విజయవాడ, గుంటూరు, కర్నూలు ప్రాంతాలకు వెళ్ళి వచ్చేందుకు వీలుగా సులువుగా ప్రయాణం చేసేందుకు ప్రయాణీకులకు అందుబాటులో ఉండేలా పెద్ద సంఖ్యలో బస్సులు నడిపేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. రద్దీకి అనుగుణంగా విజయవాడలో 400 బస్సులు, శ్రీశైలంలో 100 బస్సులను సిద్ధంగా (రిజర్వు) ఉంచడానికి ఎపిఎస్ఆర్‌టిసి ఉన్నతాధికారులు విస్తృత ఏర్పాటు చేశారు. విజయవాడలో 24 పుష్కర నగర్లు, గుంటూరు జిల్లాలో 10 పుష్కర నగర్లు ఏర్పాటు చేస్తున్నారు. గుంటూరు నగరం అమరావతి రోడ్డులో లాంఫామ్ దగ్గరలోని 33 ఎకరాల విస్తీర్ణంలో భారీ పుష్కర నగర్ ఏర్పాటు చేశారు. ఈ పుష్కర నగరాల్లో యాత్రికులకు సకల సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ఒకొక్క పుష్కర నగర్‌కు 24 లక్షల నుండి కోటిమంది వరకు వస్తారని అంచనా వేశారు. ఇక్కడే బస్ స్టేషన్, వసతి, టాయిలెట్స్ వగైరా ఏర్పాట్లు చేశారు. పోలీసు శాఖతో సమన్వయం చేసుకుంటూ ఎక్కడికక్కడ శాటిలైట్ స్టేషన్లతో బస్సులు నడుపుతున్నారు. రాష్ట్రం నలుమూలల నుండి వచ్చే ఆర్‌టిసి బస్సులు నేరుగా నగరంలోకి ప్రవేశించకుండా నగరం బయటే బస్ స్టేషన్లు ఏర్పాటు చేశారు. హైదరాబాద్ నుండి వచ్చే బస్సులను మాత్రమే పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్ వరకు అనుమతిస్తారు. విశాఖపట్నం వైపు నుండి వచ్చే బస్సులను ఎన్‌టిఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయంలో నిలిపివేసి అక్కడ నుండి సిటీ సర్వీసుల ద్వారా ప్రయాణీకులను ఘాట్లకు తరలిస్తున్నారు. పుష్కరాల కోసం విశాఖపట్నం, ఇతర ప్రాంతాల నుండి 700 నుంచి 1000 సిటీ బస్సులను రప్పించారు. ముఖ్యమంత్రి సూచనల మేరకు పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్‌లో చక్కటి పుష్కరనగర్‌ను ఏర్పాటు చేశారు. ఆర్‌టిసి సర్వీసులన్నింటిని జిపిఆర్ఎస్‌తో అనుసంధానించదలిచారు. బ్యారేజీ దిగువన ఏకీకృతంగా విస్తరిస్తున్న అతి పెద్ద భారీ ఘాట్‌లో పిఎన్‌బిఎస్ ఎదురుగా ఉన్న పద్మావతి ఘాట్ ఒకటి. ఇందులో కృష్ణా బ్యారేజీ – రైల్ బ్రిడ్జి మధ్య ఒక సరస్సు వంటిదానిని ఏర్పాటు చేశారు. నగరంలో మొత్తం 12 శాటిలైట్ బస్‌స్టేషన్స్ ఏర్పాటు చేశారు. తాత్కాలిక బస్‌స్టేషన్లు, రైల్వేస్టేషన్, పిఎన్‌బిఎస్, శాటిలైట్ రైల్వేస్టేషన్స్, పుష్కర నగర్‌లకు ఒక సర్కిల్‌గా ఆర్‌టిసి బస్సులు తిరుగుతున్నాయి. ప్రతి మూడు నిమిషాలకు ఒక బస్సు కదిలేలా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. పుష్కర నగర్ల నుండి యాత్రికులు నగరంలోకి వెళ్లాలనుకునే ప్రదేశాలకు అనగా దేవాలయాలు, ఘాట్లు, బస్టాండ్, రైల్వేస్టేషన్ తదితర ప్రదేశాలకు చేరుకోవడానికి వీలుగా ఉచితంగా బస్సు సౌకర్యాలను ఏర్పాటు చేశారు. కృష్ణా పుష్కరాల సమయంలో ప్రయాణీకులకు ఎటువంటి కష్టాలు ఎదురవకుండా సమగ్ర ప్రణాళికను రూపొందించడంలో ఆర్‌టిసి ఉన్నతాధికారులు పెద్ద ఎత్తున కసరత్తు నిర్వహించారు. విజయవాడలో జరుగుతున్న పుష్కర ఘాట్లను ప్రత్యక్షంగా పర్యవేక్షించి అవసరమైన బస్సులను నడపడానికి చర్యలు తీసుకున్నారు. పిఎన్‌బిఎస్ వద్ద నుంచి ఇబ్రహీంపట్నం నదీ సంగమం వరకు పుష్కర ఘాట్‌లు ఉన్నాయి. ఆయా ఘాట్ల వరకు బస్సులు తిప్పడానికి ప్రయత్నం చేశారు. ఒక మార్గంలో ట్రాఫిక్ స్తంభించినా మరొక మార్గంలో పంపించేలా ప్రణాళికలు రూపొందించారు. 6 శాటిలైట్ బస్టాండ్‌లు, 136 ప్రైవేట్ పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేశారు. పుష్కరాల్లో 400 బస్సులను స్పేర్‌గా ఉంచారు. అవసరమైన ప్రాంతాల్లో వాటిని వెంటనే నడుపుతున్నారు. 2004లో జరిగిన కృష్ణ పుష్కరాల్లో 950 బస్సులు వినియోగించారు. ప్రస్తుతం 3 రెట్లు ఎక్కువగా బస్సులు తిప్పుతున్నారు. విజయవాడ, గుంటూరు మధ్య నిరంతర సర్వీసులను నడిపేందుఉక ఏర్పాట్లు చేశారు. 500 నుండి 600 సిటీ బస్సులను విజయవాడలో, మరో 200 బస్సులు ఇతర ప్రాంతాలలో అందుబాటులో ఉంచి నిరంతర సర్వీసులను నడుపుతున్నారు.

**కృష్ణా పుష్కర భక్తులకోసం ప్రత్యేక రైళ్ళు :**

కృష్ణా పుష్కరాల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనల ప్రకారం కేంద్రం అంగీకరించింది. ప్రత్యేకంగా 238 రైళ్ళను నడుపుతోంది. కృష్ణా పుష్కరాలకు వచ్చే కోట్లాది ప్రయాణీకుల రద్దీని తట్టుకునేందుకు దక్షిణ మధ్య రైల్వే విస్తృత ఏర్పాట్లు చేసింది. అదనంగా నడపనున్న 238 ప్రత్యేక రైళ్ళలో అత్యధికం ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించారు. అన్ని రైళ్ళు అప్ అండ్ డౌన్‌లో తిరుగుతాయి.







# మానవత్వాన్ని మంటగలుపుతున్న గోరక్షక దళాలు

- కఠిన చర్యలు తీసుకోవాలంటున్న విపక్షాలు
- రాజస్థాన్‌లో వేల ఆవుల మరణాలపై విచారణకు డిమాండ్

కులాలు, మతాలు, మనువాదం ముందుకు తెచ్చిన బీజేపీ, దాని అనుబంధ ఆర్ఎస్ఎస్ సంస్థలు దళితులు, ముస్లింలపై గోరక్షణపేరుతో సాగిస్తున్న దాష్టీకాలపై దేశ వ్యాప్తంగా నిరసన వెల్లువెత్తుతోంది. దీనిపై ప్రధాని తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం చేయాలని ప్రజాసంఘాలు కోరుతున్నాయి. చని పోయిన ఆవుల చర్మాలను తొలగిస్తున్న వారిపై ఉత్తరాది రాష్ట్రాల్లో జరుగుతున్న దాడులు ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌కు


దాడిలో మృతిచెందిన అఖ్‌లాక్


రోధిస్తున్న అఖ్‌లాక్ కుటుంబ సభ్యులు

కూడా పాకాయి. పైరు పచ్చని పొలాలతో, ప్రశాంత జీవనానికి ఆనవాలమైన తూర్పుగోదావరి జిల్లా అమలాపురంలో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. చనిపోయిన ఆవు చర్మం వలుస్తున్న ముగ్గురిపై దాదాపు 100 మంది గోసంరక్షణ సమితి సభ్యులు తీవ్రంగా దాడి జరపడంతో బాధితులను ఆసుపత్రికి తరలించారు. ఉత్తరప్రదేశ్‌లోని దాద్రిలో గోమాంసం ఫ్రిడ్జ్‌లో దాచి ఉంచారన్న ఆరోపణలతో (ఒక ముస్లిం కుంటుంబం) అఖ్‌లాక్ ఇంటిపై మనుష్య మృగాలు దాడిచేసి అతన్ని అంతం చేసిన ఘటన, గోవులను కాస్తున్న ఇద్దరు బాలలు అనుమానాస్పదంగా చెట్టు ఉరికి వేలాడటం, అక్రమరవాణా చేస్తున్నారని ఇద్దరు ముస్లిం డ్రైవర్లను చంపడం, రోజువారీ కార్యక్రమాలుగా మారిపోయాయి. గుజరాత్‌లోని ఉనాలో నలుగురు టీనేజ్ దళిత యువకులు చనిపోయిన గోవు చర్మాన్ని వలిచినందుకు వారిపై బహిరంగంగా దాష్టికానికి పాల్పడ్డటంతో అంతర్జాతీయంగా భారత్ పరువు మంటగలిసింది.

## గ్రామీణులదే గోవు : అఖిలేష్ యాదవ్



గోవుల పేరిట బీజేపీ ప్రజల మధ్య చిచ్చు పెడుతోందని ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్ విమర్శిస్తున్నారు. దేశ అభివృద్ధికి తావులేకుండా కులమతాల పేరుతో బీజేపీ రక్తపాత రాజకీయం చేస్తోందన్నారు. నిజానికి గ్రామీణులకే గోవుపై అధికారం ఉందని మరీ ముఖ్యంగా రైతులదని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం దారుణాలకు ఒడిగట్టిన ఏ నగరవాసికైనా గోవుందా అంటూ ఆయన సూటిగా ప్రశ్నించారు.

మధ్యప్రదేశ్‌లోని మంద్‌సౌర్ జిల్లాలో ఆవు మాంసాన్ని అమ్మకానికి తీసుకెళుతున్నారనే సాకుతో పట్టపగలు వందలాది మంది చూస్తుండగానే రైల్వేస్టేషన్‌లో ఇద్దరు ముస్లిం మహిళలను గోరక్షదళ సభ్యులు చితక బాదారు. కేంద్ర వర్సిటీ ఇఫ్లూలో జలీస్ అనే విద్యార్థి బీఫ్ పెస్టివల్‌లో పాల్గొన్నందుకు రష్యన్ భాషలో అతని ప్రవేశాన్ని యూనివర్సిటీ నిరాకరించింది. 2013లో ముజఫర్ అల్లర్లను ఎగదోయడంతో మోడీ మార్కు రాజకీయాలు గుజరాత్ దాటి బయటికి వచ్చాయి. 2015 జనవరి నుంచి జూన్ వరకు 330 మత ఘర్షణలు జరిగాయని సాక్షాత్తూ హోంమంత్రిత్వ శాఖే నివేదించింది.


గోరక్షక దళాల దాష్టీకాలకు గురైన బాధిత దళితులు

ఈ ఘర్షణల్లో 51 మంది బలవ్వగా, 1092 మంది క్షతగాత్రులుగా మిగిలారు. దేశంలోని మైనార్టీ, దళిత, ఆదీవాసీ, వెనుకబడిన కులాల వాళ్లు ప్రతి జూ భయం భయంగా బ్రతకాల్సి వస్తోంది. తెలంగాణ సభలో ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడుతూ దళిత సోదరులపై అఘాయిత్యాలు జరిపే ముందు తనని చంపండి అని గోరక్షకులను వేడుకోవడం మొసలి కన్నీరు పెట్టడమే అని దేశంలోని ప్రతిపక్షాలు, ప్రజా సంఘాలు నిప్పులు చెరుగుతున్నాయి. తక్షణమే మతోన్మాదులను అదుపులో పెట్టాలని వారిపై కేసులు నమోదు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. వరుస సంఘ టనలతో ఆత్మరక్షణలో పడ్డ ప్రధాని మోడీ నకిలీ గోరక్షక దళాలు పని చేస్తున్నాయనీ వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.

మోడీ వ్యాఖ్యలతో పంజాబ్ గో సంరక్షణ దళ చీఫ్ సతీష్‌కుమార్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.

సతీష్‌కుమార్ దళితులను పశువులకన్నా హీనంగా భావిస్తూ, వారిని బహిరంగంగా, హింసిస్తున్న వీడియో దృష్యాలు సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తుండగా పోలీసులు ఈ కేసు నమోదు చేశారు. అయితే ఇది ఓటు బ్యాంకు రాజకీయమనే అందరూ విమర్శిస్తున్నారు. కాగా ఈ ఘటనతో బీజేపీ అనుబంధ సంఘాలు గుర్రుగా ఉన్నాయి. నిజానికి ఆవులు చంపే కసాయిలను, అక్రమరవాణా దారులను, వధశాలలను నిర్వహించేవారిపై ఈ కేసు నమోదు చేయాలని ఆర్ఎస్ఎస్, సంఘపరివార్ ప్రధానికి సూచి స్తున్నాయి. వారి చేతులో కీలుబొమ్మయిన ప్రధాని దేశ ప్రజలకు ఎంతవరకు న్యాయం చేకూర్చగలరో వేచి చూడాల్సిందే...

## రాజస్థాన్‌లో ఆవుల ఆకలి చావులు



గోవు పవిత్ర జంతువని విధిగా పూజించాలని, బీజేపీ పాలిత రాష్ట్ర పభుత్వాలు గోవధ నిషేధ చట్టాలను అమలు చేస్తున్నాయి. దీనిలో భాగంగా రాజస్థాన్ ప్రభుత్వం అనేక గోశాలలు ఏర్పాటు చేసింది. అయితే ప్రభుత్వ ఆధీనంలోని గో సంరక్షణాలయంలో ఆగస్టు మొదటి వారంలో వేల ఆవులు ఆకలితో అలమటించి, కృశించి మరణించాయి. గో సంరక్షణాల్లో పనిచేసే 266 మంది కాంట్రాక్టు ఉద్యోగులకు రెండు నెలల నుంచి జీతాలు చెల్లించక పోవడంతో వారంతా బంద్‌కు పిలుపిచ్చారు. దీంతో వాటికి ఆహారం, నీరు అందించేవారు లేక పశువుల కొట్టాలు దుర్వాసనతో నిండిపోయి, పీకలోతు పేడలో వేల కొద్దీ ఆవులు మృతి చెందాయి. దీనిపై ఇంతవరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించలేదు. ఆవును పూజించాలని ఆదేశాలు జారీ చేసే ఆచార్యులు, బాబాలు, సన్యాసులు, గోరక్షక దళం ఇంతమంది ఇన్ని రోజులు గోవులను ఎందుకు పట్టించుకోలేదనేది దేశ ప్రజలకు అంతు పట్టని ప్రశ్నగా మిగిలిపోయింది. చనిపోయిన ఆవులు చర్మాన్ని వలిస్తేనే హింసకు తెగించి ప్రజల్ని భయకంపితులను చేసే వీరంతా ఇన్ని వేల ఆవులు నెలల తరబడి గ్రాసం లేకుండా ఆకలితో అలమటిస్తే చూస్తు ఉండటమేనా ? సంఘపరివార్, ఆర్ఎస్ ఎస్ ఎంత దుర్మార్గానికి ఒడికట్టినా వెనకేసుకొచ్చే మంత్రులు, ఇపుడు ముందుకొచ్చి మాట్లాడరే ? ఇదేనా ఒక పవిత్ర గోవు పట్ల వారి కున్న ప్రేమ ? లేదా అణగారిన, బలహీన ,మైనార్టీ, దళిత వర్గాలపై జులుం చేయడానికి ఆవును ఒక సాధనంగా మలుచుకున్నారా? ఆవుని పవిత్రంగా చూడాలి లేదంటే దేశం వదిలి పోవాలని ఆదేశాలు జారీ చేసేవారంతా నోరు తెరచి సమాధానం చెప్పాలి.

> భిన్నత్వంలో ఏకత్వానికి పేరు గాంచిన భారత్‌లో ఏం తినాలి, ఎలా ఉండాలి ? ఏ దేవుడిని కొలవాలి లాంటి విషయాల్లో తామే నిర్ణయాలు తీసుకుంటూ బీజేపీ పాలన దేశాన్ని మరో 1000 ఏళ్లు వెనక్కి నెట్టిందని సామాజిక శాస్త్రవేత్తలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.


అమలాపురం దళిత బాధితులను సందర్శించిన వైసీపీ నేత జగన్

### అమలాపురంలో దళితులపై దాడి

### - ప్రజాసంఘాల ఆగ్రహం

రాష్ట్రానికే అన్నపూర్ణగా పేరొందిన తూర్పుగోదావరి జిల్లా అందునా పచ్చని పైరులతో కనువిందు చేసే కోనసీమకు మతోన్మాదం వైరస్‌లా వ్యాపించింది. ఉప్పల గుప్తం మండలంలోని సూదాపాలెంలో మృతి చెందిన ఆవును తీసుకువెళ్లాలన్న యజమాని కోరిక మేరకు ముగ్గురు దళితులు ఆవును సూదాపాలెం స్మశానానికి తరలించి చర్మాన్ని వలుస్తుండగా, సుమారు 100 మంది దాడిచేసి వారిని చితక బాదారు. అంతే కాకుండా కులం పేరుతో బండబూతులు తిట్టారని స్థానికులు చెబుతున్నారు. ఈ ఘటనపై తీవ్రంగా స్పందించిన మాజీ ఎంపీ జీవీ హర్షకుమార్ రెండురోజుల్లో బాధితులకు న్యాయం చేయకపోతే అమలాపురం గడియారం స్థంభం లో బీఫ్ విందు ఏర్పాటు చేస్తానని హెచ్చరించారు. సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్, వైసీపీ, బీఎస్పీలతో పాటు మానవహక్కుల వేదిక, డీహెచ్‌పీఎస్, పీడీఎస్‌యూ, న్యూడెమాక్రసీ కేవీపీఎస్, ఐద్యాలు ఈ దాడిని తీవ్రంగా ఖండించాయి. రాష్ట్ర ప్రభుత్వం నిందితులపై ఉక్కుపాదం మోపాలని, ఇకపై ఇటువంటి దురు:పకార దురహంకారం ఘటనలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు, మానవతావాదులు కోరుకుంటున్నారు.

- బోస్


కృష్ణా పుష్కరాలు

కృష్ణా పుష్కరాలకు విచ్చేయుచున్న అశేష జన వాహినికి సుస్వాగతం....

చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు

(ప్రభుత్వ రంగ సంస్థ)

ప్రధానకార్యాలయము, రఘుమేన్షన్,4/1బ్రాడీపేట,గుంటూరు

డిపాజిట్లు పై ఆకర్షణీయమైన మా వడ్డీ రేట్లు

| టైమ్ | పబ్లిక్ | వయోవృద్ధులు |
| --- | --- | --- |
| 15 రోజుల నుండి 45 రోజుల వరకు | 6.50% | 7.00% |
| 46రోజుల నుండి 90రోజుల వరకు | 6.75% | 7.25% |
| 91 రోజుల నుండి 179 రోజుల వరకు | 7.00% | 7.50% |
| 180 రోజుల నుండి 12 నెలల వరకు | 7.50% | 8.00% |
| 1 సంవత్సరము నుండి 2 సం॥ వరకు | 8.00% | 8.50% |
| 2. సంవత్సరములు ఆపైన | 7.75% | 8.25% |

- నెలనెల స్థిర మొత్తాలు జమచేసుకునే రికవరింగ్ డిపాజిట్, ఆర్.డి.ప్లస్ డిపాజిట్ పథకములు కలవు.
- ఐ.ఎఫ్.ఎల్.ఐ వారి జీవిత మరియు ప్రమాద భీమపాలసీ కలవు.
- 18 సం॥ నుండి 40 సం॥ వయస్సు గల వారికి అటల్ పెన్షన్ మరియు భీమాఖాతాలు కలవు.
- నగదు బదిలీ, డీ.డీ. మరియు లాకర్ల సౌకర్యములు కలవు. రూపే కార్డ్ ద్వారా ఆన్‌లైన్ ఖరీదులు, బిల్లుచెల్లింపుల సౌకర్యం కలదు
- ప్రతీరోజు బంగారు నగలపై ఋణములు ఇవ్వబడును,ఇన్‌కమ్ టాక్స్ రిటన్స్ కలవారికి మార్టి గేజ్‌లోను ఇవ్వబడును.
- ఇంటి నిర్మాణమునకు, షాపింగ్ కాంప్లెక్స్‌లకు, వ్యాపార, చిన్న సూక్ష్మ పరిశ్రమలకు, ఋణాలు మరియు విద్యార్థులు ఋణములు ఇవ్వబడును.

శాఖ మేనేజర్స్ :
(రాయపూడి) 08645-244266
(ఉండవల్లి )08645-273477
(పెనుమాక)08645-259170

ఫోన్ నెంబర్లు:
(తుళ్ళూరు) 08645 -244969
(అనంతవరం)08645-281101


Printed, Published and Owned by Pattan Hussain Khan, Published at 6-45/1, Rayapudi Post, Thullur Mandal, Guntur District, AP 522237. Printed at Jagathi Publications Ltd., D.No : 5-625, Vadlapudi road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur District, AP. Editor : Pattan Hussain Khan, Cell: 9440662699, Email: info@rajadhanivartalu.com, RNI No. APTEL / 2015 / 66622.